


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

గురువారం | 30 నవంబర్ 2023 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 39

| పేజీలు 10+12 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం బహుళ తదియ మ.2.06, ఆరుద్ర మ.3.32 వర్జ్యం. తె.4.18 నుంచి 6.00 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం ఉ.9.52 నుంచి 10.37 వరకు తిరిగి మ.2.21 నుంచి 3.06

## ఎన్నికల యుద్ధానికి

# సర్వం సిద్ధం

- బరిలో 2290 మంది అభ్యర్థులు ● ఓటింగ్‌లో పాల్గొననున్న 3.26 కోట్ల మంది ఓటర్లు
- ఎన్నికల సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన ప్రధాన అధికారి వికాస్ రాజ్



3 లో


అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ కోసం రంగం సిద్ధమైంది. కౌంట్ డౌన్ ప్రారంభమైన నేపథ్యంలో అధికార యంత్రాంగం దీనికి సంబంధించి సర్వసన్నద్ధమైనది. సజావుగా ఎన్నికలను నిర్వహించేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ దిశా నిర్దేశం చేశారు.



## పేదలకు మోడీ సర్కార్

# గుడ్ న్యూస్

- మరి ఐదేళ్లు పీఎంజీకేఏవై అమలు ● ఈ పథకంపై మోడీ క్యాబినెట్ కీలక నిర్ణయం ● వచ్చే జనవరి 1 నుంచి అమలు
- 81 కోట్ల మంది పేదలకు 5 కిలోల వంతున ఉచిత రేషన్
- డ్వాక్రా మహిళలకు డ్రోన్లు : ఉపాధి కోసం సరికొత్త పథకం
- స్వయం సహాయక సంఘాలకు డ్రోన్లు అందించాలని కేంద్ర నిర్ణయం



*ప్రధాన్ మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై) పథకంపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 81 కోట్ల మంది పేద ప్రజలకు 5 కేజీల చొప్పున ఉచితంగా రేషన్ ఇచ్చే ఈ పథకాన్ని మరి ఐదు సంవత్సరాల పాటు పొడిగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. 2024 జనవరి 1 నుంచి ఇది అమలులోకి వస్తుంది. కాగా, డ్వాక్రా మహిళల కోసం కేంద్రం సరికొత్త పథకాన్ని తీసుకువస్తోంది. స్వయం సహాయక సంఘాలకు కేంద్రం డ్రోన్లు అందించనుంది. స్వయం సహాయక సంఘాలు ఈ డ్రోన్లను రైతులకు అద్దెకు ఇవ్వడం ద్వారా ఉపాధి పొందవచ్చు. 2023 నుంచి 2026 మధ్య కాలంలో 15 వేల డ్రోన్లను డ్వాక్రా మహిళలకు అందజేయాలని కేంద్రం నిర్ణయించింది.*

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



5 లో

- 728 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్ ● 4 శాతం వరకు లాభపడ్డ యాక్సిస్ బ్యాంక్ షేరు విలువ

## సొరంగం నుంచి బయటపడిన కార్మికులతో మాట్లాడిన ప్రధాని మోడీ



2 లో

- ఫోన్ ద్వారా 41 మంది కార్మికుల యోగక్షేమాలు తెలుసుకున్న ప్రధాని
- కార్మికుల ధైర్యం, సహనం అందరికీ స్ఫూర్తి అని ఎక్స్ వేదికగా ప్రశంస


## ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు

# పిటిషన్‌పై విచారణ వాయిదా

- ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు పిటిషన్‌పై విచారణ ఎల్లుండికి వాయిదా ● చంద్రబాబుపై ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు నమోదు చేసిన సీఐడీ ● ముందస్తు బెయిల్ కోరుతూ చంద్రబాబు పిటిషన్ ● తదుపరి విచారణ డిసెంబరు 1కి వాయిదా వేసిన హైకోర్టు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్



2 లో

రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఐఆర్ ఆర్ మాస్టర్ ప్లాన్‌లో అవకతవకలు జరిగాయంటూ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఇప్పటికే చంద్ర బాబు తరవున సీనియర్ న్యాయవాది నాగముత్తు వాదనలు వినిపించారు. తదుపరి విచారణను డిసెంబర్ 1కి ఉన్నత న్యాయస్థానం వాయిదా వేసింది.

# పారిశ్రామిక రంగంపై ప్రత్యేక దృష్టి

- 69 వేల కోట్ల పెట్టుబడులు 86 వేల మందికి ఉద్యోగాలు ● ప్రతి అడుగులోనూ కలెక్టర్లు చేయిపట్టి నడిపించాలి ● ఇండస్ట్రీస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పలు పరిశ్రమలకు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా శంకుస్థాపనలు, భూమిపూజ చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



7 లో

*రూ1,072 కోట్ల విలువైన పరిశ్రమలకు క్యాంప్ కార్యాలయం నుండి వర్చువల్‌గా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ పరిశ్రమల ఏర్పాటుతో 21,079 మందికి ఉపాధి కలగనుంది. ఫుడ్ ప్రాసెసింగ్ విభాగంలో రూ.402 కోట్లతో నెల్లూరు జిల్లాలో ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీ ప్లాంట్, విజయనగరంలో నువ్వుల ప్రాసెసింగ్ యూనిట్లను సీఎం ప్రారంభించారు. కాకినాడ ప్రింటింగ్ క్లస్టర్, కర్నూలులోని ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో సిగాచి ఇండస్ట్రీస్ గ్రీన్‌ఫీల్డ్ ఫార్మాస్యూటికల్స్, ధాన్యం ఆధారిత బయో-ఇథనాల్ తయారీ యూనిట్లను ఆయన ప్రారంభించారు.కలెక్టర్లు చేయిపట్టి నడిపించాలి : ఈ సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోంది. కలెక్టర్లు కూడా ఈ విషయంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి.*

## అంతా ఇంతే!



స్కిల్ కేసు నుండి బయటపడేయమని ప్రార్థించండి సార్

## దళితుల ఊచకోతతో

# రాక్షసానందం

- జగన్‌కు ఆత్మలతో మాట్లాడే శక్తి ఉంది ● చంద్రబాబు, పవన్ కలవకూడదని జగన్ విశ్వప్రయత్నాలు ● మాది అక్రమ కేసులకు భయపడే కుటుంబం కాదు ● రాష్ట్రంలో టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పడటం ఖాయం ● అధికారంలోకి రాగానే 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

రానున్న ఎన్నికల తర్వాత రాష్ట్రంలో టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో ఆయన మాట్లాడారు. మాది అక్రమ కేసులకు భయపడే కుటుంబం కాదు. నా పాదయాత్రను అడ్డుకోవడానికి వైసీపీ నేతలు చాలా ప్రయత్నాలు చేశారు. పిల్ల సైకోలు నన్నేమీ చేయలేరు. ఏ అధికారులైతే జగన్ మాట విన్నారో, వాళ్లంతా ఇప్పుడు ఢిల్లీకి క్యూ కడుతున్నారు. చంద్రబాబు, పవన్ కలవకూడదని జగన్ విశ్వప్రయత్నాలు చేశారు. జైలులో చంద్రబాబును చూసి పవన్ కూడా బాధపడ్డారు. ఉపాధ్యాయులను ఇబ్బంది పెడుతూ మెమోలు ఇస్తున్నారు. మూడు నెలలు ఓపిక పట్టాలని వారిని కోరుతున్నానని లోకేశ్ అన్నారు.



2 లో

## అల్లూరి జిల్లాలో అక్రమ

# బాక్సైట్ మైనింగ్ మాఫియా



7 లో

*అల్లూరి జిల్లా లో అక్రమ బాక్సైట్ మైనింగ్ మాఫియా జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. బుధవారం అల్లూరిజిల్లా పాడేరులో పర్యటించారు. పాడేరులో నిర్మాణంలో ఉన్నా మెడికల్ కాలేజీ, 516 హైవేని పరిశీలించారు. పాడేరు కుమ్మరిపుట్టులో కల్తీమందు తాగి మరణించిన రాజారావు కుటుంబాన్ని పరామర్శించారు. అల్లూరిజిల్లాలో మూడు నియోజక వర్గాల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.*



## సొరంగం నుంచి బయటపడిన కార్మికులతో మాట్లాడిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ/డెహ్రాడూన్ : ఉత్తర కాశీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ విజయవంతం కావడం పట్ల దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఎటువంటి అపాయమూ లేకుండా 41 మంది కార్మికులు బయటకు రావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం అర్ధరాత్రి కార్మికులను ఫోన్‌లో పరామర్శించారు. వారి యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారని అధికారులు వెల్లడించారు. మరొక వైపు సిల్క్యారా సొరంగం నుంచి కార్మికులను రక్షించేందుకు 17 రోజుల పాటు నిర్విరామంగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగించిన సిబ్బందిపై ప్రధాని ప్రశంసల జల్లు కురిపించారు. కార్మికులను బయటకు తీసుకువచ్చేందుకు రెస్క్యూ బృందాలు చేసిన ప్రయత్నాలను ఆయన మెచ్చుకున్నారు. మానవత్వానికి, టీమ్ కృషికి ఈ రెస్క్యూ ఆపరేషన్ అద్భుతమైన ఉదాహరణగా నిలిచిందని మోడీ అభినందించారు. 'ఉత్తర కాశీలో మన సోదరుల రెస్క్యూ ఆపరేషన్ సక్సెస్ అవ్వడం ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురి చేస్తోంది. మీ ధైర్యం, సహనం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని సొరంగంలో చిక్కుకున్న స్నేహితులకు నేను చెప్పాలనుకుంటున్నాను. మీరంతా క్షేమంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను' అని ప్రధాని ట్వీట్ చేశారు. ఇది ఇలా ఉండగా, 41 మంది కార్మికులను కాపాడేందుకు 17 రోజుల పాటు యుద్ధ ప్రాతిపదికన రెస్క్యూ కార్యకలాపాలు కొనసాగించిన సిబ్బందిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. మరీ ముఖ్యంగా ర్యాట్ హోల్ మైనర్స్‌పై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# పేదలకు మోడీ సర్కార్ గుడ్ న్యూస్

● మరి ఐదేళ్లు పీఎంజీకేఏవైపై అమలు ● ఈ పథకంపై మోడీ క్యాబినెట్ కీలక నిర్ణయం ● వచ్చే జనవరి 1 నుంచి అమలు ● 81 కోట్ల మంది పేదలకు 5 కిలోల వంతున ఉచిత రేషన్ ● డ్వాక్రా మహిళలకు డ్రోన్లు : ఉపాధి కోసం సరికొత్త పథకం ● స్వయం సహాయక సంఘాలకు డ్రోన్లు అందించాలని కేంద్ర నిర్ణయం ● ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్ ● రైతులకు డ్రోన్లను అద్దెకివ్వడం ద్వారా డ్వాక్రా మహిళలకు ఆదాయం

న్యూఢిల్లీ : ప్రధాన్ మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై) పథకంపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 81 కోట్ల మంది పేద ప్రజలకు 5 కేజీల చొప్పున ఉచితంగా రేషన్ ఇచ్చే ఈ పథకాన్ని మరి ఐదు సంవత్సరాల పాటు పొడిగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. 2024 జనవరి 1 నుంచి ఇది అమలులోకి వస్తుంది. కాగా, డ్వాక్రా మహిళల కోసం కేంద్రం సరికొత్త పథకాన్ని తీసుకువస్తోంది. స్వయం సహాయక సంఘాలకు కేంద్రం డ్రోన్లు అందించనుంది. స్వయం సహాయక సంఘాలు ఈ డ్రోన్లను రైతులకు అద్దెకు ఇవ్వడం ద్వారా ఉపాధి పొందవచ్చు. 2023 నుంచి 2026 మధ్య కాలంలో 15 వేల డ్రోన్లను డ్వాక్రా మహిళలకు అందజేయాలని కేంద్రం నిర్ణయించింది. కేంద్ర కేబినెట్ కూడా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఇందు కోసం కేంద్రం రూ. 1,261 కోట్లు కేటాయించనున్నది. లబ్ధిదారులకు అత్యధికంగా రూ. 8 లక్షల సాయం అందించనున్నారు. డ్రోన్లు పొందిన స్వయం సహాయక సంఘాల వారికి డ్రోన్ పైలట్ శిక్షణ ఇస్తారు. అంతే కాదు. 10 రోజుల పాటు వ్యవసాయ సంబంధ పనులపై శిక్షణ కూడా ఉంటుంది. తద్వారా రైతులు పురుగు మందుల పిచికారీ, ఎరువుల వాడకం వంటివి డ్రోన్ల ద్వారా చేపట్టే వీలు ఉంటుంది. డ్రోన్ల సాయంతో వ్యవసాయ పనుల వల్ల ఎంతో సమయం ఆదా అవడమే కాకుండా, మానవ వనరుల కొరతను అధిగమించే వీలు ఉంటుంది. ఈ పథకం ద్వారా మహిళలు గణనీయంగా ఆదాయం పొందే వీలు ఉంటుందని కేంద్రం భావిస్తోంది. ఇక పీఎంజీకేఏవై కింద అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) హౌస్‌హోల్డ్స్, ప్రయారిటీ హౌస్‌హోల్డ్స్ (పీహెచ్‌హెచ్) లబ్ధిదారులకు ఏడాది పాటు ఉచితంగా ఆహారధాన్యాలు అందించే ఈ పథకం ఈ ఏడాది జనవరి 1న ప్రారంభించారు. కాగా, పీఎంజీకేఏవై పథకం పొడిగింపుపై ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయాన్ని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ వివరించారు.



పేదరికపు రేఖకు ఎగువకు చేరిన వారి సంఖ్య గత ఐదు సంవత్సరాలలో 13.50 కోట్లకు పెరిగిందని మంత్రి తెలియజేశారు. ఇది మోడీ ప్రభుత్వం సాధించిన ఘనతగా ఆయన పేర్కొన్నారు. కొవిడ్ 19 మహమ్మారి సమయంలో ప్రధాన్ మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన ప్రవేశపెట్టారని, దీనిని 2024 జనవరి 1 నుంచి ఐదు సంవత్సరాల పాటు పొడిగించాలని నిర్ణయించారని మంత్రి తెలిపారు. గత ఏడాది డిసెంబర్‌లో పీఎంజీకేఏవైని జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్‌ఎఫ్‌ఎస్‌ఏ)తో విలీనం చేయాలని కేంద్రం నిర్మయం తీసుకుంది. ఎన్‌ఎఫ్‌సీఏ కింద 75 శాతం గ్రామీణ జనాభా, 50 శాతం పట్టణ జనాభాను ఏఏవై, పీహెచ్‌హెచ్ అనే రెండు కేటగరీలలోకి తెచ్చారు.

# క్లీనింగ్ యంత్రాలను ప్రారంభించిన సీఎం జగన్




గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : క్లీనింగ్ యంత్రాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. క్యాంప్ ఆఫీసు వద్ద జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున, ఎంపీ నందిగం సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మురుగునీరు, చెత్త నిర్మూలన వాహనాలను అందుబాటులోకి తెచ్చింది. స్వచ్ఛత ఉద్యమి యోజన పథకం కింద స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు100 మురుగు శుద్ధి వాహనాలను ఏపీ ప్రభుత్వం అందజేసింది.

నంద్యాల, వైఎస్సార్ జిల్లాల్లో సీఎం పర్యటన : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం నంద్యాల, వైఎస్సార్ జిల్లాల్లో పర్యటించనున్నారు. నంద్యాల జిల్లాలో నిర్మించిన అవుకు రెండో టన్నెల్‌ను సీఎం జగన్ జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం కడప పెద్దదర్గా ప్రధాన ఉరుసు ఉత్సవాల్లో ఆయన పాల్గొంటారు. ఇందుకోసం గురువారం ఉదయం 10 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరి నంద్యాల జిల్లా అవుకు మండలం మెట్టుపల్లికి సీఎం జగన్ చేరుకుంటారు. అక్కడి నుంచి అవుకు రెండో టన్నెల్ వద్దకు చేరుకుని నీటిని విడుదల చేసి ఆ టన్నెల్‌ను జాతికి అంకితం చేస్తారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన అనంతరం పైలాన్‌ను ఆవిష్కరిస్తారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి కడప చేరుకుంటారు. పెద్దదర్గా ప్రధాన ఉరుసు ఉత్సవాల్లో పాల్గొంటారు. సాయంత్రానికి తాడేపల్లికి చేరుకుంటారు.

## చైనా కొత్తరకం న్యూమోనియా కేసులు

న్యూఢిల్లీ : చైనాలో పెరుగుతున్న కొత్తరకం న్యూమోనియా కేసులపై కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో పలు రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. కనీసం ఐదు రాష్ట్రాలు ఆరోగ్య మౌలిక వసతులను సిద్ధం చేసుకుంటున్నాయి. రాజస్థాన్, కర్నాటక, గుజరాత్, ఉత్తరాఖండ్, తమిళనాడులోని రాష్ట్ర ప్రభుత్వాలు శ్వాసకోశ సమస్యలతో వచ్చే రోగుల చికిత్సకు సంసిద్ధంగా ఉండాలని ఆసుపత్రులు, ఆరోగ్య సంరక్షణ సిబ్బందిని కోరాయి. సీజనల్ ఫ్లూ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నాటక ఆరోగ్య శాఖ సూచించింది. సీజనల్ ఫ్లూ లక్షణాలు, ప్రమాద కారకాలను జాబితా చేసిన ప్రభుత్వం చేయవలసినవి, చేయకూడనవి కూడా పేర్కొంది. దగ్గు లేదా తుమ్మినప్పుడు నోరు, ముక్కుకు అడ్డు పెట్టుకోవడం, తరచుగా చేతులు శుభ్రం చేసుకోవడం, ముఖాన్ని తాకకుండా ఉండడం, రద్దీ ప్రదేశాలలో మాస్కులు ఉపయోగించడం వంటివి ఇందులో ఉన్నాయి. ఇక, రాజస్థాన్ ఆరోగ్య మంత్రిత్వశాఖ సైతం సూచనలు చేసింది. 'పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా లేదు కానీ వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.. అంటు వ్యాధుల వ్యాప్తిని నిరోధించాలి. పీడియాట్రిక్ యూనిట్లు, మెడిసిన్ విభాగాల్లో తగిన ఏర్పాట్లు చేయాలి' అని సూచించింది. గుజరాత్ ఆరోగ్య శాఖ మంత్రి రుషికేశ్ పటేల్ మాట్లాడుతూ, కొవిడ్ –19 మహమ్మారి సమయంలో సృష్టించిన ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను చైనా పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యగా బలోపేతం చేస్తున్నామని చెప్పారు. సంసిద్ధతను సమీక్షించాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

## ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు పిటిషన్‌పై విచారణ వాయిదా



వెలగపూడి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఐఆర్ ఆర్ మాస్టర్ ప్లాన్‌లో అవకతవకలు జరిగాయంటూ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఇప్పటికే చంద్రబాబు తరవున సీనియర్ న్యాయవాది నాగముత్తు వాదనలు వినిపించారు. తదుపరి విచారణను డిసెంబర్ 1కి ఉన్నత న్యాయస్థానం వాయిదా వేసింది. మరోవైపు అసైన్డ్ భూముల వ్యవహారంలో టీడీపీ నేత, మాజీ మంత్రి నారాయణ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో నారాయణ దాఖలు చేసిన ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్లపై విచారణను ఉన్నత న్యాయస్థానం వాయిదా వేసింది.

## సజ్జల, సీఎస్‌కు ఏపీ హైకోర్టు నోటీసులు



వెలగవూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై జర్నలిస్ట్ కట్టెపోగు వెంకటయ్య వేసిన వ్యాజ్యంపై హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరవున న్యాయవాదులు ఉమేశ్ చంద్ర, నర్రా శ్రీనివాస్ వాదనలు వినిపించారు. వై ఏపీ నీడ్స్ జగన్‌ను ప్రభుత్వ కార్యక్రమంగా మార్చడంపై న్యాయవాదులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనడం, ప్రభుత్వ సొమ్ము వాడటం తదితర అంశాలను వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొనడంపై ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సూచనలు ఇచ్చారని న్యాయవాదులు తెలిపారు. దీంతో ఈ కేసులో ప్రతివాదులుగా ఉన్న సజ్జల, సీఎస్, పంచాయతీరాజ్, పురపాలక శాఖ అధికారులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం 4 వారాలకు వాయిదా వేసింది. 'వై ఏపీ నీడ్స్ జగన్' అనే కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలయింది. రాజకీయపరమైన ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా మార్చారంటూ మంగళగిరికి చెందిన జర్నలిస్టు కట్టెపోగు వెంకయ్య అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన తరవున న్యాయవాదులు నర్రా శ్రీనివాస్, ఉమేశ్ చంద్ర పిటిషన్ వేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొనకుండా నియంత్రించాలని పిటిషన్ లో కోరారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సూచలన మేరకు ప్రభుత్వ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆరోపించారు. సజ్జలతో పాటు చీఫ్ సెక్రటరీ, సాధారణ పరిపాలన శాఖ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్, పురపాలకశాఖ, గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీరు శాఖల ముఖ్య కార్యదర్శులను ప్రతివాదులుగా చేర్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీతో కలిసి ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు పని చేయాలని మీడియా సమావేశంలో సజ్జల బహిరంగంగా చెప్పారని పిటిషన్ లో పేర్కొన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టారని, అధికార పార్టీకి ఓటు వేసేలా ప్రజలను ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ ను కీర్తించడానికి కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. ఈ పిటిషన్ ను ఈరోజు హైకోర్టు విచారించింది. సజ్జల, చీఫ్ సెక్రటరీ, సాధారణ పరిపాలన శాఖ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్, పురపాలకశాఖ, గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీరు శాఖల ముఖ్య కార్యదర్శులకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# దళితులను ఊచకోత కోస్తూ రాక్షసానందం

● జగన్‌కు ఆత్మలతో మాట్లాడే శక్తి ఉంది ● చంద్రబాబు, పవన్ కలవకూడదని జగన్ విశ్వప్రయత్నాలు ● మాది అక్రమ కేసులకు భయపడే కుటుంబం కాదు ● రాష్ట్రంలో టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పడటం ఖాయం ● అధికారంలోకి రాగానే 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేశ్

ముమ్మిడివరం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : రానున్న ఎన్నికల తర్వాత రాష్ట్రంలో టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో ఆయన మాట్లాడారు. మాది అక్రమ కేసులకు భయపడే కుటుంబం కాదు. నా పాదయాత్రను అడ్డుకోవడానికి వైసీపీ నేతలు చాలా ప్రయత్నాలు చేశారు. పిల్ల సైకోలు నన్నేమీ చేయలేరు. ఏ అధికారులైతే జగన్ మాట విన్నారో, వాళ్లంతా ఇప్పుడు ఢిల్లీకి క్యూ కడుతున్నారు. చంద్రబాబు, పవన్ కలవకూడదని జగన్ విశ్వప్రయత్నాలు చేశారు. జైలులో చంద్రబాబును చూసి పవన్ కూడా బాధపడ్డారు. ఉపాధ్యాయులను ఇబ్బంది పెడుతూ మెమోలు ఇస్తున్నారు. మూడు నెలలు ఓపిక పట్టాలని వారిని కోరుతున్నానని లోకేశ్ అన్నారు.

జగన్‌కు ఆత్మలతో మాట్లాడే శక్తి ఉంది : జగన్‌కు ఆత్మలతో మాట్లాడే శక్తి ఉందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో లోకేష్ మాట్లాడుతూ బాంబులకే భయపడని వాళ్లం కోర్టులు, కేసులకు భయపడతామా అని ప్రశ్నించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేతులు కలవకుండా కొన్ని శక్తులు విశ్వప్రయత్నం చేశాయన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని స్పష్టం చేశారు. మూడు నెలలు ఓపికగా ఉండండి. మన ప్రభుత్వం రాబోతుందని స్పష్టం చేశారు. విషపూరితమైన మందును ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమ్ముతూ డబ్బులు దోచుకుంటున్నాడని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ మందును అమ్ముతున్న పాపం జగన్‌రెడ్డిని ఊరికే వదిలిపెట్టదని హెచ్చరించారు.

అధికారంలోకి రాగానే 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు : ఏపీలో నిశబ్ద యుద్ధం జరగబోతుందని చెప్పారు. చరిత్రలోనే 100 సంక్షేమ పథకాలను కట్ చేసిన ఏకైక వ్యక్తి జగన్డ్డి అని దెప్పిపొడిశారు. ఛార్జీలను అడ్డగోలుగా పెంచుతూ ఏపీలో జగన్‌రెడ్డి బాదుడే బాదుడుతో ముందుకెళ్తున్నారని అన్నారు. మాట ఇచ్చి మడమ తప్పిన వ్యక్తి ఈ సైకో జగన్ అని చెప్పారు. అధికారంలోకి రాగానే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తామని ప్రకటించారు. దళితులకు రావాల్సిన 27 సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని ధ్వజమెత్తారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన మొదటి 100రోజుల్లో 27 దళిత సంక్షేమ పథకాలను మళ్లీ తీసుకువస్తామని వెల్లడించారు. జీపీఎస్ విధానాన్ని తీసుకువచ్చి ఉద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి రాగానే 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు వేస్తామని నారా లోకేశ్ స్పష్టం చేశారు.

దళితులను ఊచకోత కోస్తూ రాక్షసానందం : నా ఎస్సీలు, నా బీసీలు అంటూ కపట ప్రేమను ఒలకబోస్తున్న జగన్ ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించే దళితులను ఊచకోత కోస్తూ రాక్షసానందం పొందుతున్నాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ముమ్మడివరం నియోజకవర్గం పల్లెపాలెం సెంటర్‌లో యువ నేత లోకేష్‌ను ఎస్సీ సామాజిక వర్గీయులు కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేయడమేగాక రూ.28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి తీరని అన్యాయం చేసిందన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ సర్కారు రద్దు చేసిన 27న ఎస్సీ సంక్షేమ పథకాలను వునరుద్ధరిస్తామన్నారు. దళితులను వేధించిన వైసీపీ నేతలు, పోలీసులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని నారా లోకేష్ పేర్కొన్నారు.

యువనేత లోకేష్ ను కలిసిన దళితులు : ముమ్మడివరం నియోజకవర్గం పల్లెపాలెం సెంటర్ లో ఎస్సీ సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసి, దళితుల సాధికారితను దెబ్బతీసింది. నాలుగున్నరేళ్లలో 6వేలమంది దళితులపై అక్రమకేసులు పెట్టి, 21మందిని హత్యచేసిన జగన్ ప్రభుత్వంపై జ్యుడీషియల్ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ నా ఎస్సీలు, నా బిసిలు అంటూ కపటప్రేమను ఒలకబోస్తున్న జగన్ ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించే దళితులను ఊచకోత కోస్తూ రాక్షసానందం పొందుతున్నాడు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేయడమేగాక రూ.28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి తీరని అన్యాయం చేసిందన్నారు. దళితులను వేధించిన వైసిపినేతలు, పోలీసులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

లోకేష్ ను కలిసిన మాదిగ సామాజికవర్గ ప్రతినిధులు : ముమ్మిడివరం నియోజకవర్గం అన్నంపల్లి సెంటర్ లో కోనసీమ జిల్లా మాదిగ సామాజికవర్గ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆరోగ్యశ్రీ ద్వారా న్యాయం జరగడం లేదని, సొంత డబ్బులతో వైద్యం చేయించుకోవాల్సివస్తోందన్నారు. గుండె సంబంధిత వ్యాధులు వస్తే ఇళ్లు, ఆస్తులు అమ్మి వైద్యం చేయించుకుంటున్నామని, కొబ్బరి దింపు, వలువు కార్మికులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని, పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించి భవిష్యత్తు కాపాడాలని కోరారు. జగన్ ప్రభుత్వం తొలగించిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలు వునరుద్ధరించాలని, అమలాపురంలో చెప్పులు కుట్టుకునే వారికి కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నారా లోకేష్ స్పందిస్తూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అత్యధికంగా నష్టపోయింది దళితులేనని, చర్మకారులకు షరతులు లేకుండా పెన్షన్లు ఇచ్చి ఆదుకున్నామన్నారు.





అంతా ఇంతే!




నువ్వే నా దేవుడివి...

# యుద్ధానికి సర్వం సిద్ధం

● పోలింగ్ కు కౌంట్ డౌన్ ● బరిలో 2290 మంది అభ్యర్థులు ● ఓటింగ్ లో పాల్గొననున్న 3.26 కోట్ల మంది ఓటర్లు ● ఎన్నికల సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన ప్రధాన అధికారి వికాస్ రాజ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ కోసం రంగం సిద్ధమైంది. కౌంట్ డౌన్ ప్రారంభమైన నేపథ్యంలో అధికార యంత్రాంగం దీనికి సంబంధించి సర్వసన్నద్ధమైనది. సజావుగా ఎన్నికలను నిర్వహించేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ దిశా నిర్దేశం చేశారు. అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్న ఎన్నికలను హోరాహోరీగా రాజకీయ పార్టీలు పరిగణించాయి. దీంతో ప్రచారం పోటెత్తింది. ఇప్పటికే

తెలంగాణలో ప్రచార మైకులన్నీ మూగబోయాయి. మరి కొన్ని గంటల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభం కానుంది. దీని కోసం అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయగా, నిర్ణీత సమయంలో పోలింగ్ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సారి అసెంబ్లీ బరిలో 2,290 మంది నిలబడ్డారు. 3.26 కోట్ల మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమరానికి మరి కొన్ని గంటలే మిగిలి ఉన్నాయి. దాదావు నెలన్నర రోజులుగా కొనసాగిన ప్రచార హోరు మంగళవారంతో ముగిసిపోయింది. అదే రోజు నుంచి మైకులన్నీ మూగబోయాయి. పోలింగ్ కు ఇంకా కొన్ని గంటలే మిగిలి ఉండటంతో అభ్యర్థులతో టెన్షన్ మొదలైంది.

తెలంగాణ శాసనసభకు 119 మంది సభ్యులను ఎన్నుకునేందుకు జరిగే పోలింగ్ కోసం రంగం సిద్ధమైంది. దీని కోసం ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. దాదావు అన్ని నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రారంభం కానుంది. ఈ పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది.

106 నియోజకవర్గాల్లో ఇదే సమయంలో ఓటింగ్ కొనసాగనుండగా, 13 వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. తెలంగాణ వ్యాప్తంగా 3.26 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరంతా కలిసి 2,290 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని రేవు తేల్చనున్నారు. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

కాగా ఈ ఎన్నికల విధుల్లో 2.5 లక్షల మంది సిబ్బంది పాల్గొననున్నారు. ఈసారి తొలిసారిగా తెలంగాణలో దివ్యాంగులు, 80 ఏళ్లు పైబడిన ఓటర్లకు హోమ్ ఓటింగ్ సదుపాయం కల్పించారు. ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా నవంబర్ 30న ఐటీ సంస్థలతో సహా అన్ని ప్రైవేటు సంస్థలకు సెలవు ప్రకటించాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 9న ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన తర్వాత రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి నవంబర్ 28వ తేదీ వరకు రాష్ట్రంలో సుమారు రూ.737 కోట్ల విలువైన నగదు, బంగారం, మద్యం, ఉచితాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఇదిలా ఉండగా ఈ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ 119 స్థానాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దింపింది. అయితే తెలంగాణలో ఈ సారి బీజేపీ–జనసేన కలిసి పోటీ చేస్తున్నాయి. ఈ రెండు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ఒప్పందం ప్రకారం బీజేపీ 111, జనసేన 8 స్థానాల్లో పోటీ చేస్తోంది. కాంగ్రెస్ 118 స్థానాల్లో పోటీ చేస్తుండగా,మిత్రపక్షమైన సీపీఐకి ఒక స్థానాన్ని కేటాయించింది. అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం నగరంలోని తొమ్మిది స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇదిలా ఉండగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ ఎన్నికల యంత్రాంగం కు నిర్దిష్టమైన ఆదేశాల్లో జారీ చేశారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాల్సిందిగా హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పటికీ వెంటనే కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని కూడా ఆయన కోరారు. ఎక్కడ కూడా అలసత్వం పనికిరాదని హెచ్చరించారు.

### ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు సెలవు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు గాను ఎన్నికల సంఘం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు సెలవు ప్రకటించింది. అయితే కొన్ని కంపెనీలు మాత్రం సెలవు ఇవ్వని విషయం ఈసీ దృష్టికి వచ్చింది. ఈసీ ఆదేశాలను ఉల్లంఘించి సెలవు ఇవ్వని సంస్థలు, కంపెనీలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ హెచ్చరించారు. గతంలో జరిగిన ఎన్నికల్లో అంటే 2018 అసెంబ్లీ ఎన్నికలు సమయంలో కొన్ని సంస్థలు సెలవు ఇవ్వలేదని ఫిర్యాదులు వచ్చాయని ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్ తెలిపారు. ఈ నేపథ్యంలో పోలింగ్ రోజు అన్ని కంపెనీలు సెలవు ప్రకటించిందో లేదో పరిశీలించాలని కార్మిక శాఖకు ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు. ఓటింగ్ రోజు సెలవు ఇవ్వని కంపెనీలకు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ నేపథ్యంలో ఇప్పటికే బుధ, గురువారాల్లో విద్యాసంస్థలకు సెలువులు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే తెలంగాణ ఉద్యోగులు, కార్మికులందరికీ నవంబర్ 30వ తేదీని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించింది. ఈ ఎన్నికల కౌంటింగ్ డిసెంబర్ 3వ తేదీన జరగనుంది. అదే రోజున ఫలితాలు వెల్లడికానున్నాయి.

### మాక్ పోల్

మాక్ పోల్ కోసం గురువారం ఉదయం 5.30 కల్లా పోలింగ్ ఏజెంట్లు రావాలని,ఈవీఎంలను పోలింగ్ ఏజెంట్లు ముట్టుకోకూడదని ఆయన పేర్కొన్నారు. తొలిసారి హోం ఓటింగ్ చేశామని, 27 వేల 178 మంది హోం ఓటింగ్ వినియోగించుకున్నారని వికాస్ రాజ్ తెలిపారు. ఎన్నికల విధుల్లో వున్న వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని, 27,097 పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని ఆయన పేర్కొన్నారు. ఈసారి ఎన్నికల బరిలో 221 మంది మహిళలు, ఒక ట్రాన్స్జెండర్ వున్నారని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో 3 కోట్ల 26 లక్షల మంది ఓటర్లు వున్నారని.. వారిలో కోటి 63 లక్షల 1,705 మంది మహిళా ఓటర్లు, కోటి 62 లక్షల 92 వేల 418 మంది పురుష ఓటర్లు వున్నారని వికాస్ రాజ్ తెలిపారు. అలాగే 2,676 మంది ట్రాన్స్జెండర్లు వున్నారని.. 35,655 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. 12 వేల పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించామని.. 9 లక్షల 99 వేల 667 మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారని వికాస్ రాజ్ చెప్పారు. ఏ రాజకీయ పార్టీ ఎలాంటి సమావేశం నిర్వహించకూడదని ఆయన ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లకు మొబైల్ అనుమతి లేదని తెలిపారు. టీవీలు, రేడియోలు, కేబుల్ నెట్వర్క్లో ప్రచారం నిషిద్ధమని.. పోలింగ్ ముగిసిన అరగంట వరకు ఎగ్జిట్ పోల్స్ను నిషేధమన్నారు.



# వసంత మండపంలో గోపూజ



తిరుమల మేజర్ న్యూస్ కార్తీక మాసంలో టీటీడీ తలపెట్టిన విష్ణుపూజల్లో భాగంగా బుధవారం తిరుమల వసంత మండపంలో గోపూజ శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయం 8.30 నుండి 10 గంటల వరకు జరిగిన ఈ పూజా కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేసింది.ముందుగా రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారిని వసంత మండపంలో కొలువుతీర్చారు. ఈ సందర్భంగా వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు మాట్లాడుతూ సనాతన ధర్మంలో గోవుకు ఎంతో ప్రాధాన్యత ఉందని, గోపూజ ముక్కోటి దేవతల పూజాఫలంతో సమానమని అన్నారు. ముందుగా కార్తీక విష్ణుపూజా సంకల్పం చేసి ప్రార్థనా సూక్తం, విష్ణుపూజా మంత్ర పఠనం చేశారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్లకు తిరువారాధన చేశారు. అనంతరం ఆవు, దూడకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం, హారతి సమర్పించారు. గోప్రదక్షిణ చేశారు. అనంతరం క్షమా ప్రార్థన, మంగళంతో ఈ పూజ ముగిసింది. ఈ కార్యక్రమంలో ధర్మగిరి వేద పాఠశాల వేదపండితులు పాల్గొన్నారు.

# పోలీసుల డేగ కన్ను

## కార్లల్లో భారీగా నగదు పట్టివేత
## పోలింగ్ సమీపిస్తున్న సమయంలో సోదాలు ఉధృతం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గడువు సమీపించింది. మరికొన్ని గంటలు మాత్రమే మిగిలివుంది. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ఆరంభం కానుంది. సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. గడువు దాటిన తరువాత కూడా క్యూ లైన్లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం ఉంటుంది.పోలింగ్ను సజావుగా కొనసాగించడానికి కేంద్ర ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లనూ పూర్తి చేసింది. ఒకే విడతలో ఈ ప్రక్రియ పూర్తవుతుంది. డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్. తెలంగాణతో పాటు మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, రాజస్థాన్, మిజోరంలల్లో అదే రోజు ఓట్లను లెక్కిస్తారు. ఓటర్లు అధికారాన్ని ఎవరికి కట్టబెట్టారనేది తేలిది అప్పుడే. ఈ పరిస్థితులు ఇలా ఉండగానే పోలింగ్ సమీపించిన ప్రస్తుత పరిస్థితుల్లో భారీగా నగదు వెలుగు చూస్తోంది. ఎన్నికల ప్రచార సమయంలో కోట్ల రూపాయల మేర నగదు, మద్యం బాటిళ్లను ఎన్నికల సిబ్బంది, టాస్కోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి బ్రేకులు పడట్లేదు. ప్రచారం ముగిసిన తరువాత కూడా పెద్ద ఎత్తున నగదు లభిస్తోంది.తాజాగా హైదరాబాద్ శివార్లల్లో 1.68 లక్షల రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం తెల్లవారు జామున ఖాజాగూడ వద్ద మాదాపూర్, రాయదుర్గం స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తోండగా,అక్రమంగా తరలిస్తోన్న ఈ నగదు వెలుగులోకి వచ్చింది.ఈ మొత్తాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏపీ 11 ఏపీ 2098 రిజిస్ట్రేషన్ గల కారుతో పాటు మరో వాహనాన్ని సీజ్ చేశారు. అందులో ప్రయాణిస్తోన్న వారిపై కేసు నమోదు చేశారు. ఈ నగదుకు సంబంధించిన ఎలాంటి రసీదు కూడా వారి వద్ద లేదని పోలీసులు నిర్ధారించారు.

# బార్లు మద్యం దుకాణాలు బంద్

## ఉత్తర్వులు జారీ చేసిన ఆబ్కారి శాఖ
## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ గురువారం జరగనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిబంధనల ప్రకారం 48 గంటల పాటు మద్యం అమ్మకాలను నిషేధించారు. హైదరాబాదులోని కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న మద్యం షాపులు, కల్లు దుకాణాలు, బార్లను ఆబ్కారీ శాఖ అధికారులు మంగళవారం నాడు మూసేయించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కూడా ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాలను మూసి వేయించారు. నిబంధనలను కచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఈ 48 గంటల పాటు ఈ దుకాణాలన్నీ మూసే ఉంటాయని తెలిపారు. వీటిని అతిక్రమించి ఎవరైనా మద్యం విక్రయిస్తే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# గులాబీ గుబాళించేనా!

● కేసీఆర్ లో సడలని ధీమా ● హ్యాట్రిక్ విజయం పై సంపూర్ణ విశ్వాసం ● అసంతృప్తి పాక్షికమే ● అయినా ఆ ఓటర్లు సైతం కారు గుర్తుకే ఓటు ● ముఖ్యమంత్రి కోటరీ అంతర్గత విశ్లేషణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: హోరాహోరీగా ప్రచారం జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విజయం పై రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంపూర్ణ ధీమాతో ఉన్నారు. గమనించిన అనంతరం ఆయనలో ధీమా పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కొంత మేరకు అసంతృప్తి ఉన్నప్పటికీ, ప్రచారంలో పాజిటివ్ దృక్పథం కల్పించడంలో విజయం సాధించామని అంచనాకు కేసిఆర్ వచ్చారు. అసలే రాష్ట్ర ప్రభుత్వంపై అసంతృప్తి ఉందని ప్రచారం జరుగుతున్న పరిస్థితుల్లో, ప్రతిపక్ష పార్టీలు అయిన కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు కూడా కేసీఆర్ సర్కార్ పై ముప్పేట దాడికి దిగాయి. ప్రచారంలో భాగంగా పదునైన అస్త్రాలతో ఆ పార్టీలు పాలక పక్షాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. ఫలితంగా కెసిఆర్ పై ఒత్తిడి పెరిగింది. ఒత్తిడిని అధిగమించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు జరిపారు. ప్రజా ఆశీర్వాద సభల పేరుతో రోజుకు మూడు నుంచి నాలుగు మీటింగ్ లలో పాల్గొన్నారు. తన సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఇంతటి ఒత్తిడి మున్నెన్నడూ ఎదుర్కోలేదని ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తన సన్నిహితుల వద్ద వ్యక్తం చేయడం గమనార్హం. ఏది ఏమైనప్పటికీ మూడవసారి ప్రభుత్వం అధికారంలోకి రానున్నామని, హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం అనే ధీమా ఆయనలో కనిపిస్తోంది. ఎన్నికల ప్రచారం మధ్యలో ఉన్నప్పుడు కెసిఆర్ లో ఒకింత ఆందోళన కొట్టొచ్చినట్టు కనిపించింది. అయితే ప్రచారం మోసే తేదీ అయిన నవంబర్ 28 నాటికి నూతన ఉత్సాహంతో ఉన్నారు. సామాజిక, రాజకీయ ,ఆర్థిక ,వివిధ ప్రభుత్వ పథకాల సమీకరణలను బేరీజు వేసుకున్న అనంతరం ఆయన తేరుకున్నట్టుగా కనిపించింది. ముఖ్యమంత్రికి బాసటగా ఎన్నికల ప్రచారంలో మంత్రులు తన్నీరు హరీష్ రావు, కల్వకుంట్ల తారక రామారావు మరియు కల్వకుంట్ల కవితలు నిలిచారు. ప్రచారం ముగిసిన వెంటనే వారిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ పోరాటం వీరోచితమైనదని, చారిత్రాత్మకమైనదని, తెగించి పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, మళ్లీ ఇతర పార్టీల చేతుల్లోకి వెళ్లకుండా మళ్లీ కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. ఆ క్రమంలోనే ఎన్నికల యుద్ధం జరిగింది. వాస్తవానికి

తెలంగాణ రాష్ట్రంలో 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో జరిగిన చర్చ తెలంగాణ అభివృద్ధి వాదులను ఒకింత ఆందోళనకు గురి చేసింది. ప్రజల్లో టీఆర్ఎస్ పట్ల కాస్త వ్యతిరేకత ఉన్నట్లు కనిపిస్తోంది ఈసారి కష్టమే అనే మాట అప్పట్లో వినిపించింది. ఇలాటి మాటలు మీడియాలో, బయటా చక్కర్లు కొట్టాయి. ప్రజల్లో వచ్చిన అసంతృప్తే దీనికి కారణమని ఎవరికి వారే తీర్పులిచ్చారు. ఇవన్నీ చూసిన అభివృద్ధివాదుల అప్పటి ఆందోళన వాస్తవమైందే,కానీ ఓట్లు వేసేటప్పుడు గుర్తుంచుకుని మరీ కారుపై వేసి 88 సీట్లల్లో గెలిపించి మరోసారి ప్రగతి పాలనకు ప్రజలు పట్టం కట్టారు. నాటి తెలంగాణ రాష్ట్రసమితి నేటి భారతీయ రాష్ట్రసమితి సరికొత్త అభివృద్ధి నమునాను ప్రజల ముందుకు తీసుకొచ్చింది.తొలి విడత కేసీఆర్ పాలనా కాలంలో ఎవ్వరికీ పెద్దగా అర్థం కాలేదు. కానీ తమ జీవితాల్లో మంచి మార్పే జరుగుతున్నట్టుందనే అనుభ వం వారికి వచ్చింది. ఎవరు తమకు మేలు చేస్తారు, ఎవరు మాటలు చెప్తారనే విషయాలను చాలా స్పష్టంగా తెలంగాణ సమాజం గుర్తించిందనే అంచనాకు కేసీఆర్ వచ్చారు.తాజాగా ప్రజలు బీఆర్ఎస్ పాలన పట్ల అసంతృప్తితో ఉన్నారనే చర్చ జరుగుతున్నది. మునుపటి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటెందుకు వేశారు? వారు గుర్తించిన అంశాలేమిటి? మరి ఇప్పుడు అసంతృప్తి విషయం ఎందు కు వచ్చింది? ఇలాంటి సందేహాలకు సమాధానాలు చాలా



సులభంగానే దొరుకుతాయనీ బి. ఆర్. ఎస్ అగ్ర నాయకత్వం చెబుతున్నది.తెలంగాణ ప్రజ ల ఆలోచనను లోతును అర్థం చేసుకోవాలంటే ముందుగా కేసీఆర్ ఆలోచనను ప్రజలు అర్థం చేసుకున్న తీరు తెలియాలని మంత్రి హరీష్ రావు చెప్పారు. ఇది తెలిస్తే అసంతృప్తి వెనుకున్న కారణాలు తెలుస్తాయన్నారు. ఇంతకు ముందెప్పుడూ తెలంగాణ ప్రజల సర్వతోముఖాభివృద్ధి గురించి ఆలోచించిన నాయకులు లేరనేది ముఖ్యమంత్రి కేసీఆర్ వాదనగా ఉంది.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా సకల జనుల సర్వే నిర్వహించా రు. ఉద్యమ సమయంలో తాను అధ్యయనం చేసిన సమస్యలకు పరిష్కారాలను ప్రజల ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేశారు. ప్రజల వాస్తవ జీవన స్థితిగతులను తెలుసుకున్నారు. అందుకు అనుగుణమైన ఆర్థిక నమూనాను తయారు చేశారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగుచేసి గ్రామ ఆర్థిక వ్యవస్థకు జీవం పోశారు. ఆ తర్వాత రైతుబంధు పథకం తీసుకొచ్చారు. సాగునీటి రంగంలో సమూల మార్పులకు నాంది పలికారు. ఐదేండ్ల కాలంలో కొన్ని ఫలితాలు సాధించారు. ఆ తర్వాత ఇంక చేయడానికి ఏముంది? కొత్తగా ఏముంటుంది? ఇలా కొందరు ప్రచారాలు ప్రారంభించడాన్ని ముఖ్యమంత్రి కొట్టి పారేశారు.అసలు విషయం ఇక్కడే ఉంది అనడం అతిశయోక్తి కాదు. డబుల్ బెడ్రూం ఇండ్లు ఇప్పటికే లక్షలాది మందికి వచ్చాయి. కేసీఆర్ పేదలందరికీ ఇండ్లు కట్టిస్తామని చెప్పారు. అందుకున్నవారు ఆనందంగా ఉంటే ,అందుకోనివారు అసంతృప్తితో ఉన్నారని కేసీఆర్ విశ్లేషణగా ఉంది. అయితే ఒకేసారి అందరికీ ఇవ్వడం సాధ్యం కాదు కనుక, మరోసారి కేసీఆర్ సీఎం అయితే తమకూ వస్తుందనే ఆశ మాత్రం వారిలో సజీవంగా ఉన్నది. ఆ ఆశనే అలిగిన కొందరు ప్రజల చేత కారు గుర్తు పై ఓటేసేలా చేస్తుందనడంలో సందేహం లేదని ముఖ్యమంత్రి అంచనాకు వచ్చారు. ఈ విషయాన్ని ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల గోపాలరావు తాజాగా జరిపిన ఒక సమీక్షలో వెల్లడించారు.కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక పథకాలు ప్రజాకర్షక పథకాలని, అవి నేడు సత్ఫలితాలిస్తున్నాయని, కాకపోతే అర్హులైన లబ్ధిదారులందరికీ ఒకేమారు అందకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తుతుందని ఆయన పేర్కొన్నారు. ఆ పథకాలు కొనసాగి అందరి దరి చేరాలంటే తిరిగి మరొక్కమారు కేసీఆర్ సర్కార్ రావాల్సిందేనని మెజారిటీ ప్రజలు అభిప్రాయపడుతున్నారని ఆయన చెప్పారు.ఆచరణ సాధ్యం కాని ప్రతిపక్షాల , ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 హామీలను ప్రస్తుతం తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, తొమ్మిదిన్నరేండ్ల అభివృద్ధిని కండ్లరా చూసిన ఇక్కడి ప్రజానికం దూద్ కా దూద్, పానీ కా పానీ తెలుసుకోలేని స్థితిలో లేరనేది వాస్తవం అని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. దళితబంధు, బీసీబంధులాంటి పథకాల విషయంలోనూ ఇదే తంతు జరిగింది.వచ్చినవారు కారు గుర్తుకు ఓటెసేందుకు సిద్ధమయ్యారు. ఇక రానివారు తమకు తప్పక వస్తుందనే ఆశతో ఉన్నారు. ఒక వేళ మరెవరైనా తప్పిదారి అధికారంలోకి వస్తే మొత్తానికే మోసం వస్తుందనే అభిప్రాయంతో కూడా తెలంగాణ ప్రజలు ఉన్నారనే విషయం చర్చకు భారత రాష్ట్ర సమితి పార్టీ అగ్రనేతల మధ్య చర్చకు రావడం గమనార్హం. ఇదే వరుస అన్ని పథకాల విషయంలోనూ కనిపిస్తున్నది. వీటికి తోడు మరికొన్ని అంశాలు కూడా ప్రజలను కారు గుర్తు వైపుకు కదిలేలా చేస్తున్నాయనని ముఖ్యమంత్రి అభిప్రాయపడుతున్నారు.తెలంగాణ ప్రజలు మాత్రం తమ జీవితాల్లో వచ్చిన మార్పును ఇప్పుడు అనుభవ పూర్వకంగా చూస్తున్నారని ,వాస్తవిక అనుభవానికి, చిన్నపాటి మానసిక సంఘర్షన ను సమాజవు ఆలోచనగా చూపిస్తూ వ్యతిరేకత అనే విషయాన్ని కొంతమంది తెరపైకి తీసుకొచ్చారని, అందువల్లనే ఇలాంటి వాదనను తాము ఎన్నికల ప్రచారంలో తిప్పి కొట్టగలిగామని కేసీఆర్ అంటున్నారు.ఈ మధ్య తెలంగాణలో ప్రముఖ కవి ఒకరు ఒక సందర్భంలో చెప్పిన విషయాన్ని సీఎం ఉదహరిస్తున్నారు. తాము సాహిత్యాన్ని సృష్టించేందుకు వస్తువుల కొరత ఏర్పడిందని. అంటే గతంలో తెలంగాణలో కరువు మీద, వలసల మీద. ప్రభుత్వ నిర్బంధాల మీద, తెలంగాణ యాస, గోస మీద ఒకటేమిటి జీవితవు సంఘర్షణలన్నింటినీ కథలు, కవిత్వం, పాటలుగా మలిచేవారు. ఇప్పుడు జీవితాల్లో కొత్త మార్పులు వచ్చాయి. విధ్వంసం స్థానంలో అభివృద్ధి వచ్చి చేరుతున్నది బిఆర్ఎస్ పార్టీ మేధో మదనంలో సూత్రీకరించింది. అసంతృప్తి ప్రభావం ప్రబలంగా ఉంటే ఇప్పటికే సాహిత్యరూపంలో ప్రభుత్వ వ్యతిరేకత వ్యక్తమయ్యేదని ,వందలాది మంది కవులు, రచయితలు తమ కలాలకు ఎప్పుడో పని చెప్పేవారని, అలాంటి స్పందనలు లేవంటే ప్రభుత్వం పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని, కారు గుర్తుపై ఓట్లు గుద్దుతారనే విషయం నిజం కాబోతున్నదని ముఖ్యమంత్రి సంపూర్ణమైన విశ్వాసంతో ఉన్నారు. ఇప్పుడు తెలంగాణ మారుతున్నదిని,మార్పునకు ప్రజలు స్వాగతం పలుకుతున్నారని, అందుకే ప్రజలు కేసీఆర్ వెన్నంటి ఉన్నారని శాసనమండలి సభ్యురాలు అయిన కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. మరో విషయం ఏమిటంటే, ఈ మధ్య మంత్రి కేటీఆర్ ఓ మాట పదే పదే అంటున్నారు.

# రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం

## బి. ఆర్.ఎస్. కే అనుకూలం - సర్వేలన్నీ బోగస్
## బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ రామారావు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్::సైలెంట్ ఓటింగ్ చాలా పవర్ ఫుల్ గా ఉంటుందని రాష్ట్ర మంత్రి రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో తామేమే గెలుస్తున్నాంఅని ఆయన అన్నారు. బుదవారం ఆయన తెలంగాణ భవన్ లో మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ములుగు, గోశామహల్,హుజురాబాద్,ఖమ్మంలో కూడా కొన్ని గెలుస్తున్నామన్నారు.రాజసింగ్ ది లోద్ కమ్యూనిటీ అని ,లోద్ కమ్యూనిటీ వాళ్ళు వచ్చి మాతో మాట్లాడారు, మాతోనే ఉంటామన్నారన్నారు.మార్వాడి కమ్యూనిటీ వాళ్ళు వచ్చి మాట్లాడి మద్దతు తెలిపారన్నారు.కాంగ్రెస్ ఆఫీస్ లో తయారైన సర్వేలు చూస్తే అలాగే ఉంటాయని,సీ ఓటర్ సర్వే 2018 లో చెప్పిందని, ఇప్పుడు చెబుతుంది పప్పులో కాలేసింది తమకు శుభసూచకం అని ఆయన అన్నారు.కొడంగల్ లో బీఆర్ఎస్ గెలుస్తుంది.కామారెడ్డిలో కేసీఆర్ గెలుస్తున్నారు.రేవంత్ రెండు చోట్లా ఓ డిపోతున్నాడు.సిరిసిల్లలో చాలా టఫ్ ఉంది అని కాంగ్రెస్ సర్వే లు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి.51 శాతం ఓట్లు చాలు అధికారానికి.చాలా ప్రాంతాల్లో బీజేపీ కాంగ్రెస్ పరస్పరం సహకరించుకుంటున్నాయి .రెండు పార్టీలు కుమ్మక్కు అయ్యాయి.రాహుల్ గాంధీ ఎందుకు గోషా మహల్ లో ప్రచారం చేయలేదు.కరీంనగర్,కోరుట్ల లో రాహుల్,రేవంత్ ప్రచారం చేయలేదు.ప్రధాని మోదీ చేసిన ప్రచారం అంతా పార్లమెంటు ఎన్నికల కోసం.బీజేపీ కి లాస్ట్ టైం 108 సీట్లలో డిపాజిట్ రాలేదు.హైద్రాబాద్ లో బీఆర్ఎస్ వేవ్ ఉంది.ఉమ్మడి రంగారెడ్డిలో రెండు, మూడు చోట్ల గట్టిపోటీ ఉంటుంది.పొలిటికల్ టూరిస్టులు వస్తు పోతు ఉంటారు .చివరి వరకు ఉండేది కేసీఆర్ మాత్రమే.గులుగుడు గులుగుడే ..గుద్దు డు గుద్దుడే. సైలెంట్ ఓటు బ్యాంక్ బీఆర్ ఎస్ కె అనుకూలంగా ఉంది.మెదక్ లో 10 లో 9 సీట్లు గెలుస్తున్నాం. రైతు బంధు పై కాంగ్రెస్ నేత ఉత్తమ్ ఢిల్లీ వెళ్లి పిర్యాదు చేసారు.కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వచ్చి 5 గంటల కరెంట్ ఇస్తామన్నారు.దాంతో తెలంగాణ ప్రజలకు అర్థం అయ్యింది.కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదు అని.కాంగ్రెస్ కు పవరిస్తే ,జనాలకు కరెంట్ కట్ చేస్తారు అని ఆయన అన్నారు.అశోక నగర్ వెళ్లి,బావార్చిలో బిర్యానీ తిని టైం పాస్ చేసిన రాహుల్ ,మేమిచ్చినన్ని ఉద్యోగాలు ఏ రాష్ట్రం లో ఇచ్చింది చెప్పలేదని,చర్చకు రాలేదన్నారు.కేసీఆర్ పై ప్రజలకు క్రెడిబిలిటీ ఉందన్నారు.కేసీఆర్ చెప్పినవి 90 శాతం చేశా రని,చెప్పనివి కూడా చేశారన్నారు.

భారత దేశంలో ఒక్క రూపాయి నోటు ముద్రణ ఎప్పుడు జరిగిందో తెలుసా? వందేళ్ల క్రితం బ్రిటిష్ ఇండియాలో మొదటిసారి రూపాయి నోటును ప్రవేశపెట్టారు. నవంబర్ 30, 1917న తొలి రూపాయి నోటును బ్రిటిష్ పాలకులు విడుదల చేశారని రికార్డులు చెబుతున్నాయి. 1917 నుంచి 2017 మధ్య 125 రకాల విభిన్న నోట్లను ప్రాచుర్యంలోకి వచ్చాయి. దీని డిజైన్ను కూడా 28సార్లు మార్చారు. సంస్కృత పదమైన రూప్యకం నుండి రూపాయి వచ్చింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో రూపాయిని రూపాయి, రూపీ, రుపయ్యా అని పలుకుతారు. అస్సామీ, బెంగాలీ భాషల్లో మాత్రం రూపాయిని టాకా అని పిలుస్తారు. రూపాయికి వంద పైసలు. బ్రిటిష వారి కాలంలో రూపాయికి 16 అణాలు. 1957లో రూపాయికి 100 పైసలుగా నిర్ధారించి, ఈ పైసలను నయా (హిందీలో కొత్త) పైసలుగా పిలిచారు.

భారతీయ కరెన్సీలో తొలిసారిగా వచ్చిన నోటు ఇదే. ఇంగ్లాండ్లో ఈ నోటును తొలిసారిగా ముద్రించారు. వాస్తవానికి1877లో షిర్కార్ పేరిట కశ్మీర్లో రూపాయి నోటు జారీ చేశారు. తొట్ట తొలి రూపాయి నోటును 30 /11 / 1917న మార్కెట్లోకి

## భారతీయ ఒక రూపాయి నోటు చరిత్ర

ప్రవేశపెట్టారు. దానిపై అని రాశారు. అప్పటి బ్రిటిష్ పాలకుడు ఐదో కింగ్ జార్జ్ ఫోటో నోటుపై ఒక వైపున ఉండేది. తొలి రూపాయి నోటుపై ఎంఎంఎస్ గుబ్బే, ఏసీ మాక్వాట్టర్స్, హెచ్ డెన్నింగ్ అనే ముగ్గురు బ్రిటన్ ఆర్థిక కార్యదర్శుల సంతకాలు ఉండేవి. తెలుగు, ఉర్దూ సహా మొత్తం 8 భాషల్లో ఒక రూపాయి' అని నోటుకు మరోవైపు ముద్రించేవారు.

నిజాం రాజ్యంలో 1919లో రూపాయి నోటును విడుదల చేశారు. తర్వాత 1943, 1946 లోనూ వీటిని నైజాం మార్కెట్లో ప్రవేశపెట్టారు.

స్వాతంత్ర్యం తర్వాత తొలి రూపాయి నోటును 1948లో జారీ చేశారు. దానిపై మలయాళం మినహా 8 భారతీయ భాషల్లో వన్ రూపీ అని రాశారు. ఈ నోటు పరిమాణం, రంగు కూడా అంతకు ముందు నోట్ల కంటే విభిన్నంగా ఉండేవి. 1956లో కేరళ రాష్ట్రం ఏర్పాటయ్యాక రూపాయి నోటు మీద మలయాళం భాషను కూడా చేర్చారు. 1948 నుంచి 60 రకాల రూపాయి నోట్లు, వేర్వేరు సీరియల్ నంబర్లతో దర్శనం ఇచ్చాయి. 1949 వరకూ పాకిస్థాన్లోనూ రూపాయి నోటు చలామణిలో ఉండేది. నాటి ఆర్థిక కార్యదర్శి కేఆర్కే మీనన్ సంతకం చేసిన ఈ నోటు మీద బ్లాక్ ప్రింట్ వేసి పాక్లో చలామణి చేసేవారు.

తర్వాత 1949లో వీటిని రద్దు చేశారు. 1949లో కొత్త డిజైన్ ప్రవేశపెట్టారు. దీనిపై అశోకుడి సార్నాథ్ స్తూపంపై ఉన్న నాలుగు సింహాల గుర్తును ముద్రించారు. దీన్నే మరుసటి ఏడాది భారత అధికారిక చిహ్నంగా ప్రకటించారు. 1969లో గాంధీ స్మారకంగా రూపాయి నోటు మీద ఆయన చిత్రాన్ని ఉంచారు. 1970 వరకూ భారత కరెన్సీని దుబాయ్, బహ్రెయిన్, మస్కట్, ఒమన్ లాంటి పర్షియన్, గల్ఫ్ దేశాల్లో ఉపయోగించేవారు. భారతదేశంలో అధికారక మారక ద్రవ్యంగా ఉపయోగించే వివిధ ద్రవ్య నోట్లలో ఒక రూపాయి నోటుకి ఒక ప్రత్యేకత ఉంది. భారతదేశంలో ఉపయోగించే ఒక రూపాయి నోటు మీద తప్ప, మిగతా అన్ని ద్రవ్య మారక నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ముద్రించబడి ఉంటే ఒక రూపాయి నోటుపై మాత్రం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అని ముద్రించబడి ఉంటుంది. అలాగే రూపాయి నోటు మీద తప్ప, మిగతా నోట్లపై రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంతకం ఉంటే ఒక రూపాయి నోటు పై సెక్రటరీ, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ సంతకం ఉంటుంది. రెండు రూపాయలు లేదా అంతకన్నా ఎక్కువ విలువగల కరెన్సీ నోట్లు భారత రిజర్వ్ బ్యాంక్ ఆధీనంలోకి రాగా ఒక రూపాయి నోట్లు భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఉంటాయి. రూపాయి నోటుపై ఒక రూపాయి అని తెలియజేసేలా రూపాయి నోటుకు ఒక వైపున (వెనుకవైపున) ఒక లేబుల్ గా భారతీయ భాషలలోని ముఖ్యమైన భాషలలో ఒక రూపాయ అని ముద్రించబడి ఉంటుంది. రూపాయి నోటు ముద్రితమైన తొలినాళ్ళలో ఒక రూపాయ అని వివిధ భాషలలో తెలియజేసే ఈ లేబుల్ పై తక్కువ భాషలలో ముద్రితమవగా, 1994 లో ముద్రణ నిలిపి వేసే నాటికి 13 భాషలకు చేరుకుంది. రూపాయి నోట్ పై 1994 నాటికి ప్రత్యేక లేబుల్ పై ఒక రూపాయ అని చూపించే భాషలు 13, అయితే ఈ లేబుల్ లో అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీషు కనిపించదు, దీనిలో భారతీయ భాషలు మాత్రమే ఉంటాయి. కానీ మొత్తం మీద చూస్తే ఇంగ్లీషు అక్షరాలలో వ్రాసిన అనే అక్షరాలే హైలెట్ గా ఉంటాయి. రూపాయి నోటు యొక్క భాషల పలక మీద ఒక రూపాయ అని వ్రాయబడిన (వ్రాయబడుతున్న) భారతీయ భాషలు – 1.అస్సామీ, 2.బెంగాలీ, 3.గుజరాతీ, 4.కన్నడ, 5.కాశ్మీరీ, 6.కొంకణి, 7.మలయాళం, 8.మరాఠీ, 9.నేపాలీ, 10.ఒరియా, 11.పంజాబీ, 12.సంస్కృతం, 13.తమిళం, 14.తెలుగు, 15.ఉర్దూ (ఈ భాషలు ఇంగ్లీషు అక్షరమాల అనుసరించి అక్షర క్రమంలో కూర్చబడినవి, వీటిలో కొంకణి, నేపాలీ భాషలు కొత్తగా చేర్చ బడ్డాయి. కేంద్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉంటే వెంటనే రూపాయి నోట్లను ముద్రించి లోటు బడ్జెట్ నుంచి గట్టెక్కడానికి అధికారాన్ని కల్పించారు. ఈ నోట్ల ముద్రణ వ్యయం రోజురోజుకు పెరిగి పోవడంతో 1994 నుంచి నోట్ల ముద్రణ నిలిచిపోయింది. దాదాపు 20 ఏళ్ళ తరువాత 2015 లో భారత ప్రభుత్వం మళ్లీ రూపాయి నోటును ముద్రించి చెలామణిలోకి తీసుకొచ్చింది.

2015లో ముద్రించ బడిన ఈ కొత్త నోటుపై కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి రాజీవ్ మెహ్రిషి సంతకం ఉంటుంది. ఈ నోటును 2015 మార్చి 6 న రాజస్థాన్ లోని నాథ్ ద్వారా వద్ద గల శ్రీనాథ్జీ ఆలయంలో విడుదల చేశారు. ఈ నోటుకు వాటర్ మార్క్ సంకేతంగా సత్యమేవ జయతే అనే అక్షరాలు లేని అశోక స్తంభాన్ని ఉపయోగించారు. నోటు మధ్యలో అంతరంగా అంకెతో పాటు కుడి వైపున దేవనాగరి లిపిలో ముద్రించబడిన భారత్ అనే అక్షరాలు పైకి కనిపించవు. ఈ నోటును ప్రధానంగా గులాబి, ఆకుపచ్చ రంగులతో రూపొందించారు. ఈ కొత్త రూపాయి నోటు 110 మైక్రాన్ల మందంతో ఉంటుంది. చాలా మందికి పాతనోట్లను దాచుకునే అలవాటు ఉంటుంది. 1985లో వచ్చిన ఒక రూపాయి నోటును రూ. 2.75 లక్షలకు వేలం పాటలో సొంతం చేసుకున్నారు. మరికొందరైతే ఒక రూపాయి నోట్లు ఉన్న వందకట్ట కోసం రూ. 15వేలు కూడా చెల్లించారు. 2017 జనవరి 21న ఒక రూపాయి నోటును వేలం వేయగా రూ. 2.27 లక్షలు పలికింది. 2017, ఏప్రిల్ ఒకటిన రూ. 1.5 లక్షలకు, 2009 అక్టోబరులో రూ. 1.3 లక్షలకు సొంతం చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.

# ఇక ఓటరు దేవుళ్లపైనే భారం

- ఇన్నాళ్లు గుడుల చుట్టూ సాగిన రాజకీయం
- చిన్న చిన్న ఉత్సవాలకూ నేతలు తరలిన వైనం
- తమకు ఎదురుండకూడదంటూ దేవుళ్లకు వేడుకోళ్లు
- అధినేతలు సైతం దైవ నామస్మరణతో ప్రసంగాలు
- ప్రచారం ముగియటంతో తమని గెలిపించాలంటూ దేవుళ్ల ముంగిటకు నేతలు
- ఎక్కడున్నా ఓటు తమకేయాలంటూ సైలెంట్ ప్రచారం



బి.వెంకటరమణ
94407 40015

సామాన్య ప్రజలకంటే రాజకీయ నాయకులకు దైవభక్తి ఎక్కువగా ఉంటుంది. డబ్బు కూడా ఎక్కువగా (అక్రమమో, సక్రమమో) ఉంటుంది కాబట్టి బాగా డబ్బు ఖర్చుపెట్టి భారీగా పూజలు చేస్తారు. పుణ్యక్షేత్రాలకు వెళ్లి దేవుళ్లను దర్శించుకుంటారు. మొక్కులు మొక్కుకుంటారు. హుండీల్లో డబ్బులు వేస్తారు. భక్తి అనేది వ్యక్తిగతమైనా దాన్ని ఆర్భాటంగా ప్రదర్శిస్తారు సామాన్యులు కావొచ్చు, పొలిటికల్ లీడర్లు కావొచ్చు దేవాలయాలకు ఊరికే పోరు, ఊరికే మొక్కులు మొక్కరు. యేవో కోరికలు కోరుకుంటారు లేదా కష్టాలు తీరాలని వేడుకుంటారు. ఎక్కువమంది నాయకులకు ఆర్థిక కష్టాలు అంతగా ఉండవు. రాజకీయ కష్టాలే ఉంటాయి. అవి తీరాలని, రాజకీయంగా తమకు ఎదురు లేకుండా ఉండాలని దేవుడిని కోరుకుంటారు. ఎన్నికల ముంగిటకు నేతలంతా ఉండటం, ప్రచారం ముగియటంతో ఇక ఓటరు దేవుళ్లపైనే భారం వేస్తూ తాయిలాలూ తెగ పంచేస్తున్నారు. మరోవైపు ఆలయాలను కూడా సందర్శించడం భాగమైపోయింది. ఇక ప్రచారంలోనూ అధినాయకులు దేవుళ్ల పేర్లని సమ్మరిస్తూ ప్రసంగాలు సాగించడం కోసమెరుపు. ఇప్పటి వరకు నేతలంతా గ్రామాల్లో నిర్వ హించే ఆలయాల ఉత్సవాలలో భాగంగా ఆలయాల వార్షికోత్సవాలు, కొత్తగా నిర్మించిన, పునర్నిర్మించిన ఆలయాల ప్రతిష్ఠాపనోత్సవాలకు కుల సంఘాల నేతలు వెళ్లి ఆహ్వానించడమే తరువాయని హాజరు తప్పని సరి చేసుకుని ఆలయ వార్షికోత్సవాలకు, నిర్మాణాలకు అయ్యే ఖర్చులకు ఆయా పార్టీల నేతలు భారీగానే చందాలు ఇచ్చేసారు. ఆయా కులాల్లో ప్రధాన పార్టీలకు నాయకులు, కార్యకర్తలు ఉండడంతో భారీ చందాలు రాసి తమ దర్పాన్ని ప్రదర్శించారు.. కుల జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలకేతే రూ. లక్షల్లో చందాలు ఇచ్చుకుంటున్నారు. ఆలయ కమిటీల ప్రతినిధు లు కూడా ఆలయాల అభివృద్ధి, ఉత్సవాల పేరుతో నేతల నుంచి చందాలు వసూలు చేసుకున్నారు నిర్వాహకులు. మూడు ప్రధాన పార్టీల నేతలను ఒకే రోజు పిలిస్తే ఏ ఇబ్బంది ఎదురవుతుందోనన్న ఉద్దేశంతో ఒక్కొక్కరినీ ఒక్కోరోజు పిలిచి వారికి సన్మానం కూడా చేసారు. వచ్చిన ఈ సదావకాశాన్ని ఏ పార్టీ నేతలు వదులుకో లేదు. పైగా వెళ్లిన దగ్గరల్లా తాము ఆలయాభివృద్ధికి, గ్రామాభివృద్ధికి ఏమేం చేశామో చెప్పుకుంటు తమ ప్రాచర్తో పాటు . ఇదే సమయంలో ప్రత్యర్థుల మీద విమర్శలు కూడా చేసిపడేసారు. అలా ఎన్నికల ముందు కాలమంతా రాజకీయం గుడుల చుట్టే తిరుగిందనేది వాస్తవం! కాగా ఇప్పుడు కూడా నేతల ఎన్నికలు కాగానే తమను గెలిపించాలంటూ దేవాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. వేల వేల దండాలు పెడుతూ తమని గెలిపించమని దేవుళ్లని వేడుకుంటున్నారు. తాజాగా నేతల రాకతో ఆలయాలు సందడిగా మారుతున్నాయి. నేతల వెంట వారి అనుచరగణం తరలివస్తుండటంతో ఆలయాలలో సందడి కనిపిస్తోంది. పనిలో పనిగా పోలింగఖనాడు ఓటు ఒజషయ్యి సైలెంట్గా ప్రచారం చేస్తుండటం విశేషం.

ఇక తెలంగాణ కాంగ్రెస్ నేతలు బిర్లా టెంపుల్ లో శ్రీ వేంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఇంఛార్జి ఠాక్రే, అంజన్ కుమార్ యాదవ్ , మల్లు రవి తో పాటు పలువురు కీలక నేతలు ఈ పూజల్లో పాల్గొన్నారు. వేంకటేశ్వర స్వామి ముందు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు పెట్టి పూజలు చేశారు. తర్వాత నాంపల్లి దర్గాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ జి. కిషన్ రెడ్డి కోరుతూ హైదరాబాద్లోని చార్మినార్ను వద్దనున్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇప్పటికే నాలుగు రాష్ట్రాల ఎన్నికలు అయిపోయాయని, తెలంగాణలో గురువారం ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని, ప్రజలెవరూ డబ్బులు సహా ఇతర ప్రలోభాలకు లొంగకుండా.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజల మీద భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజలపై భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అవినీతి రహిత, ప్రజాస్వామ్యయుత రాష్ట్రంగా వెల్లివిరియాలని అమ్మవారిని కోరుకున్నట్లు వెల్లడించారు. ఓటర్లతో పాటు ఇష్ట దైవాల అనుగ్రహం ఉంటే ఎన్నికల్లో తప్పకుండా గెలుస్తామని పలువురు అభ్యర్థులు నమ్ముతున్నారు. ఎన్నికలను పురస్కరించుకుని నామినేషన్లు దాఖలు చేసినప్పటి నుంచి తమ ఇంటి ఇల వేల్పులను, ఇష్టదైవాలను ప్రార్థిస్తూనే ఉన్నారు. తాము గెలిస్తే నచ్చిన కానుకలు చెల్లిస్తామని, ఆల యాల వద్దకు వచ్చి తలనీలాలు సమర్పిస్తామని ప్రార్థిస్తున్నారు. లక్షలు ఖర్చుచేసిన తమను దీవించాలని మనసారా వేడుకుంటున్నారు. . ఎలా గైనా తమనే విజయం వరించేలా చూడండి దేవుడా.. అంటూ ఇళ్లలో, ఆలయాల్లో పూజలు చేస్తున్నారు. కాగా, కొంతమంది అభ్యర్థులు తాను గెలిస్తే ఇష్టదైవా లకు పెద్ద ఎత్తున కానుకలు సమర్పిస్తానని, గుడులు కూడా కట్టిస్తామని మనసులో ప్రార్థిస్తున్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అధికార టీఆర్ఎస్ పార్టీ కోట్లు కుమ్మరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే క్రమంలో పోటీతీవ్రంగా ఉన్న చోట్ల బీజేపీ, కాంగ్రెస్ నాయకులు సైతం టీఆర్ఎస్కు దీటుగా ఖర్చు చేసినట్లు తెలిసింది. పలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మరి ఎవరు పూజలు ఫలిస్తాయో వేచి చూడాలి. ఇక రేవంత్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేస్తున్నప్పటికీ కొడంగల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో ఆయన తరవున ఎన్నికల బాధ్యతలను ఆయన సోదరులు చూసుకుంటున్నారు. టీ పీసీసీ చీఫ్ గా ఆయన రాష్ట్రం మొత్తం విస్తృతంగా పర్యటించార. అభ్యర్థులకు వచ్చే సమస్యలు.. అధికార పార్టీ నుంచి వచ్చే ఇబ్బందులను అధిగమించేందుకు గాంధీభవన్ లో ఓ ప్రత్యేక వార్ రూమ్ ను ఏర్పాటు చేశారు. రేవంత్ రెడ్డి కూడా అభ్యర్థులకు అందుబాటులో ఉంటున్నారు ఎలాంటి అవసరం వచ్చినా తక్షణం స్పందిస్తున్నారు. మరో వైపు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన ఆమరణదీక్ష ప్రారంభించిన తేదీ సందర్భంగా దీక్షా దివస్ ను బీఆర్ఎస్ నేతలు నిర్వహించకున్నారు. న్నికల కోడ్ కారణంగా బయట ఎక్కడా కార్యక్రమాలను నిర్వహించలేదు. పలు చోట్ల పార్టీ కార్యాలయాల్లోనే నిర్వహించారు. తెలంగాణ భవన్ లో కేటీఆర్ రక్తదానం చేశారు.

# తాయిలాలు సరే... మరి తైలం ఎలా?

- శ్రు తిమించుతున్న సంక్షేమ రాగం
- ఉచిత హామీలతో ఆర్థిక విధ్వంసం
- జనాకర్షక పథకాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు పెను సవాలు
- ఒకరిని మించి మరొకరు ఉచితల హామీలతో ఊదరగొడుతున్న పార్టీలు
- ఇప్పటికే ఈ ఉచిత పథకాల నియంత్రణ ఉండాలన్న సుప్రీం
- జనాల్లోనూ మార్పు వస్తేనే పథకాలకు విలువ




నేరడిగొండ సచిన్,
8790747628,

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో ఆయా పార్టీలు తమ తమ అస్త్ర శాస్త్రాలను సిద్ధం చేసుకున్నాయి. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు సహా అన్ని చిన్నాచితక పార్టీలు సైతం అధికారంలోకి రావడానికి తమ తమ మేనిఫెస్టోలో విపరీతమైన జనాకర్షక పథకాలతో ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నాయి. ప్రజాస్వామ్య దేశంలో ఏ పార్టీ అయినా సరే అధికారంలోకి రావాలనుకోవడం సర్వసాధారణం. ఇందులో భాగంగానే ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే చేయబోవు పనులు ముందుగానే మేనిఫెస్టోలో ప్రకటిస్తారు. కానీ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మారాయి, ఆచరణ సాధ్యం కానీ పలు హామీలతో ఆయా పార్టీలు ఆర్థిక విధ్వంసం వైపు అడుగులు వేస్తున్నాయి. ప్రస్తుత రాజకీయాలు మొత్తం ఓట్లు నోట్లు సీట్లుగా మారాయి ఒకప్పుడు పార్టీల మేనిఫెస్టోలలో జనాలకు అవసరమగు విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి మౌళిక సదుపాయాల వంటి సంక్షేమ పథకాలు మాత్రమే ప్రకటించేవి. ఈ సంక్షేమ పథకాలు అనేవి ఆహ్వానించదగ్గవే అంతేగాక, ఇది ప్రజల అభివృద్ధి కోసం అవసరం కూడా కానీ క్రమేనే రాజకీయ పార్టీలు అధికారంలోకి రావాలని స్వార్థం వల్ల ఆ సంక్షేమ పథకాలు శృతిమించుతూ పూర్తిగా జనాకర్షక పథకాలుగా రూపుదిద్దుకుంటున్నాయి. ఆ బందులు,గ్యారంటీలు, ఉచితల వంటి తాయిలాలు చాలా ప్రమాదకరం. ఉచితాలు ప్రకటించ డంలో ఏ పార్టీ ఏం మినహాయింపు కాదు ఒకరిని మించి మరొకరు పోటీపడుతూ మరీ తాయిలాలు ప్రకటిస్తున్నాయి ఈ జనాకర్షక పథకాలు అనేవి దేశ ఆర్థిక వ్యవస్థకు పెను సవాలుగా మారుతున్నాయి. జనాకర్షక పథకాల వల్ల కేవలం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కాకుండా దేశ ఆర్థిక పరిస్థితికి కూడా విపరీత స్థాయిలో నష్టం చేకూరి సుస్థిరాభివృద్ధి దెబ్బతింటుంది. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2004 సంవత్సరం ఎన్నికల అప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞం ఉచిత విద్యుత్ వంటి జనాకర్షక పథకాలు ప్రవేశపెట్టి అధికారంలోకి వచ్చాడు. కొద్ది రోజుల్లోనే ఆయన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారుతుందని గ్రహించి, ఆ తర్వాత వచ్చిన 2009 ఎన్నికల్లో ఎటువంటి కొత్త జనాకర్షక పథకాలు ప్రకటించలేదు. దీంతో ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కొన్ని సీట్లు తగ్గాయి ఒకసారి ఆకర్షక పథకాలకు, ఉచితలకు అలవాటు పడ్డ జనాలు ఎప్పుడూ వాటినే కోరుకోవడం సహజం. దీనితో ఆయా పార్టీలు ఒకరిని మించి మరొకరు ఉచితల హామీలతో ఊదరగొడుతున్నాయి. హామీలయితే సరే, మరి ఆ హామీల అమలుకు డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారు సంక్షేమ పథకాలకు ఉచితలకు అంతరం చాలా ఉంటుంది దీన్ని గమనించాలి. ఏ ప్రభుత్వమైనా సరే జనాల జవసత్వాలు మెరుగుపరచడానికి చేయూతనందించాలి. వారి వారి అభివృద్ధికి ఊతమందించాలి ఉదాహరణకి ఒక మనిషికి చేప అవసరం ఉంటే నేరుగా చేపను అందించకుండా ఆ చేపను పట్టేందుకు వలను సమకూర్చాలి. ఇటువంటి వాటి వల్ల ప్రజలు తమ సొంత కాళ్ళ మీద నిలబడటం నేర్చుకుంటారు. వారి నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటారు. నేరుగా ఉచితాలు జనాలకు అందివ్వడం ద్వారా వారిలో కష్టపడి పని చేసే సామర్థ్యం తగ్గిపోయి వారు సోమరులుగా తయారవుతున్నారు. ఉచితాలకు అలవాటు పడి వారు ఆదాయం కోసం ఏ ఇతర పనులు చేయక పోవడం వల్ల ఆదాయ సృష్టి జరగక దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవు తుంది. మన రాష్ట్రంలో చూసుకుంటే ఇప్పటికే ప్రభుత్వ భూములు అమ్మితే తప్ప రాష్ట్రం నడిచే స్థితిలో లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు నెలనెలా ఒకటో తారీకు న జీతాలు చెల్లించడం లేదు. ఇప్పటికే రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. కొత్త అప్పులు కూడా పుట్టడం లేదు. ఈ పరిస్థితి ఒక తెలంగాణ రాష్ట్రానికే పరిమితం కాదు ఇరు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక,తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలతో సహా నేడు ఈ ఉచితల సాంప్రదాయం ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా విస్తరిస్తుంది. ఇటీవలే ఎన్నికలు జరిగి కాంగ్రెస్ అధికారం చేపట్టిన కర్ణాటక రాష్ట్రంలో హామీల అమలు అధికార పార్టీ వారికి సవాలుగా మారింది. కనీసం ఆ కర్ణాటక పరిస్థితులతో అయినా ప్రజలకు రాజకీయ నాయకులకు కనువిప్పు కలిగితే మేలు గతంలో పలువురు సామాజిక కార్యకర్తలు ఈ ఉచిత పథకాలను నియంత్రించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు కూడా ఈ ఉచిత పథకాల నియంత్రణకై కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధుల తో ఆర్థిక సంఘంలో నుండి కొందరి సభ్యుల్ని తీసుకొని ఒక నిపుణుల కమిటీని కూడా వేసింది ఒకవైపు ఉచితలను చాలామంది వ్యతిరేకిస్తున్నప్పటికీ కొంతమంది వీటిని స్వాగతిస్తున్నారు కూడా. అంతేగాక ఉచిత పథకాల వల్ల దేశంలోని ప్రజల ఆదాయాల్లో ఉన్న అంతరం తగే అవకాశం ఉందని చెప్పేవారు లేకపోలేదు. ఒకప్పుడు జనాలు రాజకీయ నాయకులను మా ఊరికి రోడ్డు కావాలి మా ఊరికి నీళ్లు కావాలి అని సమాజ హితమైన కోరికలు కోరేవారు. కానీ నేడు ప్రజలు నాకు ఆ బందు కావాలి నాకు ఇల్లు కావాలి అనే స్వప్రయోజన కోరికలు కోరుకుంటున్నారు జనాల ఆలోచన ధోరణిలో 'మా' అనే కోణం నుండి 'నా' అనే స్థితికి వచ్చింది. ఈ ఉచితాల ప్రభావం వల్ల జనాల దృక్పథంలో కూడా మార్పు వచ్చి పూర్తిగా ఉచితలకు అలవాటు పడిపోతున్నారు. ఏదిఏమైనాప్పటికీ ఉచితల వల్ల ఇప్పటికిప్పుడు స్వల్ప కాలానికి లాభం చేకూరిన, దీర్ఘకాలంలో మాత్రం చాలా నష్టాలు ఎదుర్కోక తప్పదు. అందువల్ల ఉచితాలు సముచితం కావు. కాబట్టి దేశ ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# చరిత్ర మలుపు వద్ద తెలంగాణ ఓటరు..!

డాక్టర్ సంగని మల్లేశ్వర్
9866255355

ఆరు దశాబ్దాల ఆరాట,పోరాటాల్లో సాధించిన తెలంగాణ స్వపరిపాలనలో కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. తెలంగాణ ప్రజలు,ఒక దఫా కాదు రెండు దఫాలుగా అభివృద్ధిని చూసిన చరిత్ర మలువు కోసం మరో అవకాశం ఇచ్చేందుకు కావు కాస్తున్నారు. ఈ చరిత్ర కు మరకలు అంటించేందుకు కాంగ్రెస్ అడ్డమైన అబద్ధాలకు తెరలేపింది. కుక్కతోక వంకర అన్నట్లుగా నిజాం కాలం భూస్వాములు లోగడ కాంగ్రెస్ లో చేరి ప్రజలను పీడించి, దోపిడీ చేసిన మాదిరిగానే సీమాంధ్రులతో, కన్నడీలతో దోపిడీకి చేతులు కలిపారు. 2018లో ఎన్నెన్ని అడ్డంకులు, అబద్ధాలను సృష్టించిన ప్రజలు కొత్త చరిత్రను ఆవిష్కరించారు. 2014లో ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక కొత్త తరహా అభివృద్ధికి స్వతంత్రమైన రీతిలో అంకురార్పణ చేయగా,ఒకప్పటి వలె అధికారం,దోపిడీకి అవకాశం పోయి తహతహలాడుతున్న కాంగ్రెస్ ఏ విధంగానైనా సరే తిరిగి అధికారం సంపాదించి దోపిడీని కొనసాగించేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అందుకే చరిత్ర తిరగరాస్తారనేది దీనినే. గత కాలపు అధికార శక్తులు వారి దోపిడీ అనే పిడకల ఒకవైపు,స్వతంత్ర రాష్ట్రంలో అభివృద్ధితో ముందుకు పోవడమన్నది మరొకవైపు ప్రజలు ముందుగల చరిత్ర తిరిగరాసేందుకు మలువు ఇది. ప్రజాఆశీర్వాద సభలో చెప్పున్నదనే కాదు, ఒకసారి నిష్పక్షపాతంగా,నిర్వికారంగా తెలంగాణ సమాజం తొమ్మిదిన్నర ఇండ్లలో జరిగిన మార్పులను సమీక్షించుకోవాల్సిన సమయమిది. తీరికగా అంతకుముందు ప్రభుత్వాలు ఏం ఒరగపెట్టినాయనేది బేరీజు వేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలోనే ఎక్కడలేని రైతుబంధు,రైతుభీమా వంటి బృహత్తరమైన పథకాలు అమలు చేసినందుకు ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిచింది.

వెనుకబడిన తెలంగాణ ఆనాడు పేదరికం,పోరాటాలు,త్యాగాలు,బలిదానాలు అన్నీ వ్యవసాయం చుట్టూనే తిరిగి బేజారైనాయి. రైతులకు వ్యవసాయ కూలీలకు రైతు ఆర్థిక స్థితిపై ఆధారపడి జీవించే వివిధ కుల వృత్తులు,చేతి వృత్తుల వారికీ వ్యవసాయం బాగుండటమన్నదే అసలు కీలకం, మొత్తం ఆర్థిక రంగానికి కూడా అది కీలకంగా భావించి వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్, సాగు నీరు, విత్తనాలు, ఎరువులు,పెట్టుబడి సాయం, రైతు భీమా,రుణమాఫీ ,మార్కెటింగ్ సదుపాయాలు కల్పించింది. 2014 వరకు దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్,,సీమాంధ్ర పార్టీ టిడిపి లు ఈ జఠిలమైన సమస్య గురించి ఏనాడూ ఆలోచించలేదు. 24గంటల కరెంట్ అవసరంలేదని, మూడు గంటలు చాలని, కల్లాల దగ్గర ఖాంట పెట్టుకొని రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తుంటే.. పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని బొంకుతున్నారు. 42 ఏండ్లు పరిపాలించిన ప్పుడు ఇందిరా కాంగ్రెస్ ఎందుకు అమలు చేయలేదు? కాంగ్రెస్ పుణ్యమాని ఇప్పటికి కృష్ణ నది నీళ్ల పంపకం జరుగలేదు సాగునీరు ప్రాజెక్టులకు తామే శంకుస్థాపనలు చేసామంటున్నవారు దశాబ్దాల కాలంలో వాటిని ఎందుకుపూర్తి చేయలేదో వివరించలేక పోతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయతో తాంబాలాలుగా ఉన్న చెరువులు గంగాళాలుగా మారాయి. భూగర్భ జలాలు పెరిగి, ఎండిన బోరు బావులు తిరిగి ప్రాణం పోసుకున్నాయి. వర్షాకాలంలో ఎండిన చెరువులను చేసినారు. ఒక పంట కూడా పారే పరిస్థితి లేదు. తెలంగాణ ప్రభుత్వంలో ఒక పంట స్థిరీకరణ చెందడమే కాకుండా రెండవ పంటలకు నిరందుతున్న ఎకరాలు లక్షల సంఖ్యలో ఉన్నాయి. వలసలు పోయిన పేదరైతులు, కూలీలు తిరిగి వస్తుండటం మనకళ్ల ఎదుట కన్పిస్తున్న సజీవసాక్ష్యం .

ఈ విధమైన చరిత్ర మలువు వ్యవసాయానికి,గ్రామీణ తెలంగాణకు సంబంధించి మాత్రమే కాదు. పట్టణ,ప్రాంతాలకు, తత్సంబంధిత ఆర్థికాభివృద్ధికి ప్రధానాధారమైన పరిశ్రమలు ,వ్యాపారాభివృద్ధి విషయాన్ని కూడా చూడండి. ఈ దేశంలో ఆర్థిక సంస్కరణలు అందులో భాగంగా పారిశ్రామిక సంస్కరణలు ప్రవేశపెట్టి 33 ఏండ్లు పూర్తయ్యాయి. సంస్కరణల పతాక దారిగా దేశ విదేశాలలో పేరు తెచ్చుకున్న కతియా నాయకుడైన వ్యక్తి మన్మోహన్ సింగ్, దేశంలో సత్వర పారిశ్రామికాభివృద్ధికి వందేళ్లకు పైగా బొంబాయి,మద్రాసు,కలకత్తా వంటివి కేంద్రాలుగా ఉన్నాయి. కానీ, వీరెవ్వరికి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వపు టీఎస్-ఐపాస్ వంటి విధానం తట్టలేదన్నది అసత్యమా? ఈ రోజున దేశంలోనే అత్యంత వేగంగా ఆర్థికాభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందంటే అందులో ఇటువంటి పారిశ్రామిక విధానపు పాత్ర లేదా? ఆ విధానం ప్రవేశపెట్టి ఎనిమిదేండ్లు అయ్యింది. స్వల్పకాలంల 23వేలకు పైగా పరిశ్రమలు ప్రారంభించి 22.50 లక్షల ఉపాధి కల్పించారు. నాడు పవర్ హాలిడేతో మూతపడిన పరిశ్రమలు 10వేలు ఉంటే ఈ కేసీఆర్ ముందు చూపు కారణంగా ఒక్కటి కూడా మూతపడ్డ దాఖలాలు లేవు. నేడు ప్రపంచంలో అత్యుత్తమ పారిశ్రామిక విధానాన్ని అమలు చేస్తూ ముఖ్యమంత్రి దార్శనికతకు తోడుగా ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి ప్రత్యేక చొరవతో దేశ,విదేశ కంపెనీలు రాష్ట్రానికి క్యూ కడుతున్నాయి. ముంబాయి ,చెన్నై, బెంగళూరు, నోయిడా వంటి నగరాలను కాదని తెలంగాణకు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. సంక్షేమ పథకాల అమలుతో పేదలకు భరోసా ఏర్పడటంతో పాటు మానవ వనరుల అభివృద్ధి ఏ విధంగా జరుగుతున్నదనే విషయంలోకి వెళ్లడం లేదు. కానీ, ఆ పథకాలన్నీ కల్పి తెలంగాణను ఆ కోణం నుంచి కూడా చారిత్రక మలువులో నిలువుతున్నాయన్నది గుర్తెరుగుతే మంచిదేమో. ఏ రంగం చూసిన అగ్రగామి కావడమన్నది సరేసరి. తొమ్మిదేండ్లలో కన్పిస్తున్న అభివృద్ధి, జిగేల్ మనే వెలుగులు కావాలో 66 ఏండ్ల చీకటి చరిత్ర తిరిగి రావడం కావాలో తేల్చుకునేందుకు మూడవసారి చారిత్రక మలువు వద్ద తెలంగాణ ఓటరు గుమ్మనంగా నిలిచిఉన్నారు.



పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



# ఆ భగవంతుడే కాపాడాడు

## సిల్క్యారా సొరంగంలో చిక్కుకు పోయిన కూలీలు సురక్షితం

## బైటకు తెచ్చిన ప్రపంచప్రఖ్యాత టన్నెల్ ఎక్స్ పెర్ట్ ఆర్నాల్డ్ డిక్స్

**దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఉత్తరకాశీ టన్నెల్ రెస్క్యూకు ఎట్టకేలకు శుభకార్డు లభించింది. ఉత్తరాఖండ్‌లోని నాలుగు ప్రసిద్ధ పవిత్ర స్థలాలైన బద్రీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి మరియు యమునోత్రిల మధ్య కనెక్టివిటీని అందించే లక్ష్యంతో చార్‌ధామ్ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఇందులో భాగంగానే 4.5 కి.మీ మేర ఈ సొరంగం నిర్మాణం చేపట్టారు. దీనిని సిల్క్యారా టన్నెల్ అని కూడా అంటారు. ఇది ఉత్తరకాశీ జిల్లాలోని సిల్క్యారా మరియు దండల్‌గావ్‌లను కలిపే రహదారిపై ఉంది. సిల్క్యారా వైపు నుండి 2.4 కి.మీ మరియు అవతలి వైపు నుండి 1.75 కి.మీ దూరంలో సొరంగం నిర్మించారు. హైదరాబాద్‌కు చెందిన నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్ ఈ సొరంగాన్ని నిర్మిస్తోంది. ఈ సంస్థ గతంలో ఎన్నో భారీ ప్రాజెక్టులను విజయవంతంగా నిర్వహించింది. కానీ.. అలాంటి ఘటనలు చోటుచేసుకున్న దాఖలాలు లేవు.నవంబర్ 12న, సిల్క్యారా వైపు నుండి 205-260 మీటర్ల మధ్య సొరంగం ఒక భాగం కూలిపోయింది. దీంతో 260 మీటర్ల అవతలి వైపు కూలీలు చిక్కుకుపోయారు. ఈ సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులను రక్షించేందుకు చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్ 17 రోజుల తర్వాత ఎన్నో ఒడిదుడుకుల మధ్య విజయవంతమైంది. దీంతో కార్మికులందరూ ప్రాణాలతో బయటపడ్డారు. అయితే.. ఆ సొరంగంలో ఈ కూలీలు ఎలా ఇరుక్కుపోయారు? ఎక్కడ తప్పు జరిగింది? ఈ సొరంగం కథ ఏమిటి?**










ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో ఒక దురదృష్టకర సంఘటన జరిగింది, అక్కడ నిర్మాణంలో ఉన్న చార్‌ధామ్ ప్రాజెక్ట్‌లో భాగమైన సిల్క్యారా-పోల్ గ్రామ సొరంగంలో 40 మంది కార్మికులు 50 గంటలకు పైగా చిక్కుకున్నారు. కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్ అత్యవసరంగా నిర్వహించబడుతోంది మరియు నేటికీ ప్రయత్నాలు కొనసాగి వారంతా సురక్షితంగా బైట పడ్డారు. దీపావళి రోజు రాత్రి, ఉత్తరకాశీలోని చార్‌ధామ్ ప్రాజెక్ట్‌లో కీలకమైన భాగమైన సిల్క్యారా-పోల్ గ్రామ సొరంగంలో 40 మంది కార్మికులు చిక్కుకుపోవడానికి దారితీసిన పెద్ద ప్రమాదం జరిగింది. యుద్ధప్రాతిపదికన తరలింపు మిషన్‌ను కొనసాగిస్తున్నారు. డెహ్రాడూన్ నుండి ఆగర్ డ్రిల్లింగ్ మెషిన్ రాత్రి 3 గంటలకు వచ్చింది మరియు ప్రస్తుతం ఇన్‌స్టాలేషన్ ప్రక్రియ పురోగతిలో ఉంది. అదనంగా, 900 ఎంఎం పైపులను హరిద్వార్ మరియు బదరాబాద్‌లకు రెస్క్యూను సులభతరం చేయడానికి పంపారు. చిక్కుకున్న కూలీలు జాగర్తగా తీసుకువచ్చేందుకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఉత్తరకాశీ సొరంగం ప్రమాదం చుట్టూ ఉన్న పరిస్థితిని చురుకుగా పర్యవేక్షించారు.. సిఎం ధామి మాట్లాడుతూ, 'నేను పరిస్థితిని నిశితంగా పరిశీలించారు. సంఘటనా స్థలాన్ని సందర్శించి చిక్కుకున్న వ్యక్తుల కుటుంబ సభ్యులతో సిఎం మాట్లాడారు. లోపల ఉన్న వారికి ఆహారం, నీరు మరియు ఆక్సిజన్ సరఫరా చేసారు. ప్రధాని మోదీ కూడా పరిస్థితిని నిశితంగా పరిశీలించారు.

### దేవుడిలా వచ్చాడు

పరుగు పరుగు గుట్ట ఎక్కుతూ అక్కడ ఉన్న చిన్న దేవుడి ప్రతిమకు సాగిలపడిన ఈయన పేరు ఆర్నాల్డ్ డిక్స్. గడిచిన పదిహేడు రోజులుగా భారత్ మీడియాలో మోగిపోతున్న ఈయనది ఆస్ట్రేలియా. కానీ జెనీవా కేంద్రంగా ఇంటర్నేషనల్ టన్నెలింగ్ మరియు అండర్ గ్రౌండ్ స్పేస్ అసోసియేషన్అనే సంస్థను నడుపుతూ.. ప్రపంచప్రఖ్యాత టన్నెల్ ఎక్స్ పెర్ట్ గా పేరు తెచ్చుకున్నారు. అంటే ప్రపంచంలో అతిప్రమాదకరమైన సొరంగాల తవ్వకాలు, వాటిలో నిర్మించే కట్టడాలు, సేఫ్టీ మెజర్మెంట్స్ గైడెన్స్ ఇలా అనేక విభాగాల్లో ప్రపంచలోనే టాప్ టెక్నీషియన్ గా ప్రొఫెసర్ గా లీగల్ ఎక్స్ పెర్ట్ గా అనేక విభాగాల్లో ఆర్నాల్డ్ డిక్స్ కి పేరుంది.

ఆయనకున్న నలభై ఏళ్ల అనుభవంతో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో టన్నెల్స్ నిర్మాణంలో అక్కడ ఏర్పడిన సమస్యల్లో ఆర్నాల్డ్ టెక్నికల్ సపోర్ట్ ఇచ్చారు. అలా ఈ నెల ఉత్తరాఖండ్ లో ఉత్తరకాశీలో జరిగిన టన్నెల్ ప్రమాదంలో 41మంది కూలీలు చిక్కుకుపోయారని భారత ప్రభుత్వం ఆర్నాల్డ్ కి కబురు పంపింది. తన టీమ్ తో భారత్ కి వచ్చి పని మొదలుపెట్టిన ఆర్నాల్డ్ కు సంక్లిష్టమైన పరిస్థితులు ఎదురయ్యాయి. తొలుత ఓ పైపును సొరంగంలోని శిథిలాల్లోకి పంపి కూలీలను పైకి తేవాలని ప్రయత్నించినా డ్రిల్లింగ్ చేస్తున్న అగర్ మెషీన్ బ్లేడ్లు విరిగిపోయాయి. దీంతో ఆ బ్లేడ్లు కట్ చేసేందుకు మరింత సమయం పట్టింది. మరో వైపు ఆల్టర్నేటివ్ గా సొరంగం పక్కన కొండను సైతం నిలువుగా డ్రిల్ చేయటం మొదలుపెట్టారు. ఈ పనులు అన్నింటిలో కీలకపాత్ర పోషించిన ఆర్నాల్డ్ డిక్స్ ఈ రోజు రెస్క్యూ ఆపరేషన్ లో పురోగతి కనిపించగానే స్పిరిచ్యువల్ ఎమోషన్ కి లోనయ్యారు. పరుగు పరుగును గుట్ట ఎక్కి అక్కడే ఉన్న దేవుడికి సాగిలపడ్డాడు. దేవుడికి దణ్ణంపెట్టుకుంటూ రెస్క్యూ ఆపరేషన్ పూర్తై కూలీలు సేఫ్ గా బయటకు రావాలని ఆయన పడుతున్న తపన అక్కడ అందరినీ కదిలించివేసింది.



### సిఎం దగ్గరుండి మరీ


ఉత్తరాఖండ్‌లోని సిల్క్యారా సొరంగంలో గత 17 రోజుల క్రితం చిక్కుకు పోయిన 41 మంది కూలీలను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. వీరిని నేడు బయటకు తీసుకొస్తామని రెస్క్యూ సిబ్బంది మంగళవారం (నవంబర్ 28) ఉదయమే ప్రకటించారు. మొదట ఇద్దరు, తర్వాత మరో నలుగురుతో కాసేపటికే మొత్తం 41 మంది కార్మికులను సొరంగం నుంచి బయటకు తీసుకొచ్చారు. కూలీలను టన్నెల్ నుంచి బయటకు తీసుకొస్తున్న సమయంలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి అక్కడే ఉండి ఒక్కో కూలీని పలకరించారు. కేవలం 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న కార్మికులను బయటకు తెచ్చేందుకు దాదాపు 17 రోజులు పట్టింది. అయితే అదృష్టవశాత్తూ వారికి ఆహారం అందించేందకు మార్గం దొరకడంతో రెస్క్యూ టీమ్ కు టెన్షన్ సగం తగ్గింది. మరోవైపు అమెరికా మిషన్ తో డ్రిల్లింగ్ చేపట్టినా ప్రయోజనం లేకపోవడంతో కూలీలను బయటకు తెచ్చేందుకు మరికొన్ని రోజులు ఆలస్యమైంది.






## మూడు నెలల్లోగా ప్రాధాన్య భవనాల నిర్మాణాలను పూర్తి చేయండి

వెలగపూడి సచివాలయం, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో మంజూరు చేసిన గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాల భవనాలు, వైయస్సార్ ఆరోగ్య కేంద్రాల వంటి ప్రాధాన్య భవనాల నిర్మాణాలను రానున్న మూడు మాసాల్లో పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జల్ జీవన్ మిషన్, ప్రయారిటీ భవనాలపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ వివిధ ప్రాధాన్య భవనాల ప్రగతిని ఆయన సమీక్షించారు. ప్రాధాన్య భవనాల నిర్మాణ పనులన్నిటినీ వేగవంతం చేసి నిర్దిష్ట గడువు ప్రకారం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోను మూడు మాసాల్లోగా మంజూరైన రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయ భవనాలు, వైయస్సార్ ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఆయా భవనాల పనులను మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం జల్ జీవన్ మిషన్ తదితర అంశాలపై సిఎస్ సమీక్షించారు. ఈసమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ వివిధ ప్రాధాన్య భవనాల ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.



# పారిశ్రామిక రంగంపై ప్రత్యేక దృష్టి

**● 69 వేల కోట్ల పెట్టుబడులు 86 వేల మందికి ఉద్యోగాలు ● ప్రతి అడుగులోనూ కలెక్టర్లు చేయిపట్టి నడిపించాలి ● ఇండస్ట్రీస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పలు పరిశ్రమలకు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా శంకుస్థాపనలు, భూమిపూజ చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రూ1,072 కోట్ల విలువైన పరిశ్రమలకు క్యాంప్ కార్యాలయం నుండి వర్చువల్‌గా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ పరిశ్రమల ఏర్పాటుతో 21,079 మందికి ఉపాధి కలగనుంది. ఫుడ్ ప్రాసెసింగ్ విభాగంలో రూ.402 కోట్లతో నెల్లూరు జిల్లాలో ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీ ప్లాంట్, విజయనగరంలో నువ్వుల ప్రాసెసింగ్ యూనిట్లను సీఎం ప్రారంభించారు. కాకినాడ ప్రింటింగ్ క్లస్టర్, కర్నూలులోని ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో సిగాచి ఇండస్ట్రీస్ గ్రీన్‌ఫీల్డ్ ఫార్మాస్యూటికల్స్, ధాన్యం ఆధారిత బయో–ఇథనాల్ తయారీ యూనిట్లను ఆయన ప్రారంభించారు.

కలెక్టర్లు చేయిపట్టి నడిపించాలి : ఈ సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోంది. కలెక్టర్లు కూడా ఈ విషయంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. పారిశ్రామిక వేత్తలకు అవసరమైన సహాయ సహకారాలను అందించాలి, ఆ దిశగా అడుగులు వేయాలి. 386 ఎంఓయూలు గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్‌లో చేసుకున్నాం. 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికలు వేసుకున్నాం. 6 లక్షల ఉద్యోగాల దిశగా అడుగులు వేస్తున్నాం. ఇవన్నీ నెలకొల్పేలా ప్రతినెలా సమీక్ష చేస్తూ పురోగతికోసం చర్యలు తీసుకున్నాం. 33 యూనిట్లు ఇప్పటికే ఏర్పాటై ఉత్పత్తులు ప్రారంభించాయి. 94 ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. మరికొన్ని ప్రారంభదశలో ఉన్నాయన్నారు. సీఎస్ ఆధ్వర్యంలో పారిశ్రామిక వేత్తలకు చేయూతనిస్తున్నాం. నెలకు కనీసంగా రెండు సమీక్షా సమావేశాలు వీటిపై జరుగుతున్నాయి. వేగంగా కార్యరూపం దాలుస్తున్నాయి. ప్రతి అడుగులోనూ కలెక్టర్లు చేయిపట్టి నడిపించాలి. ఈ నాలుగున్నర సంవత్సరాల్లో 130 భారీ, అతిభారీ ప్రాజెక్టులు ఏర్పాటు చేయగలిగాం. 69 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 86 వేలమందికి ఉద్యోగాలు ఇవ్వగలిగాం. ఎంఎస్ఎంఈ సెక్టార్‌లో ఎప్పుడూ చూడని అడుగులు వేశాం. కోవిడ్ సమయంలోకూడా కుప్పకూలిపోకుండా వారికి చేయూత నిచ్చాం. 1.88 లక్షల ఎంఎస్ఎంఈలు కొత్తగా వచ్చాయి. 12.62 లక్షల ఉద్యోగాలు వీటిద్వారా వచ్చాయన్నారు.

ఎంఎస్ఎంఈలకు ఫిబ్రవరిలో ఇన్సెంటివ్‌లు : మనం అందరం కలిసికట్టుగా ఈ బాధ్యతను తీసుకున్నాం కాబట్టే ఇది సాకారం అయ్యింది. పరిశ్రమలు ఏర్పాటు చేసేవారికి కేవలం మనం ఫోన్‌కాల్‌దూరంలో ఉన్నాం. వారిపట్ల సానుకూలతతో ఇదే పద్ధతిలో ఉండాలి. దేవుడి దయతో మనం ఇవాళ మంచి కార్యక్రమాన్ని చేశాం. 9 ప్రాజెక్టుల్లో 3 ప్రారంభిస్తున్నాం, మిగతా ఆరు పనులు ప్రారంభిస్తున్నాం. దాదావు 1100 కోట్ల పెట్టుబడి, 21 వేలమందికి ఉద్యోగాలు వచ్చే పరిస్థితి. పత్తికొండకు నేను వెళ్లినప్పుడు అక్కడ పరిశ్రమ ఏర్పాటుచేస్తామని చెప్పాం. ఈ మేరకు ఇవాళ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌కు శంకుస్థాపనచేస్తున్నాం. అధికారులు మంచి కృషిచేశారు. అంతే వేగంగా అడుగులు ముందుకేయాలి. పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నవారందరికీ కూడా ఆల్ ది బెస్ట్. ఎంఎస్ఎంఈలకు ఫిబ్రవరిలో ప్రభుత్వం తరవున ఇన్సెంటివ్‌లు అందించనున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, వాణిజ్యం, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్, ఫుడ్ ప్రాసెసింగ్ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ ప్రవీణ్ కుమార్, హేండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ కమిషనర్ ఎం ఎం నాయక్, పరిశ్రమలశాఖ కమిషనర్ సీహెచ్ రాజేశ్వరరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు, పలు పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధులు హాజరయ్యారు.

# అట్టడుగు వర్గాల రాజకీయ సాధికారతే సీఎం జగన్ లక్ష్యం

**● సోషల్ మీడియాలో రకరకాలుగా వస్తున్న వార్తలు వాస్తవం కాదు ● ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి ● బీసీల ఐక్యత-సమగ్ర అభివృద్ధిపై బీసీ కులాలతో రౌండ్ టేబుల్ సమావేశం**



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : అట్టడుగు వర్గాల రాజకీయ సాధికారత సాధించడమే సీఎం జగన్ లక్ష్యమని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ఆర్థిక వెనకబాటుతనం పోగొట్టాలన్నదే సీఎం జగన్ ఆలోచన అని స్పష్టం చేశారు. ఏపీలో పార్లమెంట్ ఎన్నికలతో పాటే ఎలక్షన్‌లు జరుగుతాయని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో రకరకాలుగా వస్తున్న వార్తలు వాస్తవం కాదని వెల్లడించారు. బీసీల ఐక్యత–సమగ్ర అభివృద్ధిపై బీసీ కులాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రపంచం, కాలం మారుతున్నప్పుడు మనమూ మారాలని సజ్జల చెప్పారు. అవకాశాలు పెరుగుతున్నప్పుడు సాంకేతికత వచ్చినవుడు కులవృత్తులు కూడా మారుతాయని పేర్కొన్న ఆయన కత్తెర్లు, ఇస్త్రీపెట్టెలు ఇచ్చి సరిపెట్టుకోమంటున్న చంద్రబాబుకు మద్దతు ఇవ్వాలా? లేక మారుతున్న భవిష్యత్ వైపు అడుగులు వేయిస్తున్న జగన్ కావాలా? అనేది ఆలోచించాలని ప్రజలను కోరారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఒకటి కాదు మూడు చేస్తామని చెప్తాడు. జగన్ రూపాయి చేస్తే చంద్రబాబు పది చేస్తానంటారు. ప్రభుత్వం వల్ల మేలు జరిగిందని నమ్మితేనే ఓట్లేయమనే నాయకుడు జగన్ మాత్రమే. ఇలాంటి వారిని రాజకీయాలలో ఎప్పుడైనా చూశారా?. బీసీల అభ్యున్నతికి జగన్ ఏం చేశారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అట్టడుగు వర్గాలు సొంతంగా ఎదగాలనేది సీఎం జగన్ ఆలోచన. అగ్రవర్ణాలతో పోటీ పడే స్థాయికి వచ్చేలా చేయూతనిస్తున్నారని సజ్జల తెలిపారు. ఎన్నికలప్పుడు చంద్రబాబు నోటికొచ్చిన హామీలు ఇస్తున్నారని సజ్జల విమర్శించారు. స్వార్థపూరిత ఆలోచనలతో హామీలు ఇస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలప్పుడు చిల్లర వేసే నాయకులు కావాలా? పూర్తి స్థాయి చేయూత అందించే వారు కావాలా? అని ప్రశ్నించారు. జగన్ రూపాయి చేస్తే తాను 10 రూపాయలు చేస్తా అని చంద్రబాబు అంటున్నారని దుయ్యబట్టారు. 2014-19 మధ్యలో చంద్రబాబు ఎందుకు చేయలేదని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉన్నామని సజ్జల స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ ను తాము లెక్కల్లోకి తీసుకోవడం లేదని తెలిపారు.

# ఓటర్ల జాబితాలో అవకతవకలు అరికట్టండి




వెలగపూడి సచివాలయం, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాని కలిసి ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న అవకతవకలు, డూప్లికేట్ ఓట్లు, డీ రిజిస్ట్రేషన్ (తెలంగాణా), ఓటర్ల రీఎన్ రోల్ మెంట్ (ఆంధ్రప్రదేశ్) లపై వైయస్సార్ సిపి నేతలు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర మంత్రులు మేరుగ నాగార్జున, జోగి రమేష్, శాసన మండలిలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మల్లాది విష్ణు లు వెలగపూడి సచివాలయంలో ముఖేష్ కుమార్ మీనాను కలిసి ఫిర్యాదు చేశారు. డూప్లికేట్ ఓట్లు, డీ రిజిస్ట్రేషన్(తెలంగాణా) ఓటర్ల రీ ఎన్ రోల్ మెంట్ (ఆంధ్రప్రదేశ్) వల్ల ప్రజాస్వామ్యస్ఫూర్తి దెబ్బతింటోందని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైయస్సార్ సిపి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ ని కలసి ఫిర్యాదు చేసింది. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలలో ఈ డూప్లికేట్ ఓట్ల అంశం ఉందని తాము గుర్తించామని ఆ ఫిర్యాదులో పేర్కొంది. ఒకే వ్యక్తికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలలో ఓటు ఉందని వివరించారు. ఇందుకు సంబంధించి తగిన ఆధారాలను ఫిర్యాదుకు జతచేశారు. రాష్ట్ర మంత్రులు జోగి రమేష్, మేరుగ నాగార్జున, శాసనమండలిలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి, శాసనసభ్యుడు మల్లాది విష్ణులు మీనాను కలసి ఫిర్యాదు అందించారు. ఫిర్యాదు చేసిన అనంతరం మీడియాకు వాటికి సంబంధించిన వివరాలు అందించారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఒక వ్యక్తికి ఒక ప్రాంతంలోనే ఓటు ఉండాలని.అయితే ఒకే వ్యక్తికి రెండు, మూడుచోట్ల ఓటు ఉన్నట్టు తమ పార్టీ గుర్తించిందని అన్నారు. ముఖ్యంగా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ లలో రెండుచోట్ల కొందరికి ఓట్లు ఉన్నట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. ఇలాంటివి కొన్ని మేము గుర్తించామని వాటి గురించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించడం జరిగిందన్నారు. ఎన్నికలలో పోటీ చేయలేని టీడీపీ నేతలు కొందరు మాపార్టీపై రోజూ ఎల్లోమీడియాలో వార్తలు రాస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సిబ్బంది లక్షల ఓట్లు తొలగించారని ఒకరోజు, లక్షల ఓట్లు చేర్పించారని ఇంకోరోజు రాస్తున్నారని,రానున్న ఎన్నికలలో ఎలాగూ ఓడిపోతామని తెలిసే టిడిపి అనుకూల పచ్చమీడియా అలాంటి రాతలు రాస్తున్నారు. ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలని మేము మొదటి నుండి చెప్తున్నామని అన్నారు. ఇదే విషయాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. చంద్రబాబు అరెస్ట్ అయిన తర్వాత 70 రోజులు పత్తా లేకుండా పారిపోయిన లోకేష్, మంత్రులకు భయం చూపుతాడంట అంటూ ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికలలో టిడిపి ఓటమి ఖాయమని అన్నారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ సెప్టెంబర్ 2023న ఎన్నికల సంఘానికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఏపి,తెలంగాణాలలో రెండుచోట్ల 16 లక్షల ఓట్లకు పైగా ఉన్నాయని అన్నారు. వాటిని వెతికి అలా గుర్తించినవాటిని తొలగించాలని కోరామన్నారు.1950 పీవుల్స్ యాక్ట్ సెక్షన్ 17 ప్రకారం ఏ నియోజకవర్గంలోనైనా ఒక వ్యక్తికి ఒకచోట మాత్రమే ఓటుహక్కు ఉండాన్నారు.దానిప్రకారం చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. తెలంగాణాలో ఈనెల 30 వతేదీన ఎన్నికలు జరుగుతున్నాయని, అక్కడ ఓటు హక్కు వినియోగించుకుని, అక్కడ ఓట్లు క్యాన్సిల్ చేయించుకుని ఇక్కడ ఓటుహక్కు వినియోగించుకునే విధంగా చేస్తున్నారన్నారు. కొన్ని పత్రికలు,మీడియా కలసి ప్రభుత్వంపై, వైయస్సార్ సిపి పై ఎన్నికల కమీషన్ ను తప్పుదోవ పట్టించేలా ఓట్లు చేర్పిస్తున్నామని, అక్రమంగా తొలగిస్తున్నారని తప్పుడు ఫిర్యాదులు చేస్తూ వాటిని హైలెట్ చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తమకు ఆ అవసరం లేదని, నిజంగా ఆ విధంగా జరుగుతుంటే పలానా ఊర్లో జరుగుతుందనో, లేదా చేరుస్తున్నారనో ఆధారసహితంగా ఫిర్యాదు చేయాలి. అలా చెప్పలేక అభూత కల్పనలతో దుష్ప్రచారానికి ఒడిగడుతున్నారన్నారు.

# నైపుణ్యాభివృద్ధిలో కొత్త శకానికి నాంది

విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : ఉద్యోగానికి సిద్ధంగా ఉన్న యువతను ప్రోత్సహించడానికి 'ఏపీ స్కిల్ క్యాస్కేడింగ్ ఎకోసిస్టమ్'ను ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కోఆపరేషన్ (ఏపీఎస్ఎస్డీసీ)తో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తుంది. మానవ అవసరాలను తీర్చడానికి, ఆంధ్రప్రదేశ్‌ను నాలెడ్జ్ హబ్‌గా మార్చడానికి అడుగులు పడుతున్నాయి. రాబోయే పదిహేనేళ్లలో రాష్ట్రంలోని 20 మిలియన్లకు పైగా ప్రజలను లక్ష్యంగా చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. రాష్ట్రంలో 26 నైపుణ్య కళాశాలలు, 192 హబ్‌లు, 55 పరిశ్రమలు కలవు. వీరి నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చేందుకు 'స్కిల్ స్పోక్స్'గా ఏపీఎస్ఎస్డీసీతో చేతులు కలిపాయి. నైపుణ్య అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ, ప్రపంచ అగ్రగామిగా నిలపడమే దీని లక్ష్యం. స్కిల్ ఇంటర్నేషనల్ చొరవలో భాగంగా ఏపీఎస్ఎస్డీసీ విదేశాలలో నైపుణ్యం కలిగిన యువతకు అవకాశాలను కల్పిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖపట్నంలో పలు కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. వాటిలో 'ఏపీ స్కిల్స్ యూనివర్స్ అప్లికేషన్' ఒకటి ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 83 ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలు (ఐటీఐలు), 87 పాలిటెక్నిక్ కళాశాలలు, 26 నైపుణ్య కళాశాలలను పరిశ్రమ కమ్ శిక్షణా కేంద్రాలుగా ఆధునీకరించడానికి, రీబ్రాండ్ చేయడానికి రూ.100 కోట్లకు పైగా పెట్టుబడి పెడుతోంది. మన యువతను జాతీయ స్థాయిలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా పోటీపడేలా చేయడం ద్వారా వీరిని శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర, దేశ వృద్ధికి గణనీయంగా దోహదపడే పరిశ్రమల డైనమిక్ ల్యాండ్‌స్కేప్‌లో రాణించడానికి శ్రామికశక్తిని సన్నద్ధం చేసి భవిష్యత్తును నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నాయి.

# పేదల కోసం ప్రతిక్షణం పరితపిస్తున్న నేత సీఎం జగన్



కురుపాం ( పార్వతీపురం మన్యం జిల్లా), సూర్య బ్యూరో ప్రతినిధి : గిరిజన సీమలో వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రకు కనివినీ ఎరుగని రీతిలో అఖండ ఆదరణ లభించింది. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గంలో అడుగుపెట్టిన బస్సుయాత్రకు అడుగడుగునా ప్రజలు నీరాజనం పలుకుతూ స్వాగతించారు. కురుపాం నియోజకవర్గ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనలను పరిశీలించి, లబ్ధిదారులతో నేతలు ముచ్చటించారు. అనంతరం కురుపాం పట్టణం నడిబొడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ఉప ముఖ్యమంత్రులు పీడిక రాజన్నదొర, బూడి ముత్యాల నాయుడు, వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ వై వీ సుబ్బారెడ్డి, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, అరకు ఎంపీ గొట్టేటి మాధవి, కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీ వాణి, ఎమ్మెల్యేలు అలజంగి జోగారావు, కళావతి, శంబంగి చిన అప్పల నాయుడుతో పాటుగా పలువురు హాజరయ్యారు.

**పేదల కోసం ప్రతిక్షణం పరితపిస్తున్న నేత సీఎం జగన్ : డిప్యూటీ సీఎం బూడి**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ పేదవాడి ముఖంలో చిరునవ్వు, ఆనందం చూడాలనే ఆలోచనలతో పుట్టిందే వైఎస్సార్ సీపీ అని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసారని, జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత డ్వాక్రా మహిళలకు, రైతుల రుణాలము మాఫీ చేయడంతో పాటుగా స్కూల్ పిల్లల తల్లులకు అమ్మఒడి పేరుతో డబ్బును ఖాతాలో జమ చేస్తున్నారని, అలాగే వృద్ధులకు పెన్షన్ మొత్తాన్ని రూ. 2700 పెంపు చేసారని, రానున్న జనవరి నుంచి రూ. 3 వేల రూపాయులు అందజేయనున్నారన్నారు. నాడు – నేడు పథకం ద్వారా ఒకటో తరగతి నుంచి ఇంగ్లీషు మీడియంలో బోధన చేయడంతో పాటుగా అత్యాధునిక వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా తీర్చి దిద్దారని గుర్తు చేశారు. ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులకు వసతి దీవెన, విద్యా దీవెన వంటి పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని వెల్లడించారు. పేదల కోసం ప్రతిక్షణం పరితపిస్తున్న నేత జగన్ మాత్రమేనని గుర్తు చేసారు.

**పొత్తులతో మాయగాళ్లు వస్తున్నారు.. జాగ్రత్త, అప్పుడు చేసిన మోసాలను గుర్తు చేసుకోండి : డిప్యూటీ సీఎం రాజన్న దొర**

ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మాట్లాడుతూ రూ. 1600 కోట్లు విలువ చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఈ కురుపాం నియోజకవర్గ పరిధిలో చేపట్టామని, అభివృద్ధిపై చర్చకు రావాలని తెలుగుదేశం పార్టీకి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి సవాల్ చేస్తున్నా సరే ముందుకు రాకుండా తోక ముడుస్తున్నారన్నారు. గతంలో చెప్పిన పనులు చేయకుండా మోసం చేసిన చంద్రబాబు, ఇప్పుడు కొత్త హామీలు ఇస్తూ ముందుకు వస్తున్నారని, అవి నమ్మితే ప్రజలు నట్టేట మునిగినట్లేనని హెచ్చరించారు. రూ. 87,600 కోట్లకు రైతు రుణ మాఫీ అని చెప్పి కేవలం 1700 కోట్లు మాత్రమే చంద్రబాబు మాఫీ చేసి మోసాడని, ఇదే రీతిలో డ్వాక్రా మహిళలను ముంచాడని వివరించారు.

## అల్లూరి జిల్లాలో అక్రమ బాక్సైట్ మైనింగ్ మాఫియా




అల్లూరిజిల్లా ( పాడేరు ), సూర్య బ్యూరో ప్రతినిధి : అల్లూరి జిల్లా లో అక్రమ బాక్సైట్ మైనింగ్ మాఫియా జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. బుధవారం అల్లూరిజిల్లా పాడేరులో పర్యటించారు. పాడేరులో నిర్మాణంలో ఉన్నా మెడికల్ కాలేజీ, 516 హైవేని పరిశీలించారు. పాడేరు కుమ్మరిపుట్టులో కల్తీమందు తాగి మరణించిన రాజారావు కుటుంబాన్ని పరామర్శించారు. అల్లూరిజిల్లాలో మూడు నియోజక వర్గాల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం బీజేపీ అన్నివిధాలా వనరులను అందిస్తుందన్నారు. బీజేపీ ఆదివాసుల అభివృద్ధి కోసం మెడికల్ కాలేజీలు హైవేలు, గిరిజన యూనివర్సిటీ , ట్రైబల్ మ్యూజియం నిర్మిస్తుందని చెప్పారు. ప్రధానమంత్రి ఆవాసయోజన కింద గిరిజనులకు ఇళ్లను నిర్మిస్తుందని తెలిపారు. చనిపోయిన వారిపేరు మీద భూములు రిజిష్టర్ చేసి వైసీపీ నాయకులు కుంబ రవిబాబు అక్రమమైనింగ్ చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ పర్యాటక రంగాన్ని బాగా అభివృద్ధి చేయొచ్చు , కానీ సంబంధిత మంత్రి ఏం చేస్తున్నారో తెలియడం లేదన్నారు. బీజేపీ అన్ని నిధులను ఏపీకి అందిస్తుంది కానీ వైసీపీ ప్రభుత్వం ఇస్తున్నట్లు అబద్ధం చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. పాడేరు మెడికల్ కాలేజీకి 370 కోట్లను కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని, కానీ జగన్ ప్రభుత్వం స్థలం మాత్రమే ఇచ్చి అంత తానే చేసినట్లు గొప్పలు చెబుతోందని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వం కేవలం స్టిక్కర్లకు మాత్రమే పరిమితమైందన్నారు. కేంద్ర పథకాలకు స్టికర్లు వేసుకొని వైసీపీవీగా గొప్పలు చెప్పుకుంటున్నారని దగ్గుపాటి పురందేశ్వరి పేర్కొన్నారు.

## అక్రమ ఇసుక మైనింగ్‌లో వాటాలు



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇసుక దోపిడీకి దళితులు బలవుతున్నారని మాజీ మంత్రి కే.ఎస్ జవహర్ విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఇసుక ర్యాంప్ బాట నీటి ట్యాంకర్‌తో తడువుతూ డ్రైవర్ దుర్గారావు గోదావరిలో పడి చనిపోయారన్నారు. అసలు ఎవరు చెబితే ఆ ర్యాంప్ తడపడానికి వచ్చి అతను ప్రాణాలు కోల్పోయాడో హోం మంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. హోంమంత్రి అమాయకంగా మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. దుర్గారావు శవానికి దండేసి రూ.3 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని, రూ.5 లక్షలు ర్యాంపు యజమాని ఇస్తాడని హోంమంత్రి చెబుతున్నారన్నారు. ఇసుక తవ్వకాలకు జేపీ వెంచర్స్ గడువు ముగిసిందని, కొత్తగా టెండర్లు పిలిచే ప్రక్రియ పూర్తవలేదన్నారు. మరి ఆ ఇసుక ర్యాంప్ యజమాని ఎవరో తెలియాలన్నారు. ఇక్కడ జరుగుతున్న అక్రమ ఇసుక మైనింగ్‌లో మంత్రి తానేటి వనితకు, సీఎంకు వాటాలున్నాయని జవహర్ ఆరోపించారు.

## తిరుమల పర్యటనకు చంద్రబాబు



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం తిరుమలలో పర్యటించనున్నారు. బుధవారం మధ్యాహ్నం 2.25 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి మధ్యాహ్నం 3.50 గంటలకు ప్రత్యేక విమానంలో తిరుపతి చేరుకోనున్నారు. సాయంత్రం 5 గంటలకు తిరుమల చేరుకుని అతిథి గృహంలో చంద్రబాబు బస చేయనున్నారు. శుక్రవారం ఉదయం చంద్రబాబు కుటుంబం శ్రీవారి దర్శనం చేసుకోనున్నారు. ఉదయం 11.30 గంటలకు రేణిగుంట ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి 12.40 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చంద్రబాబు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు ఉండవల్లి నివాసానికి చంద్రబాబు చేరుకోనున్నారు.

## మళ్లీ వచ్చేది మేమే



అనపర్తి, సూర్య బ్యూరో ప్రతినిధి : మ్యానిపెస్టోలోని సంక్షేమ పథకాలన్నీ అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో బుధవారం అంబటి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వాలు అల్లాడిపోతుంటే ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమే వెనకడుగు వేయకుండా సంక్షేమ పథకాలు అమలుచేశారు. విద్య, వైద్యం విషయంలో సీఎం చాలా స్పష్టతతో ఉన్నారు. ప్రతీ పేద విద్యార్థి కార్పొరేట్ విద్య అభ్యసిస్తున్నాడంటే కారణం సీఎం జగన్మోహన్‌రెడ్డే. వెల్‌నెస్ సెంటర్ల ద్వారా ప్రతీ గ్రామంలోనూ వైద్యం అందుబాటులోకి వచ్చిందని అంబటి తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ప్రారంభంపై ఎప్పుడు ఒక ముహూర్తమంటూ నేనెప్పుడూ చెప్పలేదు. గత ప్రభుత్వాలు చేసిన పనుల ఆధారంగా ఈ ఐదేళ్లలో పనులు పూర్తవుతాయనుకున్నాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డైరెక్టుగా వెళ్లి చూస్తే అక్కడ మొత్తం అవకతవకలే. ఏదేమైనా మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పోలవరం ప్రాజెక్టు ప్రారంభించడం ఖాయం. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు ముసుగులో టీడీపీ కోవర్టుగా ఉన్న వ్యక్తి పురంధేశ్వరి. లోకేష్ యువగళం పాదయాత్ర ఒక కామెడీ షో అని అంబటి ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్ మనవడు అన్న ఒకే ఒక్క కారణంతో రాజకీయాల్లో చెలామణి అవుతున్న వ్యక్తి లోకేష్. టీడీపీకి ఒక శనిలా దాపురించిన వ్యక్తి లోకేష్. రాష్ట్రం గురించి అవగాహన లేని ప్యాకేజ్ స్టార్ పవన్ కళ్యాణ్ అతనికి వత్తాసు పలుకుతున్నాడు.

## రుషికొండ విధ్వంసంపై విచారణ కోసం కమిటీ ఏర్పాటు

విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : రుషికొండలో జరిగిన విధ్వంసం, అక్రమాలను అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. నిపుణుడు గౌరప్పన్ ఆధ్వర్యంలో మొత్తం 5 గురు సభ్యులతో కమిటీని నియమించింది. సభ్యులుగా కోస్టల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధిని నియమించింది. ఈ అధికారుల బృందం రుషికొండను సందర్శించి నష్టం అంచనా వేయాలని కేంద్రం ఆదేశించింది. రెండు వారాల్లో ఆంధ్రప్రదేశ్‌కి వెళ్లి అంచనా వేయాలని ఆదేశించింది. కమిటీకి నెలకోజుల కాల పరిమితి విధించింది. హైకోర్టులో బుధవారం రుషికొండపై విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ న్యాయవాది దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఈ ఉత్తర్వులను పేర్కొంది.






# ఖమ్మం ఎవరి గుమ్మం?







భిన్నమైన రాజకీయాలకు వేదికగా చెప్పుకునే ఖమ్మం నియోజకవర్గంలో రాజకీయం రోజురోజుకు వేడెక్కుతోంది.. అటు ఆంధ్ర ఇటు తెలంగాణ సరిహద్దుగా ఉన్న ఖమ్మం జిల్లాలో ఎప్పుడు విభిన్నమైన తీర్పే విలువడుతుంది.. ఈ క్రమంలో తాజాగా జరిగే ఎన్నికల్లో ఎవరు పై చేయి సాధిస్తారో అన్న అంశం తీవ్ర చర్చకు దారి తీస్తోంది. నిన్న మొన్నటి వరకు బీఆర్ఎస్ లో ఉండి నేడు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇక్కడ తాజా మంత్రి వువ్వాడ అజయ్ కుమార్ తో తలపడుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఖమ్మం కేంద్రంగా ఆపరేషన్ ఆకర్ష్ మంత్రాన్ని పార్టీలు పటిస్తున్నాయి. ప్రధాన పోటీదారులుగా ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి వువ్వాడ అజయ్ కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు విమర్శనాస్త్రాలు విసురుకుంటూనే పార్టీలో చేరికలకు అమిత ప్రాధాన్యం ఇస్తున్నారు. నియోజకవర్గంలో విస్తృఎతంగా పర్యటిస్తూ ప్రత్యర్థి పార్టీలోని కీలక నాయకులను ఆకర్షించేందుకు ఇద్దరు నేతలు శక్తి వంచన లేకుండా కృఎషి చేస్తున్నారు. ఖమ్మం నియోజకవర్గంలో మూడు లక్షల పైచిలుకు ఓటర్లు ఉండగా ఎవరు గెలిచినా పదివేల మెజారిటీ మాత్రమే వచ్చే పరిస్థితి ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కారణంగా ఇక్కడ టఫ్ ఫైట్ కొనసాగనుందని పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఖమ్మంలో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వువ్వాడ అజయ్ కుమార్ మీద కాంగ్రెస్ అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వరరావు పోటీ చేస్తున్నారు. ఇంకా యర్ర శ్రీకాంత్ (సీపీఎం), మిర్యాల రామకృఎష్ణ (బీజేపీ–జనసేన కూటమి) పోటీ చేస్తున్నారు. కనుక గత ఎన్నికల కంటే ఈసారి ఖమ్మంలో వువ్వాడకు గట్టి పోటీ ఉంటుంది కనుక ఎదురీత తప్పదు.

**బీఆర్ఎస్ : వువ్వాడ అజయ్ కుమార్**

తండ్రి వువ్వాడ నాగేశ్వరరావు సీపీఐ సీనియర్ నాయకుడు. ఆయన రెండుసార్లు ఎమ్మె ల్యేగా, రెండు సార్లు ఎమ్మెల్సీగా చేశారు. ఆయన రాజకీయ వారసత్వాన్ని అందివుచ్చుకుంటూ వువ్వాడ అజయ్కుమార్ 2012లో రాజకీయా ల్లోకి వచ్చారు. నాడు వైఎస్సార్ సీపీలో చేశారు. 2012– 13 వరకు వైఎస్సార్ సీపీ జిల్లా కన్వీనర్గా బాధ్యతలు నిర్వర్తించారు. ఇదే ఏడాది ఆగస్టులో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014లో కాంగ్రెస్ పార్టీ తరవున ఖమ్మం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం బీఆర్ఎస్లో చేరారు. 2018లో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం సీఎం కేసీఆర్ క్యాబినెట్లో రాష్ట్రరవాణాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. మంత్రిగా రాజకీయాల్లో తనదైన మార్క్ చూపిస్తూ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ మన్ననలు పొందారు. ఖమ్మం నగరంతోపాటు రఘునాథపాలెం మండలాన్ని అభివృఎద్ధి బాట పట్టించారు. పార్టీ అధిష్ఠానం తాజాగా ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో స్థానాన్ని సంపాదించారు. ఖమ్మం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మరోసారి నన్ను ఆశీర్వదిస్తే.. మళ్లీ ఐదు ఏళ్ళు ఇంతకు మించి సంక్షేమం, అభివృఎద్ధి మీకు చేసి చూపిస్తానని మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి వువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. నేను మీ బిడ్డని.. మీ ఇంటి వాడిని.. స్థానికుడిని, దాని దృఎష్టిలో ఉంచుకుని గెలిపించాలని కోరారు. అభివృఎద్ధి, సంక్షేమం నాకు రెండు కళ్ళుగా చేసుకొని మీ అజయ్ అన్న మంత్రిగా కాకుండా.. ఒక పెద్ద కూలివాడిగా మీకు పని చేసిండు.. అవునా కాదా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అహంకారవూరిత రాజకీయాలకు తుమ్మల నాగేశ్వరరావు కేరాఫ్ అడ్రస్ అంటూ వువ్వాడ సైతం ప్రతి విమర్శలు గుప్పిస్తున్నారు..

**జనసేన : మిర్యాల రామకృఎష్ణ**

జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా మిరియాల రామకృఎష్ణ ఈ అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తున్నారు. బీజేపీ బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల రామకృఎష్ణ ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలకు అభివాదం చేసుకుంటూ, జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసుపై తమ అమూల్యమైన ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. జనసేన పార్టీ సిద్ధాంతాలతో కూడిన కరపత్రాలను పంచుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను మరియు జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఖమ్మం అభివృఎద్ధి అంటే ప్రధాన కూడలి చూపిస్తూ ప్రజలను మభ్యపెట్టడం కాదు , మంత్రి వువ్వాడ అజయ్ అభివృఎద్ధి జరిగి ఉంటే రమణగుట్టలో డ్రైనేజీ వ్యవస్థ ఎక్కడ వుంది , రోడ్డు వ్యవస్థ ఎక్కడ వుంది అని మిరియాల రామకృఎష్ణ విమర్శించారు. అంతే కాకుండా సామాన్య మధ్య తరగతి కుటుంబం నుండి వచ్చిన నేను ఆ మధ్య తరగతి కుటుంబం పడే భాద నాకు తెలుసు మీ కుటుంబ మనిషి గా నన్ను ఆదరించి గాజు గ్లాస్ గుర్తు పై ఓటు వేసి నన్ను గెలిపించాలి అని కోరుతున్నారు.

**కాంగ్రెస్ : తుమ్మల నాగేశ్వర్ రావు**

భిన్నమైన రాజకీయాలకు వేదికగా చెప్పుకునే ఖమ్మం నియోజకవర్గంలో రాజకీయం రోజురోజుకు వేడెక్కుతోంది.. అటు ఆంధ్ర ఇటు తెలంగాణ సరిహద్దుగా ఉన్న ఖమ్మం జిల్లాలో ఎప్పుడు విభిన్నమైన తీర్పే విలువడుతుంది.. ఈ క్రమంలో తాజాగా జరిగే ఎన్నికల్లో ఎవరు పై చేయి సాధిస్తారో అన్న అంశం తీవ్ర చర్చకు దారి తీస్తోంది. నిన్న మొన్నటి వరకు బీఆర్ఎస్ లో ఉండి నేడు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇక్కడ తాజా మంత్రి వువ్వాడ అజయ్ కుమార్ తో తలపడుతున్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరుతూ ప్రచారం సాగిస్తున్నారు. ఖమ్మం అభివృఎద్ధి, ప్రజల అవసరాలను తీర్చడానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని చెప్పారు. ఖమ్మం అభివృఎద్ధి కోసం గతం కంటే ఎక్కువగా పని చేస్తానని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ప్రజాహితమైన, ప్రజా రంజికమైన పాలన అందించాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి కాంగ్రెస్ పార్టీని గెలిపించి గిఫ్ట్ ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో అరాచక పాలన పోగొట్టడానికి ప్రజలు భాగస్వాములు కావాలని పిలువునిచ్చారు.

# మధిర మహారాజు ఎవరో?







**బీఆర్ఎస్ : లింగాల కమల్ రాజ్**

ఎనిమిదో తరగతి చదువుతున్న రోజుల్లోనే కమల్రాజు విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశించారు. సీపీఎం అనుబంధ సంఘమైన ఎస్ఎఫ్ఐలో విద్యార్థి నాయకుడిగా పనిచేశారు. సుదీర్ఘకాలం పాటు ఆ పార్టీలో వివిధశాఖల్లో పనిచేశారు. 1995లో సీపీఎం మద్దతుతో వైరా మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నికై సేవలందించారు. 2009, 2014 అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం తరవున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2015లో నాటి వైఎస్సార్ సీపీ నేత, ఎంపీ పొంగులేటి శ్రీనివాస్రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. 2015 స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 5 మే 2016న బీఆర్ఎస్లో చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మధిర బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2019 స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో జడ్పీటీసీగా గెలిచారు. అనంతరం జడ్పీ చైర్మన్ అయ్యారు. అప్పటి నుంచి జడ్పీచైర్మన్గా జిల్లాకు సేవలు అందిస్తున్నారు. తాజాగా బీఆర్ఎస్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో కమల్రాజు స్థానం సంపాదించారు. ఆయన మధిర బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

ఖమ్మం జిల్లా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజును మధిర ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించారు. ప్రస్తుతం కమల్రాజ్ నియోజకవర్గంలో విస్తృఎతంగా పర్యటిస్తున్నారు. నియోజకవర్గంలో స్థానికులు అడిగిన సమస్యలపై దృఎష్టి పెట్టి మంత్రి వువ్వాడ అజయ్ కుమార్తో నెరవేర్చేల ప్రయత్నాలు జరువుతున్నారు. గత మూడుసార్లు పోటీలో నిలిచినా ఒక్కసారి కూడ గెలవలేకపోయారు. అయితే ఈసారి బీఆర్ఎస్ అధిష్టానం అభ్యర్థిని మార్చి భట్టికి పోటిగా బలమైన అభ్యర్థిని పోటిలో దించుతుందనుకున్నారు. కాని మారిన పొలిటికల్ ఈక్వేషన్స్ నేపథ్యంలో బీఆర్ఎస్లింకు గాల కమల్ రాజే అభ్యర్థిగా దిక్కయ్యారు. అయితే నియోజకవర్గ అభివృఎద్ధి జరగాలంటే తనను ఈ సారైనా గెలిపించాలని స్థానిక ప్రజలను కోరుతున్నారు. ఈసారి మధిరలో లింగాల కమల్రాజ్ ఓటమి పాలైతే పొలిటికల్గా రాబోయే రోజుల్లో గట్టు పరిస్థితులు ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. దీంతో కమల్రాజ్ కు ఈ ఎన్నికలు డూ ఆర్ డై గా మారయన్న ప్రచారం నడుస్తుంది.

**బీజేపీ : విజయరాజు**

. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని, గవర్నర్ను అవమానించి, ఆమెను తన విధులు నిర్వహించకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఈటల రాజేందర్పై పలు ఆరోపణలు చేసి పదవి నుంచి తొలగించారని, మరి లిక్కర్ స్కాంలో ఉన్నా కవిత ను ఎందుకు పదవి నుంచి తొలగించడం లేదని ప్రశ్నిస్తూ విజయరాజు ప్రచారం జరుగుతోంది. కరెంట్ చూడాలంటే ప్లగ్లో వేలు పెట్టు అని మంత్రి వువ్వాడ అజయ్ కుమార్ తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్పై వ్యంగ్యంగా మాట్లాడారని, అసలు వ్యవసాయానికి త్రీఫేజ్ కరెంట్ ఉండాలన్న విషయం కూడా తెలియని వువ్వాడ.. అలా మాట్లాడాటం విడ్డూరంగా ఉందన్నారు

**కాంగ్రెస్ : మల్లు భట్టి విక్రమార్క**

ఎస్సీ రిజర్వ్డ్గా ఉన్న మధిర నియోజకవర్గంలో 2009లో జరిగిన ఎన్నికల్లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి శిష్యుడుగా ప్రస్తుత సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ నుండి పోటి చేసి గెలుపోందారు. ఆ తర్వాత వరుసగా జరుగుతున్న ఎన్నికల్లో భట్టి విక్కమార్కనే గెలుస్తూ వస్తున్నారు. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క.. రోడ్లు,పభ్రుత్వ నూతన కార్యాలయాలు, 100 పడకల హాస్పిటల్, జాలిముడి ప్రాజెక్టు వంటి పలు అభివృఎద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మధిర నియోజకవర్గం అభివృఎద్ధి పథంలో దూసుకెళ్లుతుంది. తెలంగాణ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా చింతకాని, మధిర మండలాలను దళిత బంధు పథకంకు ఎంపిక కావడంలో భట్టి విక్కమార్కనే కీలక పాత్ర పోషించారు. ఎంతో మంది లబ్ధిదారులకు ఉపాధి అవకాశం కల్పించారు. ఉచిత కరెంటు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్దే అని, ఆ పేటెంట్ కాంగ్రెస్ కే ఉందని మధిర అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు, కరెంటు ఉండదని పిచ్చి మాటలు మాట్లాడటం కేసీఆర్ మానుకోవాలని అన్నారు. ఏకకాలంలో లక్ష రుణమాఫీ చేయడంతో పాటు రైతులకు పావలా వడ్డీకే రుణాలు , పంట నష్టపరిహారం ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ 10 ఏండ్ల పరిపాలనలో రైతులకు ఒక్కసారైనా పంటలకు నష్ట పరిహారం ఇచ్చిందా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల బతుకులు మారాలని ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందన్నారు. కానీ, పది సంవత్సరాలుగా తెలంగాణ సంపదను బీఆర్ఎస్ పాలకులు పంచుకుతిన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తామనితెలిపారు. వ్యవసాయధారిత ప్రాంతం కావడంతో రైతు సంక్షేమ పథకాలు నుండి ఎక్కువగా లబ్ధి పొందారు. ఇవన్ని వచ్చే ఎన్నికల్లో భట్టికి మరింత ప్లేస్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# పాలేరు పీఠం కోసం నలుగురి పోరు

శాసనసభకు జరిగిన ఏ ఎన్నికల్లోన్నైనా జిల్లాలోని పాలేరు నియోజకవర్గం కీలకంగా మారింది. గత కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల్లో ముగ్గురు ఎమ్మెల్యేలను క్యాబినెట్ మంత్రులుగా అందించింది ఈ నియోజకవర్గమే. జిల్లాలో ఎక్కువగా రాష్ట్ర క్యాబినెట్లో మంత్రులుగా పనిచేసిన వారు ఇక్కడి నుంచే ఉండడం గమనార్హం. వునర్విభజన తర్వాత మొదటిసారి జరిగిన ఎన్నికల్లో రాంరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా పని చేశారు. పాలేరులో ఈసారి బిఆర్ఎస్కు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నుంచే గట్టి పోటీ ఎదురవుతోంది. పాలేరు నుంచే తమ్మినేని వీరభద్రం (సీపీఎం), నున్నా రవి కుమార్ (బీజేపీ) పోటీ చేస్తున్నారు. కనుక ఇక్కడ కూడా కాంగ్రెస్, సీపీఎంల నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్కు గట్టి పోటీ ఉంది.









**బీఆర్ఎస్ : కందాళ ఉపేందర్ రెడ్డి**

2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరవున పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. తర్వాత కొంతకాలానికి బీఆర్ఎస్లో చేరారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామికావడమంటే ఇష్టం. నిరుపేద విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పాటునందించడం, వారిని వృఎద్ధిలోకి తీసుకురావడం ప్రధాన ధ్యేయం. పాలేరు ప్రజలకు ఏం కావాలో స్థానికుడిగా తనకు తెలుసని, ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే మరింత సేవ చేస్తానని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృఎద్ధి, సంక్షేమంతో ముందుకు వెళ్తోందన్నారు. కేసీఆర్కు మూడోసారి సీఎంగా అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మవద్దన్నారు. గతంలో ఎవరూ చేయని అభివృఎద్ధి కార్యక్రమాలు చేశానన్నారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తు కు ఓటేసి తనను ఆశీర్వదించాలని కోరారు. ఎన్నిలతో సంబంధం లేదు.. ప్రజలతోనే ఉంటున్నా.. అందరికంటే భిన్నంగా తాను పనిస్తున్నాని అన్నారు. సమీకరణలు మారినా ఇక్కడ తాను లోకల్ అని ధీమా వ్యక్తం చేశారు. జనం తనతోనే ఉన్నారని అన్నారు. పాలేరులో వార్ వన్ సైడ్ అని తేల్చి చెప్పారు.

**బీజేపీ : నున్నా రవికుమార్**

నీళ్లు, నిధులు, నియామకాలు ప్రాతిపదికన సాధించుకున్న తెలంగాణలో రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ఏహామీ కూడా నెరవేర్చలేదని నున్నా రవికుమార్ ప్రచారం హోరెత్తించారు. ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే బీజేపీ వస్తేనే సాధ్యమవుతుందని బీసీని ముఖ్యమంత్రిగాప్రకటించిన బీజేపీ ద్వారా అన్నివర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. కాగా, జిల్లాలో పలువురు నేతల ఇళ్లపై జరిగిన ఐటీ దాడులతో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని నున్నా రవికుమార్ స్పష్టం చేశారు. మోదీ సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలుకావాలంటే ఇక్కడ బీజేపీ అధికారంలోకి రావాల్సి ఉందని తెలిపారు.

**కాంగ్రెస్ : పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రూ.4000ల పెన్షన్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, అర్హులైన పోడు రైతులకు పట్టాలు పంపిణీ.. వాటికి రుణాలు వచ్చేలా చేయడం, రూ.500 లకు గ్యాస్ సిలిండర్ ఇచ్చే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రాష్టంలో ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు చేరాలనేదే కాంగ్రెస్ లక్ష్యమని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామన్నారు. కల్వకుంట్ల కుటుంబం మాటలకే పరిమితమని విమర్శించారు. సంక్షేమ పథకాల పేరుతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణాన్ని తీర్చుకుందామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న లక్ష రుణమాఫీ కేవలం 18 వేల నుంచి 20 వేలు మాత్రమే అన్నారు. అదే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2 లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తామన్నారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 5 లక్షల గృఎహ నిర్మాణంకు సాయం చేస్తామన్నారు. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు.


**సీపీఎం: తమ్మినేని వీరభద్రం**

కాంగ్రెస్ పార్టీతో పొత్తు కుదరకపోవడంతో సీపీఎం ఒంటరిగా బరిలోకి దిగింది. 19 స్థానాల్లో పోటీ చేస్తోంది. పొత్తు కోసం ఇన్నాళ్లు ఎదురుచూసినా ఫలితం లేకుండా పోయింది. మాతో ప్రయోజనం లేదని కాంగ్రెస్ మమ్మల్ని వదిలేసింది. పొత్తు పెట్టుకుంటేనే కాంగ్రెస్కు నష్టమట. మాకు సీట్లు ఇస్తే ఓడిపోతామని, అదే ఆ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తే గెలుస్తారని వారి నమ్మకం. మేము పోటీ చేయడం వల్లే వారికి లాభమట. రాష్ట్రంలో కాంగ్రెస్ వుంజుకుంది. కేసీఆర్ మూడ్ మారిపోయింది. బీజేపీతో ప్రమాదం లేదని అర్థమైంది. ఈ ఎన్నికల తర్వాత సీట్లు తక్కువైతే బీజేపీ, ఎంఐఎం మద్దతు తీసుకునే పరిస్థితి ఉంది. అందుకే కమ్యూనిస్టుల అవసరం కేసీఆర్కు లేదు. అవకాశవాదంతో రాజకీయాలను మార్చారు. మూడు నినాదాలతో ప్రజల ముందుకు వెళ్తున్నట్లు ప్రకటించారు. 1. సీపీఎం అభ్యర్థులను అసెంబ్లీకి పంపించండి. 2. సీపీఎం వామపక్షాల అభ్యర్థులను బలపర్చండి. 3. బీజేపీ మతోన్మాదాన్ని అడ్డుకోవడం. అనే నినాదాలతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. తాము బరిలో లేని స్థానాల్లో బీజేపీని ఓడించగల పార్టీలకు మద్దతు ఇస్తామని అన్నారు.

# ఇల్లందులో జోరు ఎవరిది?







**బీఆర్ఎస్ : బానోత్ హరిప్రియ నాయక్**

భర్త హరిసింగ్ తొలిరోజుల్లో టీడీపీలో పనిచేశారు. ఆయన రాజకీయ వారసత్వాన్ని అందివుచ్చుకుని ఆమె భర్త వెంటే నడిచారు. 2014లో ఇల్లెందు నియోజకవర్గం నుంచి టీడీపీ తరవున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం ఆమె ఐదేళ్ల పాటు టీడీపీ ఇల్లెందు నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. సమాంతరంగా హైదరాబాద్తోపాటు పలు చోట్ల ఉన్న తమ విద్యాసంస్థలను నడిపించారు. విద్యావేత్తగా పేర్గాంచారు. 2018లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఇల్లెందు ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు సాధించి ఎన్నికల్లో గెలిచారు. ఇల్లెందు గిరిజన రిజర్వ్డ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఐ అభ్యర్థిగా పోటీచేసిన బానోత్ హరిప్రియ నాయక్ గెలుపొందారు. ఆమెకు 2907 ఓట్ల ఆదిక్యత వచ్చింది. ఇల్లెందు సిటింగ్ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ అభ్యర్ది కోరం కనకయ్యపై ఆమె విజయం సాదించారు. గతంలో కనకయ్య కూడా కాంగ్రెస్ ఐ పక్షాన గెలిచి టిఆర్ఎస్లో చేరగా, ఈసారి కూడా హరిప్రియ కూడా కాంగ్రెస్ ఐకి గుడ్ బై చెప్పి టిఆర్ఎస్లో చేరిపోయారు. తాజాగా బీఆర్ఎస్ అధిష్ఠానం ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో స్థానాన్ని సంపాదించారు. ఇల్లెందు నుంచి ఆమె బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. పార్టీ గెలువు కోసం ప్రతి ఒకరూ కృఎషి చేయాలని కోరారు. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నాయకులు నిలదీయాలని కోరారు. సబ్బండ వర్గాల ప్రజలందరికీ సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వాన్ని దింవుతాం.. అంటున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా ఒక్కటై తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

**బీజేపీ : రవీందర్ నాయక్**

ఎన్నో ఆశలతో సాధించుకున్న తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయిందన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే కేసీఆర్ బయటకు వస్తారన్నారు. రాష్ట్రంలో గిరిజన బంధు, దళిత బంధు, బీసీ, మైనార్టీలకు ఆర్థికసాయం అని మోసం చేస్తున్న బీఆర్ఎస్ సర్కారు ఇప్పటి వరకు ఎంతమందికి ఇచ్చిందో చెప్పాలన్నారు. పేపర్ లీకేజీలను చేస్తూ, పరీక్షలను వాయిదా వేస్తూ నిరుద్యోగుల ఉసురు తీస్తోందన్నారు. బెల్ట్ షావులను పెంచి యువతను మద్యానికి బానిసలుగా మారుస్తున్న బీఆర్ఎస్ సర్కారుకు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రానికి అన్ని విధాలా సహకరిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని అబాసు పాలు చేసేందుకు బీఆర్ఎస్కుట్ర పన్నుతోందని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో డబుల్ ఇంజన్ సర్కారు రావడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ : కోరం కనయ్య**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య.. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం వుచ్చుకొని తాజా ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలో దిగారు. రాష్ట్రంలో ప్రస్తుతం రౌడీ రాజకీయాలు, అరాచక పాలన నడుస్తోందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటికి స్వస్తి పలుకనుందని కాంగ్రెస్ ఇల్లెందు అభ్యర్థి, జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య తెలిపారు. పదేండ్లలో రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడిందని తెలిపారు. ఉద్యోగాలు లేక యువత కూలీలుగా మారారన్నారు. బీఆర్ఎస్ సర్కారుకు మద్యం దుకాణాలపై ఉన్న శ్రద్ధ మనుషుల జీవితాల మీద లేదని మండిపడ్డారు. అనంతరం బయ్యారం మండల కేంద్రంలోను రోడ్షో నిర్వహించారు. కాంగ్రెస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. గడపగడప కాంగ్రెస్ పేరుతో గ్రామాల్లో పర్యటిస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి వెళ్లిన కోరం కనకయ్య తన నియోజకవర్గ ప్రజలకు క్షమాపణ చెప్పారు. తెలంగాణ బిడ్డలను తెలంగాణ ప్రజలను సంక్షేమ పథకాల పేరుతో బీఆర్ఎస్ మోసం చేస్తుందన్నారు. ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చిన సీఎం కేసీఆర్...ఒక్కటి కూడా నెరవేర్చలేదని మండి పడ్డారు. గల్లిల్లో రోడ్లు వేయడం తప్పా..చేసిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్ లో ఉన్న అసమ్మతి నేతలంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని...ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడటం ఖాయమంటున్నారు కోరం కనకయ్య.

# అశ్వారావుపేటలో రథికుడెవరు?







అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, కాంగ్రెస్ తరవున జారే ఆదినారాయణ ఢీ అంటే ఢీ అంటున్నారు.నియోజకవర్గం ఆవిర్భావం తర్వాత నాలుగోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. గత మూడు ఎన్నికల్లో కాంగ్రెస్, వైసీపీ, టీడీపీ అభ్యర్థులకు పట్టం కట్టిన ఓటర్లు ఈసారి బీఆర్ఆర్కు అవకాశం ఇస్తారా? ఏపీ రాజకీయాల ప్రభావం ఎక్కువగా ఉంటే అశ్వారావుపేట అడ్డాలో ఎగిరేది ఏ పార్టీ జెండా? అనేది వేచి చూడాలి.

**బీఆర్ఎస్ : మెచ్చా నాగేశ్వర రావు**

మెచ్చా నాగేశ్వరరావుది మూడు దశాబ్దాల రాజకీయ అనుభవం. రాజకీయ రంగంలోకి ప్రవేశించిన తొలినాళ్లలో దమ్మపేట మండలం మొద్దులగూడెం సర్పంచ్గా రెండు సార్లు సేవలు అందించారు. తర్వాత టీడీపీ దమ్మపేట మండల తెలుగు యువత అధ్యక్షుడిగా, పార్టీ మండల అధ్యక్షుడిగా, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా, పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 2014లో టీడీపీ నుంచి అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి స్వల్పగా మెజార్టీతో ఓడిపోయారు. 2018లో మహా కూటమి తరవున టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. సీఎం కేసీఆర్ సమర్థ పాలనకు ఆకర్షితులై 7 ఏప్రిల్ 2021న బీఆర్ఎస్లో చేరి నియోజకవర్గ అభివృఎద్ధి కోసం పనిచేస్తున్నారు. స్థానిక సంస్థల్లో విజయం సాధించి బలంగా ఉన్న పార్టీలోకి చేరిన ఎమ్మెల్యే మెచ్చా తన మనషులను అందలమెక్కిస్తూ మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న నాయకులను, ప్రజాప్రతినిధులను అణగదొక్కే ప్రయత్నం చేసారన్న అసమ్మతి వెంటాడుతోందది. ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతి గడపకూ సంక్షేమ, అభివృఎద్ధి ఫలాలు అందజేసిన ఘనత సీఎం కేసీఆర్కే దక్కుతుందని మెచ్చా ప్రచారంచేస్తోన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు రూ.73వేల కోట్లు రైతుబంధు రైతులకు వర్తింపజేశారని, రూ.34వేల కోట్ల రుణమాఫీ నగదును రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. కొందరు విపక్ష పాలకులు అభివృఎద్ధిని చూసినా కళ్లున్న కబోదుల్లా వ్యవహరిస్తూ అభివృఎద్ధి జరగలేదనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

**జనసేన : ముయ్యబోయిన ఉమాదేవి**

జనసేన అభ్యర్థి ముయ్యబోయిన ఉమాదేవి అశ్వరావుపేటలోని శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి ప్రచారానికి శ్రీకారం చుట్టారు.

**కాంగ్రెస్ : జారే ఆదినారాయణ**

అశ్వారావుపేట లో కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం లో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ, వారి సమస్యలు తెలుసుకుంటూ, తనే స్వయంగా సమాచారాన్ని సేకరిస్తు రాసుకుంటున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు గురించి వివరిస్తు, మేనిఫెస్టో పత్రాన్ని ప్రతి ఇంటికి అందజేస్తునంనీరు జారే ఆదినారాయణ .

# వైరాలో నువ్వా నేనా అంటున్న అభ్యర్థులు






**బీఆర్ఎస్ : బానోతు మదన్ లాల్**

1985లో ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి విప్లవ రాజకీయాల్లోకి వచ్చారు. న్యూడెమోక్రసీ పార్టీ విద్యార్థి విభాగమైన పీడీఎస్యూలో సేవలు అందించారు. తర్వాత ఆ పార్టీని విడిచి కాంగ్రెస్ పార్టీ విద్యార్థి అనుబంధ సంఘంలో పనిచేశారు. 1989, 1993 సంవత్సరాల్లో పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్గా కొలువు సాధించి కూడా రాజకీయాలపై ఆసక్తితో ఉద్యోగంలో చేరలేదు. 1995-1996వ సంవత్సరంలో ఈర్లపూడి ఎంపీటీసీగా గెలుపొందారు. 1996 నుంచి 2001 వరకు, 2006 నుంచి 2011 వరకు ఈర్లపూడి సర్పంచ్గా మదన్లాల్ పనిచేశారు. 2009 వ సంవత్సరంలో ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించారు. అయితే అప్పట్లో కాంగ్రెస్ టికెట్ వచ్చినట్లు వచ్చి చివరి సమయంలో చేజారిపోయింది. దీంతో మదన్లాల్ 2009వ సంవత్సరంలో స్వతంత్ర అభ్యర్థిగా వైరా నియోజకవర్గంలో నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం వైసీపీలో చేరారు. 2014లో వైరా నుంచి వైసీపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం బీఆర్ఎస్లో చేరారు. 2018లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. తాజాగా బీఆర్ఎస్ అధిష్ఠానం ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో ఆయన స్థానం పొందారు. ఆయన వైరా నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

వైరా నియోజకవర్గంలో ఏర్పడినప్పటి నుంచి మదన్ లాల్ వరుసగా ఎన్నికల్లో పోటీ చేస్తుండటం విశేషం. 2009 సంవత్సరంలో నియోజకవర్గాల పునర్విభజనలో వైరా నియోజకవర్గం నూతనంగా ఏర్పడింది. వైరా నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి మొత్తం నాలుగు సార్లు బానోత్ మదన్ లాల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అరవై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని, ఇప్పుడు ఆరు గ్యారంటీల పేరుతో అసలు గ్యారంటీ లేని విధంగా మాట్లాడుతోందని వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్, అన్నారు. బానోతు మదన్లాల్, ఆయన వర్గీయులకు ఊహించని ఝలక్ తగిలింది. ఓ మహిళతో రాసలీలలు చేస్తున్నట్లు ఉన్న ఫోటోలు తెరపైకి వచ్చి వైరల్ అవుతూ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఓ మహిళతో అత్యంత సన్నిహితంగా ఉన్న ఫోటోలు ప్రస్తుతం అక్కడి వాట్సాప్ గ్రూపుల్లో, సోషల్ మీడియా అకౌంట్లలో చక్కర్లు కొడుతున్నాయి. అవి మార్ఫింగ్ ఫొటోలు అని ఆరోపించారు.

**జనసేన : తేజావత్ సంపత్ నాయక్**

తెలంగాణ అభివృద్ధి ఆశయ సాధన కోసం జనసేన పార్టీ కట్టుబడి ఉంటుందని, ఆంధ్ర ప్రదేశ్ పై దృష్టి సారిస్తూనే తెలంగాణ ప్రజలకు అండగా ఉండాలన్న లక్ష్యంతోనే తొలిసారి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగుతున్నామని తెలిపారు. తెలంగాణ ప్రజల కష్టనష్టాల్లో చేదోడువాదోడుగా ఉంటామన్నారు. తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసిన 1200 మంది పైచిలుకు తెలంగాణ యువత, విద్యార్థుల గౌరవార్థం హోంరూల్ పాటించాలన్న ఆలోచనతోనే దశాబ్దంపాటు ఇక్కడ పోటీకి దూరంగా ఉన్నట్టు తెలిపారు.

**కాంగ్రెస్ : మాలోత్ రాందాస్ నాయక్**

సీటును పొత్తులలో భాగంగా తమకేకేటాయించాలని సిపిఎం కోరింది. పొత్తులు కుదరకపోవడంతో బుధవారం రాందాస్ నాయక్ టికెట్ కేటాయించారు. బీఆర్ఎస్ నోట్ల కట్టల సంచులు కాంగ్రెస్ విజయాన్ని ఆపలేవని, కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే మనందరి లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. చెప్పిన మాటలు చెప్పకుండా ప్రజలకు మాయ మాటలను చెప్పి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపటమే మనందరి లక్ష్యమన్నారు. ఇందుకోసం జిల్లాలోని సీనియర్ నాయకులతో పాటు ప్రతి కాంగ్రెస్ నాయకుడిని, కార్యకర్తను, అభిమానిని కలువుకుని పోతానన్నారు . భట్టి విక్రమార్క అనుచరుడిగా మాలోత్ రాందాస్ నాయక్.. వైరాలో విస్తృతంగా పర్యటిస్తున్నారు.

**సీపీఐ(ఎం)అభ్యర్థి భూక్యా వీరభద్రం**

డబ్బు రాజకీయాలు, అవకాశవాద రాజకీయాలు, ఫిరాయింపు రాజకీయాలను ఓడించాలని, ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని, సీపీఐ(ఎం)కు ఓటు వేస్తే ప్రజాస్వామ్యం గెలుస్తుందని సీపీఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి ముఖ్య వీరభద్రం ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ప్రజా సమస్యల గురించి మాట్లాడే వారు ఎవరూ, పరిష్కరించాలని ప్రభుత్వాలను నిలదీసే వారు ఎవరూ, అభివృద్ధి కోసం ప్రభుత్వాలను ప్రశ్నించే వారు ఎవరూ అని ఆలోచించి ఓటు వేయాలి కోరారు. వైరా ప్రజలు ప్రజలందరి ఇచ్చిన తీర్పుకు భిన్నంగా ప్రజల అభిప్రాయాలను, ఆలోచనలను, ఆకాంక్షలను మోసం చేసి పార్టీలు ఫిరాయించిన వాళ్లు మళ్లీ పోటీ చేస్తున్నారని పార్టీలు పిరాయించిన వాళ్ళకు ఓటేద్దామా ? గెలిచిన, ఓడిన సీపీఐ(ఎం) పార్టీలోనే ఉన్న అభ్యర్థికి ఓటేద్దామా అని చైతన్యవంతమైన వైరా ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే మళ్ళీ ఐదు సంవత్సరాలు అదే పార్టీలో ఉంటారని గ్యారంటీ లేదని, గ్యారెంటీ లేని వాళ్లను గెలిపిస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తారా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం, దమ్ము సీపీఐ(ఎం) పార్టీకి మాత్రమే ఉందని తెలిపారు.

# భద్రాచలం బాణీ మార్చేనా?





**బీఆర్ఎస్ : తెల్లం వెంకట్రావ్**

: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుడిగా తొలినాళ్లలో ఉన్న డాక్టర్ తెల్లం వెంకట్రావు 2014లో అధికారికంగా ప్రభుత్వ వైద్య వృత్తికి రాజీనామా చేసి మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ తరఫున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం బీఆర్ఎస్లో చేరి పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2018లో బీఆర్ఎస్ తరఫున భద్రాచలం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత బీఆర్ఎస్లో కొంతకాలం కొనసాగారు.. భద్రాచలం అసెంబ్లీ టికెట్ ఆశించే ఆయన కాంగ్రెస్ లో చేరారు. కానీ ఆ ఆశ నెరవేరేలా లేదు. సిట్టింగ్ ఎమ్మెల్యేకే కాంగ్రెస్ టికెట్ ఇస్తుందని తెలిపోవటంతో ఆయన మళ్లీ వెంటనే బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో చేరారు. తాజాగా బీఆర్ఎస్ అధిష్ఠానం ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో తెల్లం స్థానం సంపాదించారు. ఆయన భద్రాచలం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్నారు. అయితే భద్రాద్రి బీఆర్ఎస్ను కోవర్టుల భయం వెంటాడుతోంది. ఎవరు తమ వారు, ఎవరు బయటి వారో అర్థం కాని పరిస్థితిలో బీఆర్ఎస్ అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. పలువురు వెంకట్రావు చేరికను స్వాగతిస్తుండగా మరికొందరు వ్యతిరేకిస్తూ అధిష్టానానికి ఫిర్యాదులు సైతం వెల్లు వెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా సరైన కారణాలు లేకుండా వ్యక్తిగతమైన, ఆర్థిక పరమైన ప్రయోజనాల కోసం. స్థిరత్వంలేని రాజకీయాలు చేసే తెల్లం వెంకట్రావ్ ఇష్టారాజ్యంగా పార్టీని వదలడం, తిరిగి రావడం చేస్తూ ఉండటాన్ని భద్రాచలం నియోజకవర్గం పరిధిలోని మెజారిటీ మండలాల్లో బీఆర్ఎస్ శ్రేణులు వ్యతిరేకిస్తున్నాయి. గతంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శిలాంటి పదవులను ఇచ్చి సముచితమైన గౌరవాన్ని కట్టబెట్టిన కూడా పొంగులేటి వెంట చెప్పాపెట్టకుండా వెళ్లి ఆయనతోపాటు పార్టీని, అధిష్టానాన్ని వ్యతిరేకించిన తెల్లంను తిరిగి పార్టీలోకి తీసుకునే ముందు నియోజకవర్గం నేతలు అధిష్టానానికి గుర్తురాలేదా అనే ప్రశ్నలు నియోజకవర్గంలోని మెజారిటీ మండలాల నాయకత్వం నుండి వ్యక్తం అవుతున్నాయి. దాదావు అన్ని మండలాలకు సంబంధించిన అధ్యక్షులు తెల్లం చేరికపై నిరుత్సాహంతోనే ఉన్నారనే ప్రచారం భద్రాచలం నియోజకవర్గం వినిపిస్తోంది. పార్టీ అభివృద్ధి కోసం దశాబ్దాలుగా శక్తి వంచనలేకుండా పనిచేస్తున్న అర్హులైన నేతలు పార్టీలో ఉన్నప్పటికీ.. వారిని కాదని తెల్లం వెంకట్రావుకు ఎంఎల్ఏ టిక్కెట్ ఇవ్వడంతో నియోజకవర్గంలోని ఏజెన్సీ మండలాల్లో నిరసనలు వ్యక్తమవుతోంది.

**బీజేపీ : కుంజా ధర్మ :** అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం బీజేపీ అభ్యర్థిగా మాజీ జెడ్పీటీసీ, దివంగత కుంజా సత్యవతి భర్త కుంజా ధర్మా పేరు ఖరారైంది.. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా 2009లో విజయం సాధించిన ఆయన భార్య కుంజా సత్యవతి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా వున్నారు. ఆమెకు సీటు ఖాయం అనుకుంటున్న సమయంలో ఇటీవల ఆమె మృతిచెందారు. ఆమె మరణంతో ధర్మాను అభ్యర్థిగా ప్రకటించారు. సీపీఎం పార్టీలో రాజకీయ ప్రయాణం ప్రారంభించిన ధర్మా ఆ పార్టీలో పలు కీలక పదవులు నిర్వర్తించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో, ప్రస్తుతం బీజేపీలో వున్నారు. కుంజా ధర్మా వయస్సు 58ఏళ్లు. ఇంటర్ మీడియట్ వరకు చదివిన ఆయన 1980 నుంచి 94 వరకు సీపీఎం అనుబంధ సంఘాలైన ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐల్లో పనిచేశారు. 1994 నుంచి 2000 ఏడాది వరకు ఆల్ ఇండియా అగ్రికల్చర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా, 2001 దుమ్ముగూడెం జెడ్పీటీ సీగా, 2006 నుంచి 2008 వరకు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారు.

**కాంగ్రెస్ : పొదెం వీరయ్య :** బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో పై భద్రాచల శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య తీవ్ర విమర్శలు చేశారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే, కాంగ్రెస్ పార్టీ అధి నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ సమక్షంలో తెలంగాణ ప్రజలకు ఉపయోగకరమైన ఆరు హామీలను విడుదల చేసినప్పుడు సీఎం కేసీఆర్, మంత్రులు, బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీవి మోసపూరిత హామీలని అన్నారు. అవి అమలుకు నోచుకోవటం సాధ్యం కాదని మాట్లాడారని, కేసీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలనే కాపీ కొట్టడం సిగ్గుచేటని ఆయన అన్నారు. పదేళ్లలో సీఎం హోదాలో కేసీఆర్ ఇచ్చిన హామీలు తెలంగాణలో అమలు చేయడానికి దిక్కులేదు, కొత్త పథకాలతో ఏదో చేస్తానంటూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ హామీలను కాపీ కొట్టిన సీఎం కేసీఆర్ కాంగ్రెస్ పార్టీకి భయపడ్డాడని, ఎన్నికల ముందే ఆయన ఓటమిని ఆయనే ఒప్పుకున్నాడని అన్నారు. తెలంగాణ పేద ప్రజలను అన్యాయంగా దోచుకున్న సొమ్ముతోనే జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుదామని వెళ్లి టీఆర్ఎస్ పార్టీ బోర్లా పడిందని, రాబోవు ఎన్నికల్లో ఓటమి తప్పదని భయంతోనే ప్రతిపక్ష హామీలను కాపీ కొట్టే నీచ రాజకీయాలకు తెర లేపారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ నాయకులు తలకిందులుగా తపస్సు చేసిన తెలంగాణ ప్రజలు వారిని నమ్మరని, డిసెంబర్ మూడో తారీకు వెలువడే తెలంగాణ అసెంబ్లీ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే మరోసారి కూడా భద్రాచలం ఓటర్లు వీరయ్య వైపే మొగ్గు చూపుతున్నారని వివిధ సర్వేల ద్వారా తెలుస్తోంది

# పినపాక పీఠం దక్కేదెవరికి?





**బీఆర్ఎస్ : రేగా కాంతారావు**

రేగా కాంతారావు విద్యార్థి దశలో రాజకీయాల్లోకి ప్రవేశించారు. కాంగ్రెస్ పార్టీలో చేరి క్రియాశీలక కార్యకర్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. నాటి ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ చందాలింగయ్య దొర శిష్యుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. 18 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీ యువజన విభాగంలో పనిచేసి తర్వాత పార్టీ కరకగూడెం మండల అధ్యక్షుడిగా కొనసాగారు. 2009లో పినపాక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మహాకూటమి తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతూనే మరోవైపు గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేశారు. 2014లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీటు ఇవ్వలేదు. తర్వాత ఆయన టీపీసీసీ జనరల్ సెక్రటరీగా, పార్టీ వరంగల్ జిల్లా జనరల్ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం కొద్దిరోజులకు బీఆర్ఎస్లో చేరారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆయనకు ప్రభుత్వ విప్తోపాటు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడి పదవులు ఇచ్చారు. అప్పటి నుంచి ఒకవైపు ఎమ్మెల్యేగా కొనసాగుతూనే నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతూ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తూ, ప్రభుత్వ విప్గానూ రేగా సేవలందిస్తున్నారు. దేశంలోనే సంక్షేమానికి చిరునామా తెలంగాణ రాష్ట్రం అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. కేసీఆర్ సీఎం పదవి చేపట్టాక ప్రతీ ఇంటికీ ఒక పథకం చేరిందన్నారు. అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. ఈసారి బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావును గెలిపిస్తే, తానే స్వయంగా భద్రాచలం పై దృష్టి సారించి వందశాతం అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్రం సింగరేణి సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రంలోని బీజేపీ సర్కార్ కుట్ర పన్నుతుందని, దసరా బుల్లోళ్లు, సంక్రాంతి గంగిరెద్దులు మీ వద్దకు ఓట్ల కోసం వస్తాయని, ఎన్నికల తర్వాత పెట్టె, బేడా సర్దుకుని వారి ఊళ్లకు వెళ్లాల్సిందేనని ఎద్దేవా చేశారు. భద్రాచలంలో గోదావరి వరదల శాశ్వత నివారణ కోసం రూ. 2,200కోట్లతో యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉందన్నారు. గొత్తికోయలకు ఎస్టీ సర్టిఫికేట్ల కోసం గిరిజన సంక్షేమశాఖ ద్వారా కేంద్రానికి సీఎం లేఖ పంపించారని తెలిపారు. కార్యకర్తలు, లీడర్లు ఈగోలకు పోకుండా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. మరో 30 ఏళ్ల పాటు తాను రాజకీయాల్లో కొనసాగుతానని, ప్రతీ లీడర్కు రాజకీయ భవిష్యత్తు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

**బీజేపీ : పోడియం బాలరాజు**

పినపాక నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ పినపాక నియోజకవర్గం అభ్యర్థి పోడియం బాలరాజు పిలువునిచ్చారు. గతంలో గెలుపొందిన ఇద్దరు అభ్యర్థులు పార్టీలు మార్చి అభివృద్ధి చేయలేదన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఇంకా రవాణా సౌకర్యం మెరుగు పడలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను బీఆర్ఎస్ తన ఖాతాలో వేసుకుని ప్రచారం చేస్తుందని, కేంద్ర నిధులతోనే అనేక సంక్షేమ పథకాలు చేశారని అన్నారు. పినపాక నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారం ఖాయమని, ఏ గ్రామం వెళ్లినా ప్రజలు భారతీయ జనతా పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు.

**కాంగ్రెస్ : పాయం వెంకటేశ్వర్లు**

కాంగ్రెస్ పార్టీతోనే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, : కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని పినపాక కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. పదేండ్లుగా బీఆర్ఎస్ సర్కారు ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున గెలిచి అభివృద్ధి పేరుతో అధికార పార్టీలో చేరిన స్థానిక ఎమ్మెల్యే భూకబ్జాలు, ఇసుక దందాలు, సెటిల్మెంట్లు చేయడం తప్ప నియోజకవర్గాన్ని డెవలప్ చేయలేదని ఆరోపించారు. ఈసారి తనను గెలిపిస్తే పినపాక నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పై వ్యతిరేకత పెరిగిందని, జనం కాంగ్రెస్ ను ఆదరిస్తున్నారని అన్నారు. బోయేది మన కాంగ్రెస్ ప్రభుత్వం అని, సమస్యలన్నీ పరిష్కారమైతాయన్నారు.

# సత్తుపల్లిలో సత్తా చూపించేదెవరు?





**బీఆర్ఎస్ : సండ్ర వెంకట్ వీరయ్య**

అత్యంత నిరుపేద కుటుంబంలో పుట్టిన సండ్ర వెంకటవీరయ్య విద్యార్థి దశలోనే సీపీఎం అనుబంధ విద్యార్థి సంఘమైన ఎస్ఎఫ్ఐకి ప్రాతినిధ్యం వహించారు. ఇదే పార్టీ యువజన సంఘమైన డీవైఎఫ్ఐలో కీలక నేతగా పనిచేశారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిగా జిల్లాలో ఆయనకు గుర్తింపు ఉన్నది. 1994లో పాలేరు నుంచి సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అనంతరం సీపీఎంను వీడి టీడీపీలో చేరారు. ఆ పార్టీ నుంచి వరుసగా 2009, 2014, 2018లో ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించారు. ఈకాలంలోనే రెండుసార్లు తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి సభ్యుడిగా పనిచేశారు. 2018లో ఎమ్మెల్యేగా గెలిచిన కొద్దిరోజులకు బీఆర్ఎస్లో చేరారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారు. నిరుద్యోగ యువతకు బీఆర్ఎస్ ప్రభుత్వం భరోసాగా ఉంటుందని సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అన్నారు ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. నన్ను మరోసారి ఆశీర్వదించండి, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధితో ముందుకెళ్దామని సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. చేసిన పనిని కరపత్రాల ద్వారా ప్రతిఒక్కరికీ తెలియజేసిన ఘనత కూడా నాదే అన్నారు. ఇప్పుడు వస్తున్న కొత్త శక్తులు కల్లబొల్లి మాటలు చెబుతున్నారు. కానీ అభివృద్ధి పనులు గురించి మాత్రం చెప్పడం లేదని, వారు చేయాల్సిన అభివృద్ధి ఇక్కడ ఏమీ లేదని అర్థమవుతుందన్నా రు.

**బీజేపీ : నంబూరి రామలింగేశ్వర రావ్**


బీజేపీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వర రావు బుధవారం సత్తుపల్లి నియోజవర్గంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. గడప గడపకు బిజెపి కార్యక్రమం సందర్భంగా ఓటర్లను కలుసుకున్నారు. కమలం గుర్తుపై ఓటు వేసి మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. పంచాయతీల సమగ్రాభివృద్ధి కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులు సమకూర్చుతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో జరిగే ప్రతి పని కేంద్రం నిధులతోనే సాగుతున్నాయని గుర్తు చేశారు. కాషాయ జెండా విజయంతోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ నినాదంతో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం బిజెపి కృషి చేస్తుందన్నారు. కమలం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**కాంగ్రెస్ : మట్టా దయానంద్ రాగమయి**

కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రముఖ వైద్యురాలు డాక్టర్ మట్టా రాగమయి బరిలో ఉన్నారు. తొలుత మట్టా దయానంద్ విజయ్కుమార్ బరిలో ఉన్నప్పటికి మహిళా కోటాలో ఆయన సతీమణికి టికెట్ దక్కింది. సత్తుపల్లి కాంగ్రెస్ టికెట్ కోసం చాలా మంది బరిలో నిలిచినప్పటికి మట్టా రాగమయి వైపే అధిష్టానం మొగ్గు చూపింది. బీఆర్ఎస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ఓటర్లను కులమతాలుగా విడగొట్టి ప్రలోభాలకు గురి చేసే కుట్ర చేస్తోందని, దీనిని ప్రజలు తిప్పికొట్టాలని కాంగ్రెస్ నేతలు డాక్టర్ మట్టా రాగమయి, దయనంద్ పిలువునిచ్చారు గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గంలో సంప్రదాయ కాంగ్రెస్ ఓటు బ్యాంకు అధికంగా ఉండడంతో తాను విజయం సాధిస్తానని రాగమయి ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కొత్తగూడెంలో చతుర్ముఖ పోరు ఆసక్తికరం



**బీఆర్ఎస్ : వనమా వెంకటేశ్వర రావు**

వనమా వెంకటేశ్వరరావుకు రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. 1971లో కాంగ్రెస్ పార్టీలో చేరి అనేక పదవులు అలంకరించారు. అనేకసార్లు పాల్వంచ సర్పంచ్గా గెలిచి సేవలు అందించారు. కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగిన ఆయన 1989, 2004, 2009 ఎమ్మెల్యేగా గెలిచారు. 2008, 2009లో నాటి ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి క్యాబినెట్లో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రిగా పనిచేశారు. 2010, 2014లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2018 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జలగం వెంకటరావుపై విజయం సాధించారు. అనంతరం ఎమ్మెల్యే వనమా బీఆర్ఎస్లో చేరారు. ప్రస్తుత ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.

**జనసేన : లక్కినేని సురేందర్**

బిజెపి బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి లక్కినేని సురేందర్ గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్నారు పవన్ అభిమానులు. అలాగే తెలంగాణ ఎన్నికల్లో భాగంగా ఇవాళ కొత్తగూడెంలో ప్రచారం నిర్వహించారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన సనాతన ధర్మం - సోషలిజం రెండిటినీ పక్కపక్కన నడపగలిగేది జనసేన మాత్రమే అని చెప్పారు. ఈ ఎన్నికల్లో జనసేన - బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆంధ్రాలో రౌడీలను, గూండాలను ఎదుర్కొంటున్నాను అంటే దానికి తెలంగాణ పోరాట స్ఫూర్తే కారణమని పునరుద్ఘాటించారు.

**సీపీఐ : కూనంనేని సాంబ శివరావు**

10 సంవత్సరాలుగా దేశప్రజలను, దేశాన్ని అనేక విధాలుగా మోడీప్రభుత్వం ముప్పతిప్పలు పెడుతుందని అటువంటి ప్రభుత్వాన్ని తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ధరల పెరుగుదలతో ప్రజలు అల్లాడుతున్నా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ప్రజల సొమ్మును కార్పోరేట్ శక్తులకు మోడీ దోచిపెడుతున్నాడని వారి బాగోగులు తప్ప ప్రజల ఇబ్బందులు మోడీకి పట్టవన్నారు. రాష్ట్రంలో నియంత పాలన సాగుతుందని, కెసిఆర్ కుటుంబం తప్ప తెలంగాణలో ఏపేదకుటుంబం ఆర్థికంగా ఎదగలేదన్నారు. అటువంటి బీఆర్ఎస్ పార్టని సైతం తెలంగాణలో బందపె ట్టాలని పిలుపునిచ్చారు.

**ఇండిపెండెంట్ ... జలగం వెంకటరావు**

తెలంగాణ ఆవిర్భావం తర్వాత బీఆర్ఎస్ పార్టీ తొలిసారి రాష్ట్రంలో పోటీ చేసినప్పుడు 2014 ఎన్నికల్లో జలగం వెంకట్రావు కొత్తగూడెం నియోజకవర్గం నుంచి గొలిపొందిన ఏకైక ఎమ్మెల్యేగా చరిత్రలో నిలిచారు. ఆ తర్వాత 2018 లో వెంకట్రావుపై గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు టీఆర్ఎస్ లో చేరడంతో జలగం వెంకట్రావు రాజకీయ అయోమయ పరిస్థితిల్లో పడ్డారు. తాజాగా కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నారు జలగం వెంకటరావు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన జలగం వెంకట్రావు ప్రధాన పార్టీల అభ్యర్థులకు గుబులు పుట్టిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొనసాగిన ఆయన టికెట్ ఆశించి భంగపడ్డారు. సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు అవకాశం దక్కడంతో వెంకట్రావు చివరి దశలో కాంగ్రెస్ పార్టీ లో టికెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు చేశారు. సిపిఐతో పొత్తులో భాగంగా కొత్తగూడెం స్థానాన్ని సిపిఐకి కేటాయించడంతో కాంగ్రెస్ లోనూ జలగంకు చుక్కెదురైంది. దీంతో అనివార్య స్థితిలో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి నిలిచారు. వెంకటరావుకు ఎన్నికల అధికారులు సింహం గుర్తు కేటాయించారు. జలగం పోటీతో తాజాగా ఆ స్థానంలో నెలకొన్న రాజకీయ పరిణామాలు ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో కలవరం పుట్టిస్తున్నాయి. బీఆర్ఎస్ తరఫున సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పోటీ చేస్తుండగా.. కాంగ్రెస్, సిపిఐ పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా కూనంనేని సాంబశివరావు బరిలో నిలిచారు. తొలుత ఇద్దరి మధ్య ప్రధాన పోటీ నెలకొంటుందని అందరూ భావించగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి దిగిన జలగం వెంకట్రావు వారిద్దరి గెలుపోటములను ప్రభావితం చేసే పరిస్థితులు నెలకొన్నాయి. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న జలగం వెంకట్రావుకు తెలుగుదేశం పార్టీ మద్దతుగా నిలిచింది. జలగం పోటీ నేపథ్యంలో కొత్తగూడెం స్థానంలో త్రిముఖ పోటీ నెలకొంది. ఫలితంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు అవకాశాలపై నీలి నీడలు అలముకున్నాయి. బీఆర్ఎస్ తో పాటు గతంలో కాంగ్రెస్ లోనూ ఆయన పనిచేసిన అనుభవం కలిగి ఉండడంతో ఇరు పార్టీలకు ఆయన నష్టం కలిగించే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఎవరు గట్టెక్కినా స్వల్ప ఆదిత్యంతోనే గెలుస్తారన్న అంచనాలు కనిపిస్తున్నాయి.

# మార్చి 8న డబుల్ ఇస్మార్ట్ 100



డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, ఉస్తాద్ రామ్ పోతినేని వారి మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ 'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్లో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ముంబైలో జరుగుతున్న షూటింగ్ లో ప్రధాన తారాగణం పాల్గొంటుంది. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రను పోషిస్తున్న ఈ చిత్రంలో కొందరు ప్రముఖ నటీనటులు కూడా ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. సినిమా విడుదల తేదీలో ఎలాంటి మార్పు ఉండదని మేకర్స్ మరోసారి స్పష్టం చేశారు. 'డబుల్ ఇస్మార్ట్' మార్చి 8, 2024న మహా శివరాత్రికి ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీని స్పష్టం చేయడానికి మేకర్స్ వందరోజుల కౌంట్ డౌన్ పోస్టర్ను విడుదల చేశారు. పోస్టర్ రామ్ పోతినేనిని ట్రెండీ హెయిర్డో, షేడ్స్ ధరించి సూపర్ స్టైలిష్ ఇంకా మ్యాసీవ్ అవతార్లో ప్రజెంట్ చేసింది. షర్టు, జీన్స్తో జాకెట్ ధరించి, తుపాకీని పట్టుకొని టెర్రిఫిక్ గా కనిపించారు రామ్. అతని వెనుక చాలా వెపన్స్ ఉన్నాయి. సినిమాలో మనం చూడబోతున్న మాస్, యాక్షన్ వైబ్ ని పోస్టర్ సూచిస్తుంది. ఇస్మార్ట్ శంకర్తో సహా పలు చిత్రాలలో పూరీ జగన్నాథ్కు సెన్సేషనల్ మ్యూజిక్ అందించిన మెలోడీ బ్రహ్మ మణిశర్మ 'డబుల్ ఇస్మార్ట్'కు సంగీతం అందిస్తున్నారు. రామ్,పూరి జగన్నాథ్ డెడ్లీ కాంబినేషన్లో డబుల్ ఇస్మార్ట్ చిత్రాన్ని పూరీ కనెక్ట్స్ బ్యానర్పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మిస్తున్నారు.

# రజాకార్ పోతుగడ్డ మీద.. సాంగ్ లాంచ్

బాబీ సింహా, వేదిక, అనుష్య త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే నటీనటులుగా సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణ రెడ్డి నిర్మిస్తోన్న చిత్రం రజాకార్. మంగళవారం ఈ సినిమా నుంచి పోతుగడ్డ మీద... సాంగ్ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో..ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పోతిరెడ్డి అంజిరెడ్డి, డైరెక్టర్ యాటా సత్యనారాయణ, అనుష్య త్రిపాఠి, ప్రొడక్షన్ డిజైనర్ తిరుమల తిరుపతి,





సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో, కొరియోగ్రాఫర్ స్వర్ణ,లిరిక్ రైటర్ సుద్దాల అశోక్ తేజ, బాబీ సింహ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా... డైరెక్టర్ యాటా సత్యనారాయణ మాట్లాడుతూ సుద్దాల హనుమంతు, జానకమ్మ వంటి పోరాట యోధుల ఉగ్గు పాటలతో పెరిగాం. సినిమా తీస్తున్నంతసేపు కళ్లలో ఎమోషన్, గుండెల్లో ఆవేశం వరదలై పారుతుంది. ఈరోజు స్టేజ్పై సుద్దాల అశోక్ తేజగారు, భీమ్స్ గారు కావాలనే ఎమోషనల్ కాలేదు. మా పూర్వీకుల చరిత్రలో అంత ఆవేదన నిండి ఉంది. నేను సుద్దాలగారికి నెరేషన్ ఇచ్చినప్పుడు రాస్తారో రాయోరోనని అనుకున్నా. కానీ ఆయన నా ఎమోషన్ని అర్థం చేసుకుని పాటను రాసి వచ్చి ఆఫీసుకి వచ్చి పాడి వినిపించారు. అలాగే భీమ్స్ గారు పాడిన పాట వింటే పోతుగడ్డ మీద పుట్టిన భూమి బిడ్డల ఆత్మ ఘోషిస్తున్నట్లు ఉంటుంది. ఇది మా పూర్వీకులను గుర్తు చేసుకుంటూ మేం చేసుకున్న నివాళి ఇది. స్వర్ణగారు పాటకు అద్భుతంగా కొరియోగ్రఫీ అందించారు. బాబీ సింహగారిని మలయాళ ఆర్టిస్ట్ అనుకున్నాను. ఈ చిత్రంలో తన నటనను చూస్తే ఆశ్చర్యపోతారు. తనలో కొత్త నటుడిని చూస్తారు. అనుష్య త్రిపాఠి చాలా బాగా నటించింది. సపోర్ట్ చేసిన అందరికీ థాంక్స్ అన్నారు.

# ఎన్ని జన్మలు ఎత్తినా అభిమానుల రుణం తీర్చుకోలేను




బుల్లి తెరపై సుడిగాలి సుధీర్కి ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే. బుల్లితెరపై సూపర్ స్టార్గా ఫేమస్ అయిన సుధీర్ నటించిన తాజా చిత్రం కాలింగ్ సహస్ర. షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వంలో విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుధీర్ సరసన డాలీషా హీరోయిన్గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 1న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ను నిర్వహించారు. ఈ ఈవెంట్కు జేడీ చక్రవర్తి, దర్శకుడు దశరథ్, బొమ్మరిల్లు భాస్కర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. సుడిగాలి సుధీర్ మాట్లాడుతూ.. నాకు మంచి పాత్రను, సవాల్తో కూడుకున్న పాత్రను ఇచ్చిన అరుణ్ గారికి థాంక్స్. నాలోని ఇంకో కోణాన్ని చూపించే పాత్ర వచ్చింది. డాలీషాతో పని చేయడం ఆనందంగా ఉంది. ఆమె నటిస్తూ ఉంటే ఎంతో కాంపిటేటివ్గా అనిపిస్తుంది. మా సినిమాను ఎలా ప్రమోట్ చేయాలా? అనుకుంటున్న టైంలోనే బెక్కెం వేణుగోపాల్గారు సాయం చేశారు. మంచి థియేటర్లలో సినిమాను రిలీజ్ చేసేలా హెల్ప్ చేశారు. గెటప్ శ్రీను అనే వాడు.. వేణు అన్న దగ్గరికి వెళ్లమని చెప్పకపోతే.. మల్లెమాల టీం, జబర్దస్త్ లేకపోతే.. మీ అభిమానం నాకు దక్కేది కాదు. వాళ్ల వల్లే మీ అభిమానం దొరికింది. మీ అందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఎన్ని జన్మలు ఎత్తినా ఆ రుణం తీర్చుకోలేను. ఇకపై కొత్త కంటెంట్, మంచి సినిమాలు తీస్తాను. కొత్త సినిమా, కొత్త ప్రయత్నం చేశాం. మీకు నచ్చితే పది మందికి చెప్పండి. 30వ తేదీ అందరూ ఓటు వేయండి.. 1వ తేదీ మా సినిమాను చూడండి అని అన్నారు. నిర్మాత బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ.. కాలింగ్ సహస్ర సినిమాను నేను చూశాను. నాకు చాలా బాగా నచ్చింది. అందుకే సపోర్ట్ చేసేందుకు ముందుకు వచ్చాను. డిసెంబర్ 1న రాబోతోన్నామని డేట్ వేశాం. మా సినిమాను నమ్మి భరత్ గారు ముందుకు వచ్చి ఆంధ్రాలోని అన్ని ఏరియాలను కొన్నారు. అలా అన్ని ఏరియాలు వెంటనే బిజినెస్ అయింది. మంచి థియేటర్లు దొరికాయి. డైరెక్టర్ అరుణ్ ఈ సినిమాను అద్భుతంగా మలిచాడు. అన్ని అంశాలు కలగలపి తీశాడు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుంది. డిసెంబర్ 1న మా సినిమాను చూసి మమ్మల్ని గెలిపిస్తారని కోరుకుంటున్నాను అని అన్నారు.

# డంకీలోనూ తాప్సీతో కుస్తీ సీన్లో కింగ్ ఖాన్



షారూక్ఖాన్, రాజ్కుమార్ హిరాణి కాంబి నేషన్లో రూపొందుతోన్న చిత్రం డంకీ. రీసెంట్గా లుట్ పుట్ గయా.. అనే సాంగ్ను డంకీ డ్రాప్ 2గా మేకర్స్ రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. హార్డీ పాత్రలో షారూక్, మను పాత్రలో తాప్సీ మధ్య ఉండే ప్రేమను తెలియ జేసే ఈ పాటకు వరల్డ్ వైడ్ అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఫ్యాన్స్, సినీ ప్రేక్షకులతో పాటు సంగీ తాభిమానులు సైతం ఈ పాటకు ఫిదా అయ్యా రు. ఇప్పుడు మరోసారి జవాన్ సిని మాలో కుస్తీ గ్రౌండ్ మ్యాజిక్ను షారూక్ డంకీలోనూ తాప్సీతో రిపీట్ చేస్తున్నారు. ఈ విషయం తెలిసిన నెటిజన్స్ దీని గురించి సోషల్ మీడియాలో మాట్లాడుకుంటున్నారు. షారూక్, దీపిక మధ్య జవాన్ మూవీలో చూపించిన కుస్తీ సీన్ ఎంత పాపులర్ అయ్యిందో మనకు తెలి సిందే. ఇప్పుడు అదే మ్యాజిక్ను డంకీలోనూ రిపీట్ చేయబోతు న్నారు కింగ్ఖాన్. దీని గురించి ఫ్యాన్స్ చాలా ఎగ్జయిట్ అవుతూ షారూక్ సరి కొత్త రొమాంటిక్ పంథాను కనుగొన్నారని మాట్లా డుకుంటున్నారు. డంకీ చిత్రంలో టాలెంటెడ్ ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు.

# దూతలో అలాంటి గట్స్ పాత్రలో నాగచైతన్య కనిపిస్తారు



యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య దూత వెబ్ సిరీస్ తో ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమయ్యారు. దూత నాగచైతన్య నటించిన తొలి వెబ్ సిరీస్ కావడంతో దీనిపై ప్రేక్షకుల్లో చాలా ఆసక్తి నెల కొంది. సూపర్ నాచురల్ థ్రిల్లర్గా రూపొందిన ఈ వెబ్ సిరీస్ కి క్రియేటివ్ డైరెక్టర్ విక్రమ్ కె కుమార్ దర్శకత్వం వహించారు. ప్రియా భవానీ శంకర్, పార్వతి తిరువోతు, ప్రాచీ దేశాయ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. నార్త్స్టార్ ఎంట ర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై నిర్మాత శరత్ మరార్ ఈ వెబ్ సిరీస్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన 'దూత' ప్రమోషనల్ కంటెంట్ చాలా క్యూరియాసిటీని పెంచింది. డిసెంబర్ 1నుంచి ప్రైమ్ వీడియోలో ఐదు భాషల్లో ఈ సిరీస్ ప్రసారం కానుంది. ఈ నేపథ్యంలో దర్శ కుడు విక్రమ్ కె కుమార్ 'దూత' వెబ్ సిరీస్ విశేషాలు విలేకరులతో పంచుకున్నారు. 13బి తర్వాత నేను సూపర్ నాచురల్ జోనర్ లో సినిమాలు చేయలేదు. నిజంగా ఆ జానర్ ని మిస్ అయ్యాను. వెబ్ నుంచి ఇలాంటి అవకాశం ఇచ్చిన నేపథ్యంలో లాంగర్ ఫార్మెట్ లో ఇలాంటి జానర్ ని చేయాలని అనుకున్నాను. దూత ఆలోచన ఎప్పటినుంచో వుంది. నాగ చైతన్య గారికి చెప్పాను. ఆయనకి చాలా నచ్చంది. తర్వాత స్క్రీన్ ప్లే చేశాను. ఇదొక సూపర్ నాచురల్ థ్రిల్లర్. చాలా మలువులు వుంటాయి. లాంగర్ ఫార్మెట్లో ప్రతి ఎపిసోడ్కి ఒక మలువు వుండాలి. కథతో పాటు ప్రేక్షకుడిని చివరి వరకూ తీసుకెళ్ళాలి. ఇది పెద్ద సవాల్. రైటింగ్ ప్రాసస్ ని చాలా ఎంజాయ్ చేశాను. ఈ షోపై ప్రేక్షకుల స్పం దన తెలుసుకోవడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. దూత అంటే మెసేంజర్. ఒక సం ఘటనని ప్రజల వద్దకు చేరవేసే జర్నలిస్ట్ కూడా దూతనే. ఇది ఒక జర్నలిస్ట్ నేపథ్యంలో జరుగు తుంది. నేను, చైతు మంచి ఫ్రండ్స్. మూడోసారి కలసి పని చేశాం. మనం చేసిన సమయంలోనే చైతుకి ఓ హారర్ కథ చెప్పాను. అయితే తనకి ఘోస్ట్ స్టొరీస్ అంటే భయం. హారర్ కథలు వద్దు రా నాకు భయం అన్నారు. దూత కథ మాత్రం తనకి చాలా నచ్చింది. ఇది సూపర్ నేచురల్ థ్రిల్లర్. ఫిక్షనల్ స్టొరీ.

# హను-మాన్ నుంచి మూడవ సింగిల్



దర్శకుడు ప్రశాంత్ వర్మ, హను-మాన్ టీం తేజ సజ్జ లీడ్ రోల్ నటించిన ఒరిజినల్ సూపర్ హీరో చిత్రం 'హను-మాన్' రెండవ పాట సూపర్ హీరో హనుమాన్ని లాంచ్ చేసి ప్రమోషన్స్ లో దూకుడు పెంచారు. బాలల దినోత్సవం సందర్భంగా విడుదలైన ఈ పాట చిన్నారులతో పాటు పెద్దలను కూడా ఆకట్టుకుంది. హనుమాన్ టీమ్ చిత్రంలోని మూడవ సింగిల్ ఆవకాయ ఆంజనేయ సాంగ్ ని గ్రాండ్ గా లాంచ్ చేశారు. మాసీ బీట్ లతో కూడిన ఈ గ్రూవీ ఫోక్ సాంగ్ అనుదీప్ దేవ్ అద్భుతంగా స్వరపరి చారు. అమృత అయ్యర్ తో పాటు వయసుమళ్ళిన మరో మహిళ ఆవకాయ ఊరగాయను సిద్ధం చేస్తున్న సన్నివే శంతో పాట ప్రారంభమవుతుంది. కొంతమంది ముసు గులు ధరించిన వ్యక్తులు ఆమెపై దాడి చేయడానికి ప్రయ త్నిస్తారు. అప్పుడు వారిని రక్షించడానికి ఆంజనేయ స్వామి వంటి హనుమంతుడు వస్తాడు. ఆవకాయను తయారుచేసే సంప్రదాయం, యాక్షన్ ఎపిసోడ్ అద్భుతంగా బ్లెండ్ అవుతూ విజిల్స్ వేయాలనిపించేలా ఆకట్టుకున్నాయి. సింహాచలం మన్నెల అందించిన సాహిత్యం మెమరబుల్ గా వుంది. సాహితీ పాటని అద్భుతంగా ఆలపించారు. వాయిస్ చాలా లైవ్లీగా వుంది. తేజ సజ్జ ఈ పాటలో పవర్-ప్యాక్డ అవ తార్లో కనిపించారు. యాక్షన్ బ్లాక్లు కూడా పర్ఫెక్టా డిజైన్ చేశారు. హనుమాన్ చాలీసా భక్తి గీతం అయితే, సూపర్ హీరో హనుమాన్ హిలేరియస్ సాంగ్. మూడవ సింగిల్ ఆవకాయ ఆంజనేయ ఫోక్ నెంబర్. ఈ ఆల్బమ్లో విభిన్న జానర్ ల పాటలు ఉన్నాయి . ఇప్పటివరకు విడుదల చేసిన మూడు పాటలు ఒకదానికొకటి భిన్నంగా ఆకట్టుకున్నాయి. హీరో తేజా సజ్జ మాట్లాడుతూ.. మనకి ఆపద వస్తే ఆంజనేయ స్వామి, ఆకలేస్తే ఆవకాయ..ఇది మన కల్చర్ లో బలంగా మనందరిలో పాతుకుపోయి వుంది. ఇదొక ఎమోషన్. అలాంటి కల్చర్ ని కమర్షియల్ వే లో చాలా గొప్పగా చూపించడానికి ప్రశాంత్ గారు ప్రయత్నించారు. దీనికి గ్రేట్ ట్యూన్ ఇచ్చిన అనుదీప్ గారికి, మంచి లిరిక్స్ ఇచ్చిన సింహా గారికి, అద్భుతంగా పాడిన సాహితి గారికి, హిందీలో పాడిన సునీధి చౌహాన్ గారికి మలయాళంలో పాడిన సితార గారికి థాంక్స్. అద్భుతమైన ఆలోచనని అంతే అద్భుతంగా విజువలైజ్ చేసిన ప్రశాంత్ గారికి థాంక్స్. ఈ సంక్రాంతికి హనుమాన్ థియేటర్స్ లోకి రాబోతుంది. అందరూ థియేటర్ కి వచ్చి చూడండి. ఈ పండక్కి హనుమాన్ తో థియేటర్లో పండగ చేసుకుందాం అన్నారు. దర్శకుడు ప్రశాంత్ వర్మ మాట్లా డుతూ.. ఆవకాయ ఆంజనేయ పాట చాలా ప్రత్యేకం. ఈ పాటతోనే ఈ సినిమా చిత్రీకరణ మొదలుపెట్టాం. టీజర్ తో సినిమాకి చాలా మంచి హైప్ వచ్చింది. జనాల్ని చాలా ఆకట్టుకుంది. సినిమాపై చాలా అంచనాలు నెలకొన్నాయి.


# అథర్వ చాలా కొత్తగా ఉంటుంది

క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ జానర్లో ఎన్నో చిత్రాలు వచ్చాయి. మొదటి సారిగా క్లూస్ టీం ప్రాముఖ్యతను చూపించేలా అథర్వ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ మూవీని నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై నిర్మించారు. ఈ మూవీలో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రానికి మహేష్ రెడ్డి దర్శకత్వం వహించగా సుభాష్ నూతలపాటి నిర్మించారు. విజయ, ఝాన్సీ ఎగ్జిగూటివ్ ప్రొడ్యూసర్లు వ్యవహరించారు. డిసెంబర్ 1న ఈ చిత్రం థియేటర్లోకి రాబోతోంది. ఈ క్రమంలో హీరో కార్తీక్ రాజు మీడియాతో ముచ్చటిం చారు. ఆ విశేషాలివే.. దర్శకుడు మహేష్ రెడ్డి గారిని పది నిమిషాలు కథ చెప్పమన్నాను. కథ ఇంట్రెస్టింగ్గా ఉండటంతో.. ఆ చర్చలు మూడు గంటల పాటు జరిగాయి. విన్న వెంటనే కథ బాగా నచ్చింది. అలా అథర్వను ప్రారంభించాం. ఇందులో హీరో పాత్రకు ఆస్తమా ఉంటుంది. అందుకే పోలీస్ అవ్వాలనే కోరిక ఉన్నా కాలేకపోతాడు. చివరకు క్లూస్ టీంలో జాయిన్ అవుతాడు. నిర్మాతలు (శ్రీనివాస్, సుభాష్) ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. సినిమాకు సెట్లు కావాలంటే సెట్లు వేయించారు. మూవీ కోసం చాలా కష్టపడ్డారు. ఖర్చుకి ఎక్కడా వెనుకాడలేదు. క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ అన్నీ కూడా ఒకే ఫార్మాట్లో ఉంటాయి. కానీ ఈ మూవీలో ఎలాంటి క్లూస్ లేని ఓ కేసుని ఎలా పరిష్కరించారు అనేది ఆసక్తిరకంగా ఉంటుంది. అదే ఈ సినిమాలో కొత్త పాయింట్.

ఇలాంటి జానర్లో నటించే టైంలో ఎక్స్ప్రెషన్స్ చాలా ఇంపార్టెంట్. మన నటన మీదే సినిమా అంతా ఆధారపడి ఉంటుంది. నాకు ఈ పాత్ర చాలెంజింగ్గా అనిపించింది. క్రైమ్ జర్నలిస్ట్(సిమ్రాన్ చౌదరి)గా ఒకరు, సినిమాలో సినిమా హీరోయిన్(ఐరా)గా మరొకరు నటించారు.



రెండు పాత్రలకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. సిమ్రాన్ చౌదరి పాత్రకు, నా కారెక్టర్కు చిన్న ఫ్లాష్ బ్యాక్ సీన్ కూడా ఉంటుంది. క్లూస్ టీం కోసం స్పెషల్గా షోను వేయించాం. మూవీని చూసి వారంతా సంతోషించారు. జనరల్గా వాళ్లు క్రైమ్ థ్రిల్లర్లను చూడరంట. కానీ మా అథర్వను చూసి మెచ్చుకున్నారు. క్లూస్ టీం ఆఫీసర్లు కార్తీక్ రాజు పాత్రలా ఉండాలని కాంప్లిమెంట్ ఇచ్చారు. శ్రీనివాస్ గారు ఈ సినిమా కోసం చాలా ఖర్చు పెట్టారు. డబ్బు కోసం సినిమా చేయడం లేదని, మంచి సినిమా తీసి ఇవ్వండని మాత్రమే చెప్పారు. బడ్జెట్ గురించి ఎప్పుడూ ఆయన ఆలోచించలేదు. కౌసల్యా కృష్ణమూర్తి తరువాత చాలా ఆఫర్లు వచ్చాయి. కానీ ఆ తరువాత కరోనా వల్ల గ్యాప్ వచ్చింది. ఇప్పుడు ఆచితూచి కథలు ఎంచుకుంటున్నాను. ఏ చిన్న తప్పు జరగకుండా చూసుకుంటున్నాను. డిసెంబర్ 7 నుంచి కొత్త సినిమాను ప్రారంభిస్తు న్నాను. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో ఓ సినిమా కంప్లీట్ చేశాను. ఫుల్ ఎంటర్టైన్మెంట్ జానర్లో ఓ మూవీని చేయాలని ఉంది. ఈవీవీ సత్యనారాయణ గారి స్టైల్లో ఓ సినిమాను చేయాలని ఉంది. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రాలు చేయాలని ఉంది.




**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**